నగునే నత్యంతనిర్దయవృత్తి నైతి ననఁ॥ (సీ) చిత్తమం దిబ్భంగిఁ, జిం తించు నిజభక్తపత్రికిఁ బుణ్యాచ, రిత్రమునకుఁ । జిత్తమందున్నయీా, చింతఁ బాపఁగ సుందరాధీశ్వరుండు మీ, నాక్షితోఁడ। సంతుష్టుఁడును గృపా, స్వాంతుండునై తొల్లి యండజాద్యాకుల, మైనహేమ। పద్మి నిజలజంతు, పఙ్క్తి శూన్యఁగఁ జేసి పదపడి శంభుండు, పరమమోద॥ (గీ) దాయినియు శుద్ధయును నలు, తనరుచుండు । నట్టి సారూ ప్యముక్తి శ, రారికి చ్చె। దాని భాగ్యంబు నెంతని, మానులార । నేను వచియింతు సత్ప్రథ, నిరతులార॥ ౨౯౯ ॥ (క) చంపుట ధర్మంబై నను । జంప కునికి సుందరేశ, సంశ్రయము మెయిఁ । సొంపుగశి వలోక మెసఁసి । గుంపులలో మేటి తచ్ఛ, కుంతం బయ్యెఁ॥ ३००॥ (క) ఇది సుందరేశ్వరుని న । ల్వదియెనిమిదవ శుభలీల, వర్ధిల్లును సం । పదలెల్ల దీని నాకపతి । ముదమున విను పూరుషులకు, ముని వరులారా॥ ३०౧ ॥

*

—(*) నలువదితొమ్మిదవలీల. (*)—

(క) పురసీమకుఁ బాలిమేరన । హరుఁడు నిజాభరణమైన, యహిచే వ్యక్తీ । కరణ మొనర్చిన లీలం। గరము ప్రియం బొదవఁ దెల్పెఁ, గడఁగి వినుఁడీ॥ ३०౨ ॥ (వ) రాజరాజపాండ్య సుతుండు వినయాన్వితుండు సుగుణాఖ్యుండు చిరకాలంబు మహిం బరిపాలించి దివంబున కరిగెఁ దత్పుత్రుండు చిత్రరథుండును దత్సూనుండు చిత్రభూషణుండును దదాత్మజుండు చిత్రధ్వజుండును దత్కుమారుండు చిత్రవిక్రముండును దత్పుత్రుండు మాతాండు వసు పున భాసించు రాజమాతాండుండును బిదపఁ దదాత్మజుండు రాజ చూడామణియుఁ దత్తనయుండు రాజ శాదూలుండును దత్సు తుండు ద్విజరాజ కులోత్తముండును దత్సూనుం డాయోధన ప్ర

వీణుండును దత్కుమారుండు రాజకుంజరుండును దత్సూనుం డుగ్రసే
నుండును దత్సూనుండు మహాసేనుండును దత్తనయుండు శత్రుంజయుం
డును దత్సుతుండు భీమరథుండును భీమపరాక్రముండును దత్సుతుండు
ప్రతాపమార్తాండుండును దత్పుత్రకుండు విక్రమకంచుకుండును దత్త
నూజుండు యుద్ధకోలాహలుండును దత్కుమారుం డతులవిక్రముండు
ను దత్సుతుం డతులకీర్తియుఁ బిదపఁ దత్సూనుండు కీర్తివిభూష
ణుండిట్లనుక్రమంబుగ సుందరేశాంశసంభూతులగు పాండ్యభూపాలు
రపరంపరదురితాపహంబు గావున నాచేఁ గథితం బయ్యెనట్టి పాం
డ్యభూపాలురు మధురానగరీశ్వరులై క్రమంబున ధర నెల్లం బరిపా
లించి సురలోకంబుం బొరసిరి॥ (క) అంతటఁ బ్రాప్తించెను మన్వం
తర ముల్లోలనికర, వంతమయి సర । స్వంతంబు ధరిత్రీస్థలి । నంత
యు నేకముగ ముంచె, నాసమయమునన్॥ ౩౦౩ ॥ (క) ముల్లో
కంబులు గూలెడు । నల్ల మహాప్రళయమందు, నణఁగక కదు రా ।
జిల్లెడు మధురకుఁ గలుగం । జెల్లునె యితరంబువలనఁ, జే టెన్నఁ
టికిన్॥ ౩౦౪ ॥ (గీ) సోమసుందరు కరుణమై, సొంపు మీఱు ।
హాటకాంభోజినియును మీ, నాక్షినిలయ । మైన హాలాస్యకమును
మ, హాప్రళయము । నందును వినాశ మొందవ, యబ్ధివలన ॥
౩౦౫ ॥ (క) నిరతము లింగంబున సుం । దరవిభు సాన్నిధ్య మధిక,
తరముగ నుంటన్ । బొరయదు నాశము దానికి । నురుకల్పములందుఁ
బొంగు, నుదధులచేతన్॥ ౩౦౬ ॥ (వ) మీనాక్షీమహాదేవి హాలా
స్యంబును సోమసుందరాపదానసంభూతసచివనిచయంబును హేమ
పద్మాకరతీర్థంబును సప్తసాగరతీర్థంబును బరమేశ్వరప్రభావప్రసి
ద్ధి పొంపెఁ బాలితంబు లయ్యె మహాతపమహావాయుమహావర్ష ము
ఘోషింపువ్రలచే జగంబు మడిసె॥ (మ) లయకాలాంతమ్ము దోఁపఁగం

తఁ జిరకా,లం బేగుడుఁ ఘోరవా । ధీయయు వపాతప వాయు
వు ల్దాలఁగె ధా,త్రిం బూర్వ మెట్లట్ల నిం । పయి కానంబడెఁగాన
అంతపయి శ,క్యంబై సృజించెంగు శే । శ్రయజాతుండు సురాది జం
తువయము,న్సర్వంబునుం గ్రమ్మఱన్ ॥ ౩౦౭ ॥ (వ) పూర్వవిధం
బుగఁ జంద్రసూర్య వంశంబుల మహీధవు లుద్భవించిరి పాండ్యచేర
చోళపతులును గ్రమంబుగ వర్ధిల్లి ర త్తఱి వంశ శేఖర పాండ్యుండు
భూమండలంబున కధిపతియై సుందరేశ్వర దేవుని విమానంబునకుం జు
ట్టు నల్పపట్టణం బొనరిచి కతిపయవత్సరంబులు వసించి ॥ (ఉ) ఆ
పురిలోన నుండు జను, లందఱుతత్పరిపాలనంబుమై । నేపునఁ గొంత
కాలమున,కెంతయు నించి పురంబు నిండ నా । భూపతిపట్టణాల్ప
తయు,భూరిజనౌఘసమృద్ధిఁ గాంచి చిం । తాపరిఖిన్నచిత్తుఁడయి,
తత్పురి పెద్దది చేయ కోరికన్॥ ౩౦౮ ॥ (గీ) పిదప నొకదినమీశ్వ
రు,సదయు దేవ । సార్వభౌముని సుందరే,శ్వరునిఁ జేర । నరిగి వి
న్నప మొనరించె,నధికభక్తి । మంతుఁడగు వంశ శేఖర, మహీవరుం
డు॥ ౩౦౯ ॥ (మ) చతురాస్యాంబుజనేత్రపూజితపదా, బ్జద్వంద్వ
యోశంకరా । క్రకచుకృష్ణమణి మనోజ్ఞమధురా, కాంతా మహా
దేవ నీ। నుతియింపందగు ప్రోలి మేరలను గ,న్గో శక్యమే జ్ఞానసం।
యుతచేతస్కులు గాని మాదృశులకో, యోగీంద్రసంసేవితా॥౩౧౦॥
(శా)దానిం దెల్పు కృపానిధీ యనుచు నా, ధాత్రీశ్వరుం డెంతయున్।
దీనత్వంబున వేఁడ శంభుఁడు మహా, దేవుండు సర్వజ్ఞుఁ డీ । కానుం
డబ్జకళావతంసుఁడు దయా, స్వాంతుండు సిద్ధాకృతిన్ । చానాలిం
గము నుండి పుట్టెఁ గడు నం,దంబైన కాయంబుతోన్॥౩౧౧॥(సీ) గ
ర్భమందిరవిని, గతుఁడయి భగుణుండు సపణవిభూషుఁడా , స్థాన
మంట । పము మధ్యమున నుండు,పాండ్యనాథుని కడ కరుదెంచి .క

రుణాక్షకటాక్షదృష్టిఁ । గనుఁగొని నిజభుజగతభుజగేంద్రుని వాసుకి
న నిపెను, వరపురంబు । సీమాంతమును జూప, శివు నానతిని భుజము
ను డిగి హరునికి, ముందు నిలిచి॥ (గీ) విషధరేశుండు సీరీతి, విన్నవిం
చె । వక్రగమనంబు గల్గిన, వాఁడ నాట । సాలమును వక్రమగువా
డి, సత్యముగను । మదభిధానము దానికి, నొదవుఁ గాత॥ ౩౧౨ ॥
(సీ) అని పల్కి సుందరేశుని లింగమూర్తికిఁ బూర్వపనామదూ
ర మేగి । తనవాలమును వల, గొనిన రీతిగ నుంచి పొడవుగా మధుర
న, లైడను జుట్టి । మోమును నిజవాలి, మునకు డగ్గఱఁ జేర్చి వంశశే
ఖరునికి, వడువుగాను । బ్రోలి హద్దును జూపి, పోసఁగ వాసుకి యంత
భుజగభూషణు ఘన, భుజముఁ జేర॥ (గీ) శివుఁడు నొకసిద్ధుఁడై వం
శ, శేఖరుఁ గని । భోగిభోగప్రమాణంబు, పొందుపడఁగఁ గోటకట్టిం
చి పురజన, కోటి సేలి । వసుము చిరకాల మీవుడు, మాతలేంద్ర॥ ౩౧౩॥
(క) అనిపలికి మాటుపడెఁ గడ । లిన డంగు తరంగము వలె, లింగ
మునందం । తనరేశ్వరుండు లింగము । యునికి సదా శివున కెఱఁగి,
యురుభక్తి మెఱుఁగ ॥ ౩౧౪ ॥ (వ) తత్సుందరేశ్వరునికి నవరత్న
ఖచితశిరస్త్రాణంబును గంగాచంద్రకళాశోభితకిరీటంబును వస్త్రాభ
రణంబులను సమర్పించి సర్వమార్గానుసారంబుగ వక్రంబుగఁ బ్రా
కారంబు రచియింపించె నాఁటం గోలెఁ గదంబవననామధేయక్షే
త్రంబు విషధరాహ్వయంబుతోడ శ్రీహాలాస్యం బని బుధులచేఁ బిల్వం
బడు యోజనద్వయమాత్రంబు పొడవు నంతియ తనవును మధురాన
గరంబునకుఁ బ్రాగ్ద్వారంబునకు శ్రీమత్పుష్పవనక్షేత్రంబనియు దక్షిణ
ద్వారంబు సుబ్రహ్మణ్యమహాచలం బనియుఁ బ్రత్యగ్ద్వారంబు శ్రీపత్రి
కాపురి యనియు నుదగ్ద్వారంబు వృషభాచలంబనియు విశ్రుతంబయ్యె
నిట్లు శ్రీహాలాస్యశివక్షేత్రప్రమాణంబు ప్రోక్తం బయ్యె ॥ (గీ) అం

దుఁ జేరఁ బాఱు పశుపక్షు,లాదిగల్గు । జంతుజాలంబులందలి, స్థా
వరములు । నరయనిరఘమ్ములుగశంక, రాంశములుగ । ముక్తియోగ్యం
బులుగఁదల,పోయవలయు॥ ౩౧౫ ॥ (క) ఉరుదోషంబులొనరిచియె ।
వ్వరందు మృతిఁ బొందఁ గలరొ, వారందఱు శం । కరసాయుజ్యం
బును దుదఁ,బొరయుదురుదృఢంబుగాను, భూసురులారా॥ ౩౧౬ ॥ (క)
ధీమంతులు హాలాస్యమ । హామహిమము నిట్టులెఱిఁగి, నైహికము
గరం । బాముష్మికంబుగోరుచు । నేమమునవసింతు రచట , నిశ్చలభ
క్తిన్॥ ౩౧౭ ॥ (క) హాలాస్యాఖ్యము వర్తులాల । సాలము గట్టిం
చి యసదృ,శంబుగఁ దద్భూ । పాలుం డలకను మించిన । ప్రోలినిగావఁదు
రఁ జేసెఁ,బాలుపొందంగన్॥ ౩౧౮ ॥ (సీ) ధారాధరాధ్వరో, ధ
కదక్షహాటకప్రాసాదపాళికాప్రకటితంబు । తరళతరధ్వజ, దండా
గ్రసంస్పృష్టమందాకినీజల,మండితంబు । నంబుజమిత్రర,థాబద్ధసప్తా
శ్వచర్వితోద్యానకి,సలయుతంబు । హోమసముద్భవ,ధూమపరిక్లిష్ట
సురనదీసంస్థిత,సరసిజంబు॥ (గీ) యజ్ఞకర్తృద్విజాహూత,యజ్ఞభు
క్సమూకులంబును ఫుల్లక,ల్హారకమల । కాంతకాసార లసితంబు ,
గా నొనర్చె । నబ్బురంబుగ ఘనమధు,రాఖ్యపురము॥ ౩౧౯ ॥(గీ)
సుందరేశ్వరగోపుర, మందిరములు । సాలములునంబికామంట, పా
లయములు । వెండియును జీర్ణగతవస్తు, వితతి నెల్ల । నవ్యములు
గ నొనరించె,నరవిభుండు॥ ౩౨౦ ॥ (శా) ఆరాజేంద్రుఁడు రత్న
కాంచనవితా,నాద్యంబులన్ శంకరా । గారంబుం గయిసేసె నంత
లయశం,కం బొందకు న్నప్పుడె । ట్లారీతి న్పృథివీతలంబు పొగడగే,
హాద్యంబు ననూన్యనమా । చారుత్వంబునమించెఁ గ్రమ్మఱ మహా, శ్చ
ర్యంబు దోఁపించుచున్ ॥ ౩౨౧ ॥ (క) దొరయును ముదితాత్ముం
డై । సురభూసురభక్తిగల్గి, క్షోణితలమ్మున్ । బరిపాలించె మ్మను

వు గతి । నిరతంబును ధర్మమార్గ,నిరతుం డగుచున్ ॥ ౩౨౨ ॥
(క) మీనాక్షీనాయకుఁడీ । శానుఁడు నిజభక్తకోటి, సంరక్షింపం।
బూనియొసఁ గుదర్శనమెం। తేనియు లింగంబునందు,నిచ్చలుఁ బ్రీతిన్॥
౩౨౩॥ (వ) తత్సుందరేశ్వరకరుణాకటాక్షవీక్షితుండగు వంశశేఖర
పాండ్యుండు వంశచూడామణియను కుమారుం గని చిరకాలంబు సు
ఖం బుండె॥ (క) హరు నలువది తొమ్మిదియవ । వరలీలం దెలిసి
కొని,పరి వినియెడు నా । పురుషులు సమస్తసిద్ధులఁ।బొరయుదురు
ంబుగాను, భూతలమందున్ ॥ ౩౨౪ ॥ (క) పురసీమ నెఱుం
గకై । హరకృతమై యొసఁగులీల, నాదరమున నె । వ్వరు పఠి
యింతురొ విందురొ। చిరకాలము వార లెల్ల,జీవింతురిలన్॥ ౩౨౫॥

—(*)ఏఁబదియవలీల.(*)—

(సీ) వంశశేఖరమహీశ్వరుఁ డిలనేలఁగాఁ బలువురు భూప
తు, ల్గలసి వారు । వానితోఁ బని సేయఁ, బూనిరి వారిలో విక్రమ
చోళుండు, వీరమార్తాళి । యయ్యెను ముఖ్యాభి, యాతిగాఁదాం
ద్యునికయ్యెడ నరపతి, హయపతిగజ । పతినామభూపతు, ల్బ
హుసహాయభటయుతులయి యన్యభూ, పతులతోడ ॥ (గీ)
దాసటగఁ జోళునికి వచ్చి, రీసు మీఱ । యారిపు వ్రజ మెల్లఁ
గా, వేరి తీర । మందు శిబిరంబు లొనరించి, యందునిల్చి ।
యాల మొనరింప మధురకు, నరుగుదెంచి ॥ ౩౨౬ ॥ (మ) బహుళ
గోబృందముల న్హరించి చెఱువు, ల్భగ్నంబులం జేసి దు । స్సహులై
వ్రీహిముఖాయతిం గడఁగి ని, శ్శంకంబు రోధింపఁగా । మహిఁ బా
లించెడుపాండ్యనాథుఁడు నిజా,మాత్యావతంసావళీ । సహితుండై
ఘనదైన్యమ్ముం గుఱిచి యా,చందంబు నోజింపుదున్ ॥ ౩౨౭ ॥ (చ)
పలువురు చోళముఖ్యనర, పాలురనేకచమూసమేతులై । బలమున

వచ్చిరా ? వురు, చాలము వారల నెల్ల గెల్వదు । ర్బలుఁరముసుంద
రేశుఁడు శ, రణ్యుఁడు భక్తదయాళుఁ డొక్కఁడే । గలఁడు సహా
యుఁ డింకిట నొ, కండును లేఁడుతదన్యుఁ డారయన్॥ ౩౨౮॥ (క)
అని శంభుభక్తిమంతుఁ డ । వనిపాలుఁడు పల్కె నీదు, వాక్యము స
త్యం । బని సచివులు ప్రత్యుత్తర। ము నొసంగిరి పార్థివునకు, ము
నివరులారా॥ ౩౨౯ ॥ (వ) తదనంతరంబ భూపాలుం డిహంబున
శీఘ్రకాలంబునఁ గాంక్షితంబు లొసంగు నట్టాలసుందరేశ్వరుని సని
ధి కరిగి యోదేవదేవా కృపావారిధీ ప్రణతార్తిభంజకా యట్టా
లవరదా లోకత్రయ సంతుష్టిప్రదా నాకుఁ దల్లియుఁ దండ్రియు
ధువును గురుండును విద్యయు ధనంబును రక్షకుండును సర్వవస్తుతత్వం
బును నీవచోళునితో ననేకభూపాలురునాతో బవరంబు సేయ నరు
దెంచిరి వారంద్ర నోర్వ నాకు శక్తిచాలదయ్యె నిపుడె య్యది కర్త
వ్యంబు పరాత్పరంబగు నేతద్ధాలాస్యంబు భవదీయక్షేత్రంబ యందు
న్నజనంబు లందఱును భవదీయుల యేనువ్వద్దాసుండనైతి నిందుసంది
యం బొకించుకయు లేదు భవత్క్షేత్రస్థితభవదీయజనంబుల కేని నాకేని
వినాశంబుగలిగె నేని యయ్యది నీకే దూషణం బని ప్రార్థించి శోక
బాష్పపూరితనేత్రుండై యతండు సాష్టాంగంబుగ నెఱఁగెఁ దత్సమ
యంబున॥ (క) భయపడ కోనృప ధీరుఁడ । వయిపగతురతోడఁజే
యు, మాలను నీకుక్ । రయమునఁ దోడ్పడియెద నని । బయలం
బరమేశు వాక్కు, బాగుగఁ దోఁచెన్॥ ౩౩౦ ॥ (సీ) దాని నాలిం
చి యా, భూనాయకుఁడు ఘనహర్షవిస్మయసంయు, తాత్ముఁ డగు
చు । భవునికై యష్టాంగ, పంచాంగములచేతఁ ద్ర్యంగకంబులచేతఁ,
దాను మగుడ । నుగుడ నెఱంగి తా, మైనిండఁగాఁ బూది నలఁదిపో
టరియగు, నావిభుండు।పక్కెర దాల్చి యా, ల్బబలాన్వితుండయి భవు

నీకి వలగొని, ప్రణుతి సేసి॥ (గీ) వైదతేజోరికి నద్దాని, విని సహాయ। భూతనృపరాజితోc జోళ, భూవరుండు। వచ్చె విక్రమవంతుం డా, వారలిర్వు। రూని రాజికి వృషభాద్రి, కుత్తరమున॥ ౩౩౧ ॥ (గీ) అట్టి యెడc బాండ్యచోళులై, న్యద్వయమున। కధికముగ ద్వంద్వసంగ్రామ, మమర్యేc జోళ। పతికి బాసట వచ్చిన, భటులు కొంద। ఱస్త్రముల వొంచి రలుకc బాం, డ్యనృపభటులు॥ ౩౩౨ ॥ (క) చోళభటసింహనాదం। బాలించి జవంబు మీఱ, హరదేవుండా। ట్టాలకనిలయుండై ధను। స్సీలం గొని పాండ్యవాహి, నీమధ్యగుండై॥ ౩౩౩॥ (మ) హరనామాంకితబాణజాలముల నే, యన్వాని ళోనొక్కండా। శరమే చోళుని బంట్ల నూర్వురను ని, శ్శంకంబుగాc దుంపనీ। శ్వరనామాంకితబాణముం గని మనీ, షావద్వరుం డొట నీ। సరణిం జింత యొనర్చె నప్పుడు నిజ, ప్రాంతంబున న్భీతుండై॥ ౩౩౪ ॥ (సీ) సుందరేశ్వరుc డెప్డు, సురల ధేనువు వలె స్వపదభక్తుల కెల్ల, వాంఛలొసcగుc। జింతితార్థము లిచ్చి, చింతామణిని బోలుc గరుణారసాద్రిదృ, క్కలితుc డగుచుc। గల్పమహీజంబు, గతి విలసిల్లును సర్వలోకముల నే, శంకరుండు। ఖ్యాతి గాంచెను నృపుc, డాతని నె పురస్కరించి నిక్కముగ నే, తెంచినాcడు॥ (గీ) గాన మనమోర్వc జాలము వానిc దొల్లి। హరుcడు భక్తుని రక్షింప, నాత్మcదలcచి। కాష్ఠవిక్రయ మొనరించెc, గలనిc కేము। పూనినను డంగి పోదుము, వీనివలన॥ ౩౩౫ ॥ (వ) ఇట్లు॥ (చ) తలcచి వృథంబుగానిటులు, దానిని దంతిన రేశ్వరాధిపా। పులకును నాత్మయోధులకుc, బొందుగc జెల్ప నృపాలవాక్కునా। రలు విని మంచి దందుసమ, రంబు ప్రయత్నము మాని యుండిరా। స్థలమున నంతఁ మ్లేచ్ఛముఖ, సైనికు లాపలుకం దుపేక్షచేc ॥ ౩౩౬ ॥ (గీ) చోళు గర్జించి మ

గఁటిమి, సొంపుమీఱి । పోరఁ దొడఁగిరి ప్రత్యక్ష, ఘోరగహనాంతిక । క
లితు నట్టాలవీరుని, గాంచి ధీరుఁ । డై రణస్థలి నుండెఁ బాం, డ్య
ప్రభుండు॥ ౩౩౭ ॥ (సీ) భక్తజనాపద్వి, భంజనదక్షుఁ డట్టాలవీ
రుండు ద్వి, ట్చయమునుపయుని । తేజోమయంబును, దీక్ష్ణంబు నగునొ
క్క తన పేరిటి శరంబు, దళిమి వైవ । వెలుఁగులచేతనే, వెలుఁగు
లదొర వలె వేయి రూపములయి, వేగ వచ్చి । మ నవిక్రమమత్త,
మానసాఖిలతురుష్క-ముఖవక్షంబుల, ఝల్లరి వలెఁ॥ (గీ) బగులఁజే
యఁగ వారలు, ప్రాణ మెడలి । నిజగజాదులతోడను, నేలఁ బడిరి।
హస్తిహయముఖశవపూరి, తాహవాంక । ణంబు దిలకించి చోళభూ,
నాయకుండు॥ ౩౩౮ ॥ (చ) శివుని మహత్త్వము న్వినుతి, సేయు
చువారువ మెక్కి- యాక్షణం । బ వడిగఁ బాఱుచుండఁ గని, పైనర
పాలురు నూఱ్వుఁ బెద్దగా । నవు గతి వాని వెన్కొ-నిన, నత్తతిశం
కరుఁ డిట్లు పాండ్యచో । శవిభులకున్ జయాపజయ, లాభము లొం
డఁగఁ జేసె వింతగన్॥ ౩౩౯ ॥ (క) అట్టాలవీరహరుఁడా । పట్టునఁ
బయి నవ్వ నవ్వి, పాండ్యేశ్వరు మో । మట్టె యపాంగంబునఁ గ
ని । యట్టాలనిజాలయంబు, నావేశించెన్॥ ౩౪౦ ॥ (సీ) అక్షతం
బులగు స, ర్వాంగంబులును బలాద్యంబులు గల్గుపాం, డ్యప్రభుండు।
స్వజనసమేతుఁడై, చని యవు డట్టాలగతశివునకు భక్తి, కలితుఁ డగు
చు । మ్రొక్కి- కొండాడియు, ముక్తాఫలవిచిత్రభూషణంబులు చేల,
ములును మఱియు । రత్నచిత్రితధను, ర్బాణంబులు నొసంగె నాదే
వునికి నప్పు, డట్టివాని॥ (గీ) విక్రమంబును బ్రత్యక్ష, విహితదృష్టిఁ । గ
ని మధురసున్న జనులంద, ఱును నుతించి । రధికముగ నాథ నాథా
కృ, పాంబురాశి । భక్తవత్సల యోజగ, త్పాల యనుచు॥ ౩౪౧॥
(క) కవిగాయకాళికృతసం । స్తవపదపద్యాళి విం, సంతోషమచు.

హాలార్ణవమందు మగ్నుఁడయి పాం । డ్యవిభుండగు వంశశేఖ, రా
హ్వయుఁ డుండెన్॥ ౩౪౨ ॥ (క) కోరికల నిచ్చుటకై । గారవ
హాదేవు కరుణ, గలిగి పిదపన్ । ఘోరమగుఁడు నిఖిలద్విడ । పా
రబలము నోర్చి సార్వ, భౌముఁడయ్యెన్॥ ౩౪౩ ॥ (క) ఇది నీ
పవనాలయుఁడనేఁ । బదియవ దగు లీల నెఱుఁగఁ, బలికితి మీకున్ । సద
మలమతి విను వారికి । నొదవించు మనోరథముల, నోద్విజులారా॥ ౩౪౪॥

—(*)ఏఁబదియొకండవలీల. (*)—

(సీ) పల్లెలచే సుంద, రేశుండు సంఘుల కొసఁగె సంఘఫలక,
మొసరి దాని । నెఱిఁగింతును వినుండు, హేమగర్భుండు లోకపితా
మహుఁడు బ్రహ్మ, గడఁగి జగము । సృజియించి విహరించి, స్వేచ్ఛచే
మున్నా తా నొక నాఁడు గాయత్రి, యను మఱియును । సావిత్రియు
ను సర, స్వతియును దోడరా వారణాసీక్షేత్ర, వరముఁ జొచ్చె॥ (గీ)
యందునఁ బితామహేశ్వరుం, డనెడి లింగ । మును బ్రతిష్ఠించి దా
ని స, మ్ముఖసరిత్రి । యుండ తులతీర్థ మొకఁడు ప, శాశ్వమేధము
నెడు దానిని గల్పించె,నతిచతురత॥ ౩౪౫ ॥ (క) నవహయమేధా
ధ్వరముల । శివసన్నిధిలో నొనర్చి,శీఘ్రమె తత్తీ । ర్థవరమ్మున శ
క్రులతో । నవభృథకర్మంబు దీర్చె, యాహైభక్తిన్॥ ౩౪౬ ॥ (క)
పదియవ హయమేధక్రతు । వది నిర్వర్తించి మనిచ, యమ్ముతోఁడఁ
జతుం । ర్వ్యథనుఁ డవభృథస్నానము । మ్మదమునఁ ద త్తీర్థమంద,
ఫూనె నొనర్చెన్ ॥ ౩౪౭ ॥ (వ) తత్సమయంబున॥ (సీ) వాద్దివి
గంధర్వ, వనితల గానంబు విని మోహితాత్ముఁడై,విధుని వెంట । రా
కుండఁ దక్షిణ, రాణులతోఁ గూడ నన్వరాంత్యం బైన, యవభృథాఖ్య ।
కర్మము గావించి, కంజాతభవుఁడు వారాణసి నుండఁగా, వాణియుం
తః । జను దెంచి గాయత్రి, సరససావిత్రితో వేడుక గానున్న, విధిని

గాంచి॥ (గీ) తద్దయును బెదరింపఁగా, దాను దానినంతయునువిని మదిఁ
గోప, మావహిల్లఁ జళిరదనాంశుకుండయి, శాపమిచ్చె భారతీసతికా
తఁడె, ప్పగిది నన్న॥ ౩౪౮ ॥ (గీ) అనుచితామర్షసంయుక్త, నైతివీవు గా
న భారతి భూమిలోఁ, కమున నోలినలువ జనిమిది మనుజజ, న్మములఁ
బుట్టఁ । గలవసంశయముగ నని, పలికి నలువ॥ ౩౪౯ ॥ (గీ) వ్వదలెఁ
గోపంబుఁ బిమ్మట, వాణి భీత । యగుచుఁ బతిచరణాంబురు,హాద్వ
యమున । కెఱఁగి కరములచే ముట్టి, యివ్విధమున । వేఁడె నాత
ని వినయంబు, తోడనపుడు॥ ౩౫౦ ॥ (శా) నేనజ్ఞానముచే నొన
ర్చితిని మన్నింపం దగుం దీని వా । పైనే కొల్పు కటాక్షదృష్టినిగ్ర
హా, పాథోధి యంచిట్లు బా ి । హ్మానారీమణి దీనత న్నుడువ వా,
ణీశుండు దోడ్తో దయా । ధీరాత్ముండయి శాపమోచనకరో, క్తిం
బల్కెం వాగ్దేవికిన్॥ ౩౫౧ ॥ (వ) భవదీయాంగసంభూతంబులు వా
జ్మయంబులు నగు నకారాది సకారాంత వర్ణంబులు భిన్నాకారం
బులతో విద్వాంసులై యవని జనింపం గలవు హకారరూపియు సర్వ
వ్యాపియు భగవంతుండు నగు సదాశివుండు వారిలో ముఖ్యకవీశ్వరుం
డయ్యెడి నతనితోడ నేకోనపంచాశత్సంఖ్యగల ద్రావిడ సత్కవీశ్వరు
లందఱు భూలోకశివలోకంబు శివక్షేత్రలలామంబు బ్రహ్మాద్యాదశాం
తస్థంబు విధివిష్ణ్వాదివందితంబు సమస్తపాపశాపధివ్యాధిదూలమహా
నలంబు సుందరేశ్వర సత్పురంబు నగు శ్రీహాలాస్యమహాస్థానమందుఁ
గూడి కవిత్వాతిశయమ్మున విస్మయపఱుచుచు సన్నుతుల సోమసుంద
రు నానందితుం జేసి తదనుగ్రహంబు వడసి భూతలంబున భోగంబు
లనుభవించి వివిధప్రబంధంబుల రచియించి రాజపూజ్యతం బొరసియుఁ
ద్వదంగసంభవులగు నా ద్రావిడకవీశ్వరులు సుందరేశ్వరప్రసాదంబున
దేహాంతమందు ముక్తు లయ్యెదరు గాక. యోయనవద్యాంగి విశసన్ను

ఖపంకజా నీవు యథాపూర్వంబుగ మాతోడ నెల్ల సౌఖ్యంబులం బ్రా
రయుమా॥ (గీ) అనుచు భగవంతుఁ డింద్రము, ఖ్యార్చితుండు।
బ్రహ్మ భారతితో నిట్లు, పలికి పిదప । సర్వలోకోపరిస్థిత, సత్యలోక।
మునకు శక్తులతోఁ గూడఁ, జనియె నంత॥ ౩౫౨ ॥ (క) పరమేష్ఠి
శాపమున నీ । కరణిని వాగ్దేవి యంగ,కములగు నాదుల్ । ధరనలు
వది యెనిమిది య । క్షరములు జనియించెఁ గవులు, గా నరజాతిన్॥
౩౫౩॥ (వ) గంగాఝరీనిర్మలవాగ్జాలధుర్యులు నత్కీరకపిలభరణా
దిసంఘికవీశ్వరు లెల్ల వరవాక్యంబుల మహీపాలుర నుతియించి ద్ర
వ్యంబును జయంబును బడసి యెల్లెడ నుల్లాసంబుమై సంచరించుచు స
మస్తభాషానిపుణులును సర్వశాస్త్రార్థపారగులును శివపూజా పరు
లును సంతతశివధర్మపరాయణులును ద్రావిడభాషాభిసమర్థులు న
త్యంతనిర్మలాశయులు ననం దగు తత్కవీశ్వరు లెల్ల నొకతఱి నేకం
బయి భూలోకశివలోకేశుని వజ్రిపూజితుని భక్తాభీష్టప్రదుని సద్యస్స
ర్వాపద్భంజనక్షముని రమ్యమీనాక్షీదేవీసమన్వితుని జగన్మూలభూతు
ని సుందరేశ్వరుని దర్శింప హాలాస్య పురంబునకుఁ జనుదెంచుచు దృ
ష్టమాత్రంబునఁ బ్రాణుల కయత్నంబుగఁ గైవల్యం బొసంగు హాలా
స్యేశవిమానోపరిభాగవిరాజితశాతకుంభమయకుంభంబు దూరంబు
నం గనుఁగొని సంఘుబు భక్తిమెయిం బ్రణమిల్లి లేచి యానందాతిశ
యవిహ్వలులై యుండఁ దత్పురోభాగంబున ॥ (శా) భక్తానుగ్రహ
తత్పరుండగు కదంబవ్యూహగేహుండు సు । వ్యక్తుండై కవివేషి
యై పిలిచి వి, ద్వత్సంచయంబుం గృపా। సక్తాపాంగమునం గనుం
గొని లసత్సాక్షస్యవంతంబు లౌ । సూక్తుల్మీఱఁగ వారితోడనుగవీ,
శుండీశ్వరుం డిట్లనున్॥ ౩౫౪ ॥ (ఉత్సాహము) ఎవరు మీర లెందు
నుండి, యేగుదెంచుచున్నవా । రెవరి కోర్కె లెవ్వి మీకు, నెద్ది విద్య

జ్ఞనిత్రై । యవసరంబు గల్గి యుటకు,నరుగుదెంచినారు నా । శివగ
భీరవాక్కు విని వ,చించి రోలి వారలిట్లు॥ ౩౫౫ ॥ (వ) ఏము బ్రా
హ్మణవర్ణసంజాతులము తామ్రపర్ణీపవిత్రనదీతీరసమాగతులము ధ
ర్మార్థకామమోక్షకాంక్షావంతులము ఘటికాశతవాదికవితా వి
ద్యావంతులము శ్రీహాలాస్యేశ్వరసేవార్థం బిట కేతెంచిన వారము
భవద్దర్శనమాత్రంబున సుందరేశ్వరుం గనుంగొన్న తెఱంగునమాకు
ముదంబు యథార్థంబుగఁ గల్గె నింతకు మున్ను సోమసుందరుండస్మ
త్సేవితుండు గాఁ డయ్యె భవద్దర్శనంబుమై నస్మదీప్సితంబు లెల్లం బ
ల్లవించెడిని మాకుఁ జెలువుంతవు నిక్కము మాలో నొకండవుగాన
బంధుండవగు నీకు మముంగూర్చి కరుణించుట యుచితంబయ్యెడ సో
మసుందరు సేవనంబు పొందె సహాయుండ వగుమా యని సర్వసం
ఘోగవులు వక్కాణింపుడు సర్వజ్ఞుండగు నక్కవీశ్వరుండు నిజకవితా
సుధాధారల వారలఁ బ్రీతులం జేసి జగన్మూలభూతంబును జిరంత
నంబును దేవతాముఖ్యంబు నఖిలశ్రుతివాక్యపరిష్కృతంబైన మూలలింగం
బును జూపి తోడ్తో ధర్మార్థకామమోక్షంబులు మీకుఁ గల్గెడువని
యానతిచ్చి కవీశ్వరాకారశంకరుం డంతర్హితుం డయ్యె॥ (గీ) సం
ఘు లతివిస్మయము నడె,సాంబశివుని । నుతుల సమ్మదితులఁ జేసి,స
తతము జన । తతులఁ గవితామృతంబునఁ, దనిపి మధుర । యనుపు
రంబున వసియించి, రట్టి తఱిని. ౩౫౬ ॥ (మ) వరవాగ్జాలకవీశ్వ
రుండయి కవి,త్వంబందుఁ దద్వంశజే । ఖరపాండ్యేశుఁడు సార్వభౌ
ముఁడని లో,కఖ్యాతినిం గాంచి సం । ఘురహావాలకవిత్వముక్త్యేఁగ
డుం, గీల్కొన్న హర్షంబుచే । భరితాత్ముండయి వారికిచ్చె ధన
సం,భారంబులం బెక్కుగ॥ ౩౫౭ ॥ (క) సేవించి సుందరేశ్వరు।
నావల వారలు నిపుణు, లగుటకునై యా । భూవరుఁడే డొకేమ ప్రప

మును । గావించె మహావిచిత్ర, కలితాంతరముగ॥ ౩౫౮ ॥ (క) ఆ
సంఘమంటపములో । నా సంఘములు గూరుచుండి, యతినిపుణత చే। భా
సురవిద్యాగోష్ఠిం జేసి విశేషజ్ఞు లగుచుఁ, జెలఁగి రసికముగ। ౩౫౯ ।(క)
కతిపయ శుకకవులు సముదం । చితసంఘికవిత్వము నుహా, సించి తమ
యాస । న్మతమగు కబ్బంబును బ్రస్తుతించి రోలగములోనఁ, దోలఁగ
ని వారై॥ ౩౬౦ ॥(ఉ) ఆకుకవిప్రవృత్తి గని, యాత్మలసత్కవితాన
మర్థితగ । లోక మెఱుంగఁ జేయుటకు, లోఁదలఁ పూనిన సత్క
వీంద్రుల । స్తోకత నిందువారమున నుసుందరనాథుని బ్రాపుఁ జేరివా ।
ణీకమనీయ సూనములు, నివ్వెఱఁ గందగఁ జేసి రర్చనగ॥ ౩౬౧ ॥(క)
అంతట నాహాంబశివున। నంతానందప్రదుని దు,రంతశ్రద్ధా। వంతులయి
సంఘికవివరు । లెంతయుఁ బ్రార్థించి రప్పు, డీచందముగ॥ ౩౬౨॥
(సీ) ఓదేవదేవ, మహాదేవ పరమాత్మ పరిపూర్ణ యోపరా, త్పరని
రంత । రానందమయసుంద, రాధీశ భవదీయ చరణపంకజముల, నిరత
మేము । సేవింప నీప్రక్కఁ, జేరి యున్నారము విబుధులమైనమా, వి
ద్యాపీఠిగ । వినుతి కెక్కట కొక, వింతవిద్యాపీఠమే దురలభం బ
వెయ్య, నిచట మాకు॥ (గీ) పెద్ద లెంచఁగింపఁ జాలెడి, నీపుణ్యపీఠ । మి
మ్ము దానిపైని సుఖింప, నిందుమకట । యనుచు నక్కీర ముఖుల
గు, నాకవీంద్ర । సంఘమెల్లను బ్రార్థించు, సమయమందు॥ ౩౬౩ ॥
(వ) సర్వజగదాధారుండు నిరాధారుండు సర్వజ్ఞానప్రదుండు సర్వ
స్వార్థ్యజ్ఞానవిమోచనుండు నగు మహేశ్వరుండు మాతృకామయంబు
ను బవిత్రంబు నగు స్వకీయవిద్యాపీఠంబునుండి యకారాదిక్షకారాం
తమాతృకాక్షరమండితంబును జతురస్రంబును శరచ్చంద్రచంద్రికా ధ
వళప్రదంబును తేజోమయంబును జండాంశుమండలదుర్నిరీక్షంబు నతి
నిర్మలంబును బవిత్రంబు సద్భూతంబు నైన యొకపీఠంబు నుత్పా

దించి తానును మూలలింగంబు, సంఘ కవివేషధరుండై గర్భగేహం బు వెడలి వచ్చి వారిం జూచి మీర లిందుండుం డనియు త్తమపీఠం బొసంగుడు వారలు తన్మాత్రకామయారత్ని మాత్ర ఫలకంబు గ్రహించియా నందసాగరమగ్నులై యుండె రాపీఠంబను గొందఱు కవీశ్వరులు విద్యాపీఠ మనియు నొక కొందఱు జ్ఞానపీఠ మనియు నితరులు సరస్వతీపీఠ మనియు మాతృకాపీఠ మనియు సార్థకనామధేయంబుల చేతసంఘకవీశ్వరులు సంఘపీఠం బనియు సంఘఫలక మనియు వాక్రుచ్చినక్కీరాదికవీశ్వరులు సంఘమంటపమధ్యమందు శుభ్రాంబర మాస్తరించియందుఁ దత్పీఠంబు నిలిపి మాతృకాక్షరంబులతోడను గంధాదులతోడ నర్చించిరి ॥ (క) ధీరత నెక్కెఁ దొలుతోన । క్కీరుఁడు పీఠమును శంభు, దేవుని యాజ్ఞా । ధారమ్మున వింతగ నా । మూరెడు పీఠమది యొక ని,మునమునఁ బెరిఁగెన్ ॥ ౩౬౪ ॥ (క) సర్వజ్ఞుఁడు కపిలకవి యు । ఖర్వాసన మెక్కె నంత, క్షణమున నదియుం । బూర్వము వలెఁ బెనుపొందెను । సర్వజ్ఞాజ్ఞ ప్తిమెయిని,సంఘులు మెచ్చన్ ॥ ౩౬౫॥ (గీ) భరణకవివర్యుఁడును దాని,పయిని గూరు । చుండి తద్దయు రాజిల్ల,వెండియు నది । వృద్ధిఁ బొందెను గ్రమముగా, న్నితర సంఘ । కవులకు నొసంగె నది యువ, కాశ మెంత॥ ౩౬౬ ॥ (గీ) శంకరుని కృప వారిల్లు,సంఘపీఠి । పయి సుఖం బుండిసల్పిరి, బహువిధప్ర । సంగములవానిఁ గూరిచి,సకలజనము । లీశదత్తాసనమును తి,యుంచిరపుడు॥ ౩౬౭ ॥ (సీ) సంఘకవులు గూర్చిన, సత్ప్రబంధములు లక్షించి యచ్చోట నె,యుంచి యుంచి । ప్రతివాసరమునను,చితకాలమున కేగి రిట్లువారల చేన, నేకములగు । గ్రంథముల్మిగులఁగూ,ర్చఁబడి సంకీర్ణంబు లయ్యె నొక్కటనొక, యపుడు సంఘ । కవుల కొందఱురులకుఁ,గలిగె సంవాదంబు వక్తృత్వభవగర్వ, వంతులగుట॥

(గీ) ద్వత్ప్రబంధంబు కంటెను, మత్ప్రబంధ । ముప్పుగలదేఁ గృ
తార్థుఁడ, నుర్విని వు । హేయుఁ డవటంచు వాదించి, యెల్ల వా
ర । లొక్కసమయము వాకొని, రక్కజముగ॥ ౩౬౮ ॥ (గీ) వి
నుఁడు మన మందఱము గూడి, మన ప్రబంధ । ములకుఁగల తారత
మ్యంబు, దెలిసి మంచి । వానిఁ గయికొని చిక్కిన, వాని వదలు। న
ది యనుచు నిశ్చయము సేసి, యవ్విధమున॥ ౩౬౯ ॥ (వ) అహం
కారగ్రస్తచేతస్కులును మదమోహితులు నగు సర్వసంఘకవీశ్వరుల
తిత్వరితంబున స్తంభమంటపముం బ్రవేశించి యధరోత్తరపార్శ్వగతం
బులయి సంకీర్ణంబులయి యున్న సమస్తప్రబంధంబుల వీక్షించి వా
రందఱు ఖిన్నతమై మ్లానలపనులై యుండ హకారరూపి కరుణానిధి
భక్తవత్సలుండు భగవంతుండు హాలాస్యనాయకుండు కాంచనా మూ
ల్యమణిప్రోతాఖిలభూషంబు నతిశుభ్రాంబరోష్ణీషప్రోత్తరీయ భూషి
తంబు బాలభాను సమానకాశ్మీరకర్దమలిప్తవక్షంబు నగు కవివేషం
బు దాల్చి కవితాచమత్కృతి నెల్ల కవుల విస్మయింపం జేయుచు స
భాంతరంబునం బొడసూపి కరుణా కటాక్షవీక్షణంబున వారినాలోకిం
చి మధురచతురవాఙ్నికరంబులతో నిట్లనియె॥ (క). ఖిన్నాస్యులగుచు
నేమిటి । కున్నారలు మీరు మీకు, నొదవిన వగపుం । బన్నుగ నా
కెఱిఁగింపుఁ డిఁ । కన్నిలుపుదు దాని నెల్లఁ, గడు సులభముగన్ ॥
౩౭౦ ॥ (వ) నావుడు నొకవీశ్వరా మహాప్రాజ్ఞాలక్ష్యలక్షణవిత్తమా
మాకు హితుండవును నాయకుండవును నీవయస్మత్కృతప్రబంధంబులు
క్రింద మీఁదం బడి సంకీర్ణంబు లయ్యె వానిని వేర్వేఱ నెత్తి సంధిం
చి మాకిపు డొసంగుమా యే మష్టాచత్వారింశత్సంఖ్యగల వారము
మాయం దీవొక్కండవు నాయకుండ వనవుడుఁ దద్వచనం బాలించి క
వీశ్వరుండగు నీశ్వరుం డట్లు యని తత్ప్రబంధంబుల వేర్వేఱసంగ్రహిం

చి యాసంఘుకవీశ్వరుల కిచ్చె సర్వసంఘటకుండగు శంకరున కిది యేమి
యాశ్చర్యంబు॥ (శా) ఆసంఘుస్థకవీంద్రు లాతని పటీ,యస్త్వంబునుం
గాంచి తో । డ్తో సంభూతసమగ్రహర్షు లయి త,ద్రుద్రుం బ్రశం
సించి యు । ల్లాసం బొప్పఁగ సంఘుపీఠమున లీ, లన్నిల్పి మాతోడ
నీ । వీసర్వారచితప్రబంధగణము, న్వీక్షింపుమా నావుడున్॥ ౩౭౧॥
(వ) కవివేషధరుండగు హరుండు తన్మాత్సృకామయంబగు మహాపీఠం
బు నారోహించి సంఘుకవిసంవృతుండై తారకామండలమధ్యస్థసం
పూర్ణచంద్రు చందంబునను సర్వావరణదైవతపరివేష్టితదక్షిణామూ
ర్తి భంగిని జెలంగుచు సుందరేశ్వరుండు సంఘుహృద్గతతమస్సులం దో
డ్తో నడంచి వారి హృదయారవిందంబుల నీశ్వర భాస్కరుండు వికసిం
పం జేయ విద్వద్వేషధరుని హరుని సంఘుకవు లెల్లం గాంచి దేవుండో
మానవుండో యన్యుండో యను దెంచి పరిశోధించుచున్నాఁ డని మనం
బున నెంచిరి॥ (క) ముక్కంటి వారి లోపల । నొక్కండయి వారి
కవిత, నోపికతోడం । జక్కంగఁ గని గుణదోషములక్కవులకుఁ దె
ల్పుచుండె, నాసీనుండై॥ ౩౭౨ ॥ (క) అంతట సర్వజ్ఞుఁడు వేదాం
తప్రతిపాద్యుఁడగు స, దాశివుఁడె సుధీ । మంతుఁ డగుచు నొక శా
స్త్రము । వింతగ నధికారమనెడు, పేర నొనర్చెన్॥ ౩౭౩॥ (క)
తమతమ గ్రంథములం గని । ప్రమదాన్వితులయి పరస్ప, రంబును శ
బ్దా । ర్థముల గుణాగుణములు వా । దము సేయుచునుండి రచ
టఁ, దద్బుధు లంతన్ ॥ ౩౭౪ ॥ (వ) తత్సంఘుకవీశ్వరులలోనతిమ
త్సరితుగు నక్కీరుం డుద్ధితుండై మత్ప్రబంధంబునం గల పంచమసర్గ
యంబునకు సన్నిభంబు లేదయ్యె యుష్మత్కృతప్రబంధంబులందు శబ్దా
ర్థంబులె సుందరంబు లనవుడుఁ దద్వచనంబాకర్ణించి దేవదేవుండు
కవీశ్వరుండు నాక్షణంబున శబ్దార్థకోమలతరవాక్యంబుల నిట్లను శ

ర్థార్థశోభితంబు లక్ష్యలక్షణ యుక్తంబు నగు మత్కవిత్వంబుతోడఁ ద్వదీయంబగు కవిత్వంబుపోలం జాలదు రమ్యంబు మదీయంబో త్వదీయంబో కోవిదుల వలన నెఱుంగుదము గాక యనిసస్మితంబుగ వారితోడ సుందరేశ్వరుండు వచియించుడు నవరససంపూర్ణంబును మాధుర్యాతిశయాన్వితంబు నగు నీశ్వరప్రోక్తగేయంబు నెల్లనాకర్ణించి సంఘకవీశ్వరులు మగిడి మగిడి శిరఃకంపంబు సేయుచు డెంద మందానందించి యాతుకవిత్వంబున రోషమాత్సర్యసాగరుండగు నత్తనక్కీరుని సమక్షమున్ జేమియు వచింపక యున్న నుండెరి నక్కీరుం డజ్ఞానంబుమెయి నీశ్వరగేయంబునందు దోషంబువక్కాణించుడు మధురానాయకుండు సోమసుందరుండు మధుమధురవచనంబుల నతని కిట్లనియె ॥ (మ) అతిమాత్సర్యము గల్గు వాఁడ వని ప్రఖ్యాతుండ వైతీవుసూ। నృత మొక్కింతయుఁగాదు నీనుడువు చర్చింపంగ నస్మందు మత్కృతగేయంబున దోష మెంచినను నక్కీరా భవద్వాక్కని। శ్చితమానత్తతి నందుఁ బల్కి యలుకన్, శ్రీకంఠుఁ డున్నంతటన్॥ ౩౨౫ ॥ (క) అం దొకఁడు హరుని గ్రంథము । నందును దోషంబు గల్గ,నన వుడు గగనం । బం దొడలు లేని నుడువు మ । దిం దొడరెడుధాటిం తి నుడుప, దిగ్గునఁబోడమెన్॥ ౩౨౬ ॥ (గీ) మీ వివాదంబు దీఱును, మీపరి గమి । నొక్క కవివర్యుఁ డున్నాఁడు, నిక్కముగను । సుందరేశ్వరుఁడే యాతఁ, డంద ఱితని । కెఱుఁగుఁ డను గజీతోపమో, మేశ వాక్కు॥ ౩౨౭ ॥ (వ) అని యంత॥ (శా) త్రాసం బందిక నీశ్వరాకృతిఁ బరం, ధాము న్నడు న్వేఁడి శ్ర । ద్ధాసంపన్నతి ప్రముఖుక చాత్మగతమా, త్సర్యంబు వర్జించి యి । ట్లాసంఘస్థకవీంద్రు లుండఁగను ఫా, లాక్షుండు భాస్వత్కృపా । వాసంబౌ తన దృష్టి వారలపయి, న్వ్యాపింపఁ జేసె న్మహిన్॥ ౩౨౮ ॥ (క) శర్వాను.

గ్రహముఁ బడసి । సర్వకవీశ్వగణులు సంఘ, సంస్థితులు సదా । శర్వ
సుఖంబులఁ బొరయుచు । నుర్వీస్థలిఁ దడవు మనిరి, యో ద్విజులారా॥
౩౮౯ ॥ (క) ఇది సుందరేశ్వరుని యేఁబదియొకఁడవ లీల శోక, భ
యమోహములన్ । వదలుచు బుధవర్యులు వినఁ । జదువం దగి భు
క్తిముక్తి, సాధకము నగున్ ॥ ౩౯౦ ॥ (వ) అనిఘటసంభవజటిమ
కుటుంబు వలుకుడు వసిష్ఠుండాదిగాఁ గల జడదారు లవ్వలి వలిమలల్లు
నిలీల మెఱింగింపు మనుటయు॥—— ❋

(మ) కరుణాపూర్ణకటాక్షనాధరితదుః, ఖస్థానసంసా
రథీ । కరపాథోనిధిమధ్యమగ్నభవదా, ధ్యాసంస్మరన్మానవా। తస్క
ర కాలత్రయనాశహీన నిజస , త్కాంతిస్ఫుటా సర్వది । కృపాపూ
ర్ణా మహనీయమానిసుమనః, పద్మావళీభాస్కరా॥ ౩౯౧ ॥ (క)
అక్షవశీకరణమనో । దక్షత్వవిహీనజనస, దస్థ్సలదూరా ।యక్షయ
భక్తిమనస్క స । మక్షనిరంతరనివాస, మహితవిలాసా॥ ౩౯౨ ॥
(స్రగ్విణీ) భానుకోటిప్రభా, భాసురాత్మస్వరూ । పానిశధ్యాన
ని, ష్ఠాతులేశానము । ధ్యానిమేషవ్రజా, త్యంతకామప్రదా । జ్ఞాన
చక్షుర్యుత, జ్ఞాతరాజత్పదా॥ ౩౯౩ ॥

(గద్యము)

ఇది శ్రీరాధాకృష్ణకృపాకటాక్షప్రాప్తకవితాప్రమేయ శ్రీ
రాజగోపాలకృష్ణయాచేంద్ర మహారాజాజ్ఞావిధేయ తిరుమల
సెట్టిసుబ్బన్నదాసపౌత్ర శ్రీరాదన్న దాసపుత్రసుగుణా వాస
జగన్నాథదాస ప్రణీతంబైన శ్రీమద్హాలాస్యమాహాత్మ్యంబను

మహాప్రబంధంబునందు సోమసుందరుండు గురుమూర్తిధరుం
డై యక్షస్త్రీలకు యష్టసిద్ధ్యుపదేశంబు సేయుటయుఁ గాం
తారచ్ఛేదిచోళభూపాలు నిమిత్తంబు ద్వారభేదమ్ము సేయు
టయు రాజేంద్రపాండ్యుని కాయోధనస్థలంబున జయంబొసం
గుటయు హేమనాథాభిధేయు వేశ్యాకాంతకు రసవాదంబుం
జూపుటయు నగాధదీర్ఘికలోఁ జోళేశ సైన్యంబుఁ బడఁద్రో
యుటయు భక్తసౌమ్యుండను శూద్రుని కక్షీణతండులమూ
తం బొసంగుటయు వైశ్యశిశువునకు మాతులవేషధరుండై త
న్మాతృయహీనజ్ఞాతుల వ్యవహారంబున జయించి గృహాదుల
నిప్పించుటయు నబుద్ధిపూర్వంబుగ వరగుణపాండ్యుం డొనర్చి
న బ్రహ్మహత్యాపీడం దొలంచుటయు భద్రనిమిత్తంబు కాష్ఠ
భారంబు వహించి చోళదేశ సమాగత గాయకునిం బలాయి
తునిం జేయుటయుఁ బత్రిక యొసంగి భద్రభక్తునిం జేరభూ
రమణు నొద్ద కనుచుటయు భద్రమనస్థైర్యంబుం బరిశోధిం
ప ఘోరవృష్టిం గల్పించి యతనికిఁ జిత్రఫలకి యొసంగుటయు
భద్రభార్యకు గానవిద్యయందు జయం బొసంగుటయు సూ
కరపోతంబులకుఁ దన్మాతృరూపుండై శంభుండు స్తన్యంబిచ్చు
టయుఁ దత్పోత్రిపోతంబుల రాజపాండ్యుని కమాత్యులఁ
జేయుటయు ఖంజరీటఖగంబునకు మృత్యుంజయమహా
మంత్రం బుపదేశించుటయు శరారిపక్షిని మో

ఉగతంబుం జేయుటయు వంశశేఖర పాండ్యునికి
మధురాపురసీమం గనుపఱుచుటయుఁ
జోళసేనల భంజించుటయు న
త్కీరాది కవీశ్వరులకు
సంఘపీఠం బొసం
గుటయు నను
కథలంగల
పంచమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీకృష్ణార్పణమస్తు.

శ్రీరస్తు

హాలాస్యమాహాత్మ్యము

షష్ఠాశ్వాసప్రారంభము.

(క) శ్రీమచ్ఛరీరశోభా । జీమూతవిలోకనోత్థ , శిష్టజనమ
యూ । రామోద యశేషశ్రుతి । రామామణిభవ్యసూత్ర, రాధా
కృష్ణా॥ ౧ ॥ (వ) దేవాయవధరింపు మగస్త్యతపస్వి వసిష్ఠాదిము
నీంద్రుల కిట్లనియె నట్లులీలచే సోమసుందరుండాదిశైవాన్వయసంభూ
తబ్రాహ్మణజయంబు కొఱకు వంశశేఖరసూను వంశచూడామణిపాం
డ్యచింతానుగుణశ్లోకంబు లిఖించి యొసంగి సహస్రనిష్కపూరితనీవిం
గల్యాణంబు పొందె నిప్పించె దాని నెఱింగింతు వినుండు॥ (సీ) వం
శశేఖరపాండ్య,వరుఁడు గంధర్వకిన్నరులు సంఘకవిని,కరముఁ బొగ
డు । చుండఁగఁ జిరకాల,ముర్వీతలం బెల్ల నీతిమైఁ బాలించి, నిజకు
మారు । భూమీశ్వరునిఁ జేసి,పారసెశంకరుని సాయుజ్యంబు పిమ్మ
ట,నురుబలమున ! గరుణను గాఅతిని,గవితను సిరిని బెంపగు నీతి దు
లఱభ,మైనసోమ॥ (గీ) సుందరేశ్వర పాదార,విందభక్తి । వంశచూ
డామణి యను భూ,వరుఁడు జనకు । కంటె నధికుఁడై మిగుల వి ,
ఖ్యాతిగాంచి । యెల్ల భూమండలంబు దా,నేలుచుండె॥ ౨ ॥(శా)
ఓజం బల్లవపుష్పపుంజఫలభా,రోద్యన్మహాపుణ్యధా । త్రీజానేకపవి
త్రచంపకఘన.శ్రీవృక్షముఖ్యంబులన్ । రాజిల్లంగను దోఁట లేర్పఱి
చి యు,త్క్రాంతంబు సోమేశ్వరుం । బూజించు న్సుమనోవిశేషముల
నా,భూమీశ్వరుం డెంతయున్ ॥ 3 ॥ (వ) ఒక్కొటఁ జైత్రమాస
పూర్ణిమయందు వైభవ మెక్కుడొటను బవిత్రపయోదధి ఘృతక్షౌ
ద్రప్రముఖాఖిలాభిషేకోచితద్రవ్యంబుల నభిషేకించి పన్నీట మెదిపినక

ర్పూరచందనకస్తూరీకుంకుమాదిపరిమళగంధంబులఁ దంబుతోడ మహా
లింగంబు నలంది చంపకపుష్పంబుల ధూపదీపాద్యుపచారంబులచేఁ గ్ర
మంబున హరు నర్చించి సుందరేశ్వరసౌందర్యాతిశయంబు గాంచి హ
ర్షంబునఁ దల్లింగంబునకుఁ జంపక సుందరుఁడని నామం బిడె నాఁ
టం గోలె లోకంబులలో నెల్లవారలుఁ గదంబేశ్వరునిఁ జంపక సుంద
రుం డని వచింతురు॥ (క) చంపకపుష్పంబులచే । సొంపుగఁ బూ
జించి యతఁడు, సుందరనాథున్ । జంపకపాండ్యాఖ్యను సుఖ। సంప
త్తిన్ మనియెఁ బెక్కు, సంవత్సరముల్॥ ౪ ॥ (వ) ఆవంశచూడా
మణి యొక్కట సతీయుతుండై యుప్పరిగ పయి నుండి మలయాచలస
ముత్పన్నమందమారుతవీజితుండై లలనారత్న పరిష్కృతంబగు మధు
రాపురంబు మాధుర్యంబు నీక్షించి విస్మయం బంది యాబుసు పుచ్చు
చుండ సమీపస్థపద్మినీదేవి కేశనిరుపమానసౌరభంబు పవనవశంబున
రానాఘ్రాణించి యయ్యది స్వాభావికగంధంబో పుష్పసంసర్గ జం
బో యని వితర్కించుచు భూపాలుండు తోడ్తో నొక్క కార్యంబొన
ర్చె॥ (మ) త్వరగా నేఁడు మదాశయానుగుణపద్యంబుం దగం జె
ప్పు నో । విరచింపం బడు వేయునిష్కములనీ, విన్వాని చెప్పింతు
నం । చు రసానాథుఁడు నిశ్చయించి జనము, ల్చాటంగఁ గట్టించెఁ
దా । నిరతం బచ్చటి సంఘమంటపము సాన్నిధ్యంబునన్ వ్రేలఁగన్॥
౫॥ (గీ) కోటి వేర్వేఱ శ్లోకము,ల్గూర్చి వేగ । నిపుణత వెలుంగ
సంఘస్థ,నిఖిలకవులు । పేర్మి నరపాలునకు విని,పింప నతని । కొకటఁ
జింతానుగుణముగా,నుండదయ్యె॥ ౬ ॥ (సీ) ఆకవీంద్రులు ఖిన్నులై
యి చని రచ్చట వ్రేలుచుండెను నీవి, వేడ్క నపుడు । నాదిశైవా
న్వవా,యాణవేందుఁడు పదవాక్యమానజ్ఞుఁడు,వఱలు శైవ। సిద్ధాం
తపారగ,శేఖరుండీశ్వరపదభక్తిమౌక్తిక,ప్రబలజలధి।సుందరనాథసర్వ

శోభితనాముఁడు,జనకవిహీనుండు,శంభు కడకు॥ (గీ) వచ్చి ప్రణతుఁ
డయి వి,వాహంబుఁబొంచెను । ధనమువలసియిటు క,దంబభూజ। వ
ననివాసి వేఁడె,ఘనవినయాన్విత । వాక్కులాలయమాని, వర్యులార॥
౭॥ (సీ) కల్యాణసమయంబు,గడచుచున్నది నాకుహారసహాపారిమ,
ధ్యంబులోన । నాన వాడము చుండె,నాకుఁ దల్లియుఁ దండ్రిధనము
న బంధువు,దాత హితుఁడు । నీవ మైతివి స్వామి, నిరుపమభగవ
త్పదర్చనాక్రతువు సే,యంగ నిప్పు । డేను నీకరుణాదృష్టి, దృష్టిచేఁ
గరుణింపఁ జను వాఁడను మనోవ, చఃక్రియలను॥ (గీ) నిన్నె పూజిం
చు వాఁడను, నీలకంఠ । యనవుడు శివుండు భూమీసు, రాత్మజాత।
వచన మాలించి సకరుణ, స్వాంతుఁ డగుచు । భూపతాత్పర్య మొ
క పద్య, ముగ రచించె॥ ౮ ॥ (శా) తేఁటీపువ్వుల తావి నీవెఱుఁగ
వే, తెల్లంబుగా నాకు ని । ష్పాటం జెల్పు నిజంబు దేవి కచసం,భా
రంబు గంధంబుతో।దీటౌ గంధము భూమి నెద్ది యని యీ, దృక్శోభక
ము న్వారిసి య । ప్పాట న్వాని కొసంగి పల్కె హరుఁడు, న్భా
స్వత్కవీంద్రాకృతిన్॥ ౯ ॥ (క) ఓవత్ససంఘకవులకు । నీవీపత్రిక
నుజూపి, వెడపక మతి తో । డ్తోవాతి వెంటనరిగి మ । హీవిభు
కడఁ జదువు మార్య,నిష్టము పొంటెన్ ॥ ౧౦ ॥ (వ) అని యిట్లు॥
(సీ) గర్భమందిరవిని,గతుఁడు కవీంద్రుఁడు పలికినవాక్యంబు, బ్రహ్మ
చారి । విని విస్మయామోద,విహ్వలుఁడయి యట్ల సేసెదనని పల్కి,
చేకొని యది । నతుఁడయి సంఘు లు,న్నతలంబునకుఁ జని సంఘపీఠ
నిషణ్ణ,సంఘులకును । శంభుకృపాకటా, క్షప్రాప్తపత్రికఁ జూపంగ
వారలు, సొరిది దానిఁ॥ (గీ) గైకొని తదార్యఁ బఠియించి,కలితవిస్మ।
యాత్ములయి వార లప్పుడా, యవనినాథు । సన్నిధికిఁ బోయిశబ్దా
ర్థ, సరసరీతి । విహితవృత్తంబు చదివిరి, విశదముగను॥ ౧౧ ॥

(మ) తన తాత్పర్యము దెల్పునట్టికవితక్, ధాత్రీశుఁ డాలించి నా ।
మనమం దుండెడు చింత కహర్ణముగ పా, మర్త్యార్ణంబునం దీనిఁ జె ।
ప్పిన ధీమత్కవివర్యుఁ డెవ్వఁ డన నా, పృథ్వీశుతో నప్డు ప్రా । క్త
నసంఘస్థకవీంద్రు లెల్ల వడుగుం, గాన్పించి యూతం జనక్॥ ౧౨ ॥
(వ) నిరంతరసదాచార నిరతుని సకలాగమపారంగతుని నాదిశైవవం
శోద్భూతముక్తాఫలసుందరుని నత్యంతసౌందర్యవరితుని సుందరనాథా
హ్వయుని విలోకించి వంశచూడామణిపాండ్యుండు సాద్భుతుండై యో
వక్త్రా సువర్ణనిష్కనిర్మితసీవి స్నేవు గైకొనుమా యని పల్కె నె
ల్లరఁ దమగీముల కనిపి మనంబున విస్మయంపడుచు నెతం డాస్థానమం
టపోత్థితుండై శుద్ధాంతంబున కరిగె నంత ॥ (సీ) ఆసీవి గ్రహియిం
ప, నావిప్రతనయుఁడు దరియగా నపుడు మ, చ్చరము గల్గు । నక్కీ
రకవి దూష, ణము నార్యపైఁ జేయ నతఁడు శంభుని యొద్ద కరిగి భ
క్తిఁ । బ్రణతుఁడై చేమోడ్చి, వినుతు లొనర్చి నక్కీరుఁ డీయార్య
నిం, దించె ననుడుఁ । గరుణాబ్ధి శంభుఁడు, కవివేషమును దాల్చిసం
ఘమంటపమును, సరగఁ జొచ్చి॥ (గీ) యందలి కవీంద్రులఁ గని మీ,
యందు నెవఁడు । దూఱె నియ్యార్య నన నుద్ధ, తుఁడయి యప్పు ।
డే ననుచుఁ బల్కె నక్కీరుఁ, డీశ్వరుండు। కవివరాకారుఁ డనిమె,
నకాలమందు॥ ౧౩ ॥ (గీ) ఇందు, దోస మెక్కడ వచి, యింపు
కుకవి । పూని యాక్షేపమును సమా, ధానకమును । బలుకు మన
యిరువురకు నున్న, పాటవంబు । నెఱిఁగెదరు స్పష్టపదముగ, నీసభి
కులు॥ ౧౪ ॥ (వ) అనియె నంత నానక్కీరుండు కుపితభు జంగం
బు భంగి నిట్లనుఁ గేశంబులకు స్వాభావికగంధంబు లేదని వచించితిన
ర్థదూషణం బను దోసంబిందుఁ గల దనవుడు నక్కీరవాక్యం బాక
ర్ణించి మాయాకవీశ్వరుండు వానిం గనుఁగొని యతిప్రగల్భంబుగా.

నిట్లనియె॥ (గీ) పద్మహల్లకసౌరభ్య, భాసురంబు । పద్మినీకేశభరము
ని, ప్రకటితంబు । ధర నయిన నెట్టు లెఱుఁగవ, ద్దానినీవు । నా
వుడు వచించె హరకవి, నాయకునికి ॥ ౧౫ ॥ (ఉ) వారల
కేశభారమున, వాసన వస్తుసమన్వయంబుచే । నారఁగఁ గల్గునాహరుఁ
డ, నారతమున్సహజంబె దేవతా । నారికిఁ గేశ పాశజన, సం
బగు తా వది తప్పఁ జెప్ప న । త్కీర సమర్థుఁ డేఁడ జగ, తీతల
మందు వచింపు నావుడున్ ॥ ౧౬ ॥ (గీ) మగిడి వచియించెఁ గో
పంబు, మైఁ జలించు । నధర మొప్పఁగ నత్కీరుఁ, డప్పుడుహ
రి । చందనసుమాధికముల సంస్కారశక్తి । నాకచము గంధయు
క్తమ, స్యమునఁ గాదు॥ ౧౭ ॥ (క) అను నత్కీరుని నుడివిని । ఘనక
వి శంభుండు భువన, కర్త పలుకఁ బూ । నెను బ్రత్యుత్తరరహిత
ము । గనుబట్టుగ వానితోడ, త్క్మాసురులారా॥ ౧౮ ॥ (సీ) అట్టి వా
మేమి యా, యార్య కుంతలము లత్యంతకోమలములు, ననిశగంధ । యు
తములు నిత్యనీ, లోజ్జ్వలములు మనోవాగ్దూరగుణసమ, వాయకములు । న
ఖిలగగనతల, వ్యాప్తశీలమ్ములు సకలవేదాగమ, సంస్తుతములు । సద్గుణా
శ్రయములు, సతి శిరోజాతము వీని పైదోషమిం, తేని కాని॥ (గీ)యుం
డె నేనియు నెఱిఁగింపు, మూహఁ జేసి । యనుఁడు గ్రమ్మఱ నత్కీ
రుఁ, డమరవృత్తు । పుష్పసంభవగంధంబు, పొరయు దేని । యార్యకచ
ములు నింద్యంబు, లనుచుఁ బలికె॥ ౧౯ ॥ (క) శ్రవణకఠోర తత్క
విద, చశ్శ్రవణభూషణ మంచె యాతని । న్శివుఁ డెదఁ గోపముప్ప విల, సి
ల్లఁగ మూఁడవకంటఁగన్గొనెన్ । ... మున భీతచిత్తులయి, సంఘకపిం
ద్రులు పోయి రైన నా । కవివచియించె నిర్విఘము, గా భయమెం
తయు లేక ధీరతన్॥ ౨౦ ॥ (వ) ధూతంబులకు సహస్ర నేత్రంబు
లు మెయి నిండ నుండ దీన నేమా దోషంబు దోషంబ తర్జనంబున

నైభీతుండఁ గానఁడుఁ దత్కీర్తివాక్యం బాకర్ణించి నిజామర్షంబ
డంచి నక్కీరమనోధైర్యంబుం గనుంగొని శంభుండు గొంత దడవుమి
న్నకుండ మగిడి యిట్లను దేవికి నిఖిల సద్గుణంబులును గంధాదులును
సర్వజ్ఞత్వాదు లట్ల స్వతస్సిద్ధంబు లింతియె గాదు చిత్స్వప్రకాశయుఁ
బరిపూర్ణయుఁ బరశక్తియు సచ్చిదానందలక్షణయునని వేదశాస్త్రం
బులలోఁ బ్రసిద్ధం బని వక్కాణింప సర్వసంఘకవీశ్వరులు శంభువచ
నంబు సమాకర్ణించి మగిడి మగిడి శిరఃకంపం బొనర్చి సంతుష్టిం
బొంది రానక్కీరుండును వ్యథాయుతుండును తూష్ణీంభూతుండును
నై పరమేశ్వరలలాటనేత్రాగ్నిచేఁ దప్తుం డగుచు హాహా యనిమూర్ఛి
తుండై జలంబు జలం బని వాపోవుచు హేమాబ్జినీతీర్థంబునం దెల్లె
డం బరిభ్రమించుచుఁ బిపాసాతురుండై జలాంతరంబునం బడియె నం
తఁ గవీశ్వరాకారుండగు శంభుండు శ్రీదుతో నంతర్హితుండయ్యెఁ
దత్క్షణంబ శివవిప్రతనూజాతుండు తన్నిధిం బరిగ్రహించి యొక కన్ని
యం బెండ్లియైబంధుమధ్యంబున సర్వోత్తమంబుగా సుపుత్రప్రాప్తిం
జేసి సంతుష్టుండై ధనధాన్యాదిసంపదలచే మధురానగరిలోఁ జిరకా
లం బుండె॥ (శా) భక్తేష్టప్రదసోమసుందరునికి,న్భక్త్యున్నతిన్మ్రొక్కి
యే । రిక్తుం డిచ్చట దేనిదేని మది న,ర్థిం గోరునో వాఁడుసు।వ్య
క్తిం బొందును దాని దానిని శరీ, రాంతంబునం దొందెడిన్ । ము
క్తి న్నీపవనాలయేశ్వరకృపా,ధ్యుద్యత్కటాక్షంబునన్॥ ౨౧ ॥ (క)
పురుషార్థచతుష్టయముం । బొరయుటకును సుందరేశుఁ,బొగడం
గొలువం దిరముగ మదిని దలంపఁగ । వరగుణపూరుషులు చూడఁ
గ,వలయుం దోత్తోఱన్॥ ౨౨ ॥ (క) ఇది సుందరేశ్వరుని యేఁ। బ
ది రెండవలీల చెప్పఁ, బడెఁ గలుషములన్ । వదలించి కాంక్షితార్థ
ప్రదయగు సద్యాది తపో,రాజితులారా॥ ౨౩॥

—*ఏఁబదిమూఁడవలీల.*—

(సీ) ఏలీలచేసుంద, రేశుండు నక్కీరు నపరాధిఁ బ్రోచెనో,
యనఘులార । దానివినుండు కా,ర్త స్వరాబ్జినిలోన మొనసి నక్కీ
రుండు,మునుఁగుచుండఁ । గపిలాదిసంఘస్థ,కవులు తత్స్నానహేతి శయ
మున ఖిన్నులై,సరఁగఁ దాము । విద్యాప్రసంగంబు,వివిధభోగ్య ప
దార్థ సముపభోగమ్ము మాని,సంఘపీఠి.॥ (గీ) జేర నొల్లక నతఁడు
ముక్క,జేసి నట్టి । బహుళదోషంబు నాత్మలో,పలనుమగిడిమగిడిచిం
తించి దానిని.మాన్పవేగ । నిట్లు వేగచిరియా పెద్ద,లెల్లనపుడు॥ ౨౪॥
(వ) అపరాధి యగు నక్కీరునిం బ్రోచువాఁడు కృపాధీనుండగుసుం
దరేశ్వరుండ యని యాపరమేశ్వరుని నూతనస్తోత్రవచనంబులఁ బ్రస
న్నుం జేయ సమకట్టి యాసంఘ కవీశ్వరు లెల్లరుం గూడి యాసోమ
సుందరసన్నిధి కరిగి యష్టాంగపంచాంగత్ర్యంగభేదంబులం బ్రణమిల్లి
స్తోత్రప్రియు నత్యంతభక్తిమై నుతివాక్యంబుల నిట్లని వినుతించిరి॥ (క)
సర్వేశ సుందరేశ్వర । సర్వజ్ఞ యినేందువహ్ని.చక్షుస్త్రితయా। శ
ర్వాణీప్రాణేశ్వర।సర్వమయా ప్రోవు మమ్ము,సదయాత్ముఁడవై॥౨౫॥
(క) సురనరరాక్షససాధ్యని। కరపూజితపాదకమల , కలుషార్తుల
మ।మ్మరయమ్మన రక్షింపుము । పురుహూతవిమానవాసి,భూరికృ
పాబ్ధీ॥ ౨౬ ॥(క)హాలాహలహరహరకలు । పాలీహర కామహ
రమ,హా దేవ మమ్ముం । బాలింపుము కాలహరా । హాలాస్య క్షేత్ర
నాథ,యతిశీఘ్రముగ॥ ౨౭ ॥ (క) సకలజగంబులు జనియిం।పక
మున్నెత నంతఁ బుట్టి,పరఁగిన సామీ । ప్రకటప్రాలేయకిరణ। మకు
టా మమ్మిపుడు ప్రోవు,మా గౌరీశా॥ ౨౮ ॥ (క) వరభక్తజనుల
కెల్లను । బరమానందంబు నిచ్చు,పశుపతి యతిభీ । కర విపదంభో
ధి,మునిఁగి।దరి గానని మమ్ముదీని, దాఁటింపు వడిగ॥ ౨౯ ॥ (క)సా

లోకాద్యాదిపదప్రద । త్రైలోక్యావనసమర్థ, రాజితసంప । ద్భ్యా
లోకశంభులోకము। నేలెడు పరమేశ మమ్ము, నీక్షింపు కృపన్ ॥ ౩౦ ॥ (క)
మంజీరాంచితపదనఖ । భంజితనతపుంగవార్తి, పాదప యేనః। పుం
జీభూతుల మగు మము । సంజీవింపంగఁ జేయు, సంతతము శివా ॥
౩౧ ॥ (క) ధర్మార్థకామమోక్షద । చర్మాంబరధర యశే
ష, శర్మప్రద యో । నిర్మల నిరాశ్రయా యో। భర్మాచలచాప
సుఖము, పడఁ జూడుమముర్ ॥ ౩౨ ॥ (క) ఓసత్స్వంవిత్సుఖమయ।
యోసకలా నిష్కళా మదోన్మదదూరా । యోసర్వవేదచోదిత। మా
సలుపునమస్కృతులను, మదినుంచు శివా ॥ ౩౩ ॥ (క) మనమున వా
క్కునఁ గాయం । బున నేరంబులను నీకు, భువనేశ్వర చే । సినవాం
డ్ర మమ్ముఁ గరుణా । వనధీ యిఁకఁ బ్రోవుప్రోవు, వరగుణనిలయా ॥
౩౪ ॥ (వ) అని యివి మొదలగు వివిధస్తోత్రంబులచే మగుడ మగుడం
గొండాడి చేమోడ్చి సంఘుకవు లేకంబై యుష్మదనుగ్రహంబుం జేసి
యేము సుఖంబులం బొరసి సంఘమంటపమధ్యంబున నున్న దివ్యపీఠం
బు నుండి నిరంతరంబు విద్యాగోష్ఠిఁ బర్యస్పరంబు సేయుచు ముదాన్వి
తులమై యేమెల్లర మింతకు మున్ను నిన్ను సేవించుచుంటిమి యోలీలా
ప్రపంచసృష్టిస్థితివిధాయకా యిత్తఱి నత్క్రవిహీనంబగునీ విద్వత్సభ
నిశాపతిరహితరాత్రిం బోలె వెలుంగదయ్యె దుష్కృత ప్రేరితుండై
యెఱుక లేమిం బ్రజల్పంబు లాడె నోమహాదేవా దాని మన్నింపుమా
యపరాధిని వానిని రక్షింపుమా మహాతీర్థంబునందు మజ్జమానుండ
గుచుఁ బ్రణవాదినమోంతంబును శబ్దార్థాది మనోహరంబు నగుస్తో
త్రంబు నతండు యుష్మత్ప్రీత్యర్థంబు సేయుచున్నవాఁడు తత్తీరం
బుఁ జేరి మీరు తదుదితస్తుతి నాకర్ణించి వానిననుగ్రహించుట మీకుం
గర్తవ్యం బని యిట్లు సంఘుకవీశ్వరులు వేఁడుడుఁ గరుణారసాద్రి

హృదయారవిందుండగు సోమసుందరుండు బృందారకులకును దృశ్యం
బు గాని తన నిజరూపంబుఁ బూని మీనాక్షీసహితుండై సరస్తీరంబు
న కరిగి స్వసంతోషకరంబగు నంతాదిరూపస్తోత్రం బాకర్ణించుచుస
స్మితుండగుచు మహాహర్షంబుతోఁ గిరకవిపైనమర్షంబు విసర్జిం
చి తీరస్థుఁడగు సుందరేశ్వరుండు జలాంతరమగ్నోన్మగ్న నత్కీరుం
బ్రసారితాత్మకరంబుచే దరికిం జేర్చెను॥ (క) అతఁడు శివకరస్పర్శా।
హతనిఖిలాఘశ్రముండు, నై తోద్తోసం । యుతశముఁడగుచు మన
మున న । మితసంతోషంబుతోడ, మెఱయుచునుండెన్॥ ౩౫ ॥ (ఉ)
వారలు వీరయుక్తులయి, వచ్చి మహేశ్వరితోడఁ గూడి సాం । పా
రెడు శంభుదేవునికి , నంచితభక్తిని మ్రొక్కి యబ్బురం । బారు
తదీయసుందరత , నప్పుడు కాంచిన విస్మయాత్ములై । తారను తిం
పఁ బూని రమి , తంబుగఁ గ్రమ్మఱ సోమసుందరున్॥ ౩౬ ॥ (సీ)
ధాతృశిరశ్ఛేద , దక్ష కరాంబుజ ప్రణతి మహేశ్వరా , ప్రణతి నీ
కు । శుంభప్రముఖదైత్య , శూరసంహారిణి ప్రణతి మహేశ్వరీ ,
ప్రణతి నీకు । శైలరాడ్జామాత , జైవాతృకవతంస ప్రణతిమహే
శ్వరా , ప్రణతి నీకు । శైలరాట్తనయ యో , స్వర్ణాంగి యో
మాత ప్రణతిమహేశ్వరి, ప్రణతి నీకు॥ (గీ) భూతనాథ పురారి
యో, భుజగభూష।ప్రణతి నీకు మహేశ్వరా,ప్రణతినీకు।ప్రణతభక్త
కల్పద్రుమ , గుణగణాఢ్య । ప్రణతి నీకు మహేశ్వరీ , ప్రణతినీ
కు॥ ౩౭ ॥ (సీ) హాలాస్యనాథద , యామూర్తి విషగళ ప్రణతిమ
హేశ్వరా, ప్రణతి నీకు । నీపవనేశ్వరీ , నీలకంఠవధూటి ప్రణతి మ
హేశ్వరీ, ప్రణతి నీకు । ననుచు నిబ్భంగి నా, యాభాషలందును వి
విధవాక్యంబుల, వినుతిఁ జేసి । మ్రొక్కుచుఁ గవు లెల్ల, మోదంబు
నొందఁగ మధురాపురీశుఁడు, మాధవుండు॥ (గీ) కనికరంబు దోఁపఁ,

గడగంటి వీరలఁ । గాంచి మధురవాక్య, గరిమతోడ । నిట్టులనియె
నాతఁ, డే వినిపింతును । వినుఁడు దాని మాని, వృషభులార॥ ౩౮॥
(శా) విద్యాపీఠిని మీరు పూర్వము వలె, న్విద్యాప్రసంగంబు చేఁ। బ్రో
ద్యచ్ఛిష్యులను గూడి నిత్యము వసిం, పుండీ యిహంబందు స । ద్వైధ్యం
బౌ పరమందు సౌఖ్యములు మీ, కెల్లప్పుడుం గల్గు నం । చాద్యోకే
శుఁ డదృశ్యతం బొరసె మీ, నాత్మీసమేతంబుగన్ ॥ ౩౯ ॥ (క) హ
రసాన్నిధ్యమువలనం । బొరసి సకలవాంఛితములఁ, బుడమి సుఖము
గాఁ। జిరకాలము మనిరి కవీశ్వరులగు సంఘులు చెలంగి, సంవిత్ప్రీతిన్॥
౪౦ ॥ (క) శితికంఠుఁడు సత్కారుని । కతమున నొనరించి నట్టి, ఘ
నలీలను వి । న్నతఁడు విగత మోహుఁడై సం । యతశుద్ధాత్ముండు
నగుచు, నందును ముక్తిన్॥ ౪౧ ॥ (క) మదనశమనమద హరుఁడు
ను । గదంబవనవాసియు నగు, కటాక్షుని యేఁ। బదిమూఁడవలీల
ను నే । ముదమునఁ దెల్పితిని మీకు, మునివరులారా॥ ౪౨ ॥

— ఏఁబదినాల్గవలీల. —

(సీ) ఏలీలచే సుంద, రేశుండు సూత్రోపదేశంబు దయనున,
తీర్థకవికిఁ । జేయుంచె నోదానిఁ, జెప్పెదను వినుం డతఁడు శివనే
తాగ్నితప్తుఁ డగుచు । శివునిఁ బ్రశంసించి, శివమం దెఁ దత్కృపశి
వనేత్రవహ్నినీ, శితునిఁ గీరుఁ । బ్రోవ నశక్తులు బుధులేని మన్మథు
శక్రాదులును బ్రోవఁ, జాల నట్లు॥ (గీ) హరనయనవహ్నిసంతప్త,
నాకవీంద్రుఁ । గాంచ హేజ్జాకరంబు పా, లించె నపుడు । తత్స
రోమలజలములఁ, దాను మునిఁగి । నపుడు తాపంబు హశమించె, నా
కవికిని॥ ౪౩ ॥ (గీ) శివునికినిద్రోహకృత్యంబు సేయు నట్టి । వార
లకు శివతీర్థంబు, వలెను వేగ । లగ్గుచేసెడు వస్తు వి, లాతలమున।
నరయఁగా లేదు తాపస, హంసులార॥ ౪౪ ॥ (వ) ఇట్లు శివతీర్థ

మహిమంబు నక్కీరుం డనుభవించి నియమంబునఁ ద్రిసంధ్యలయందం
దు మజ్జనం బాడుచు మీనాక్షీదేవి సోమసుందరునిం బ్రదక్షిణంబులం
బరిణామంబులం బ్రణుతుల ననుదినంబు సంతసింపం జేయుచుండ నం
త శ్రీమద్ధాలాస్యనాయకుండగు భగవంతుండు ప్రసన్నుండై వాని య
జ్ఞానవినాశంబు పొందె నిట్లు మనంబులోఁ జింతించిన వాఁడ వై ॥
(సీ) ద్రావిడభాష సూ, త్రజ్ఞానహీనుండు గావున నక్కీర, కవి సుశ
బ్ద । కంబుల నపశబ్ద, కంబుల నెఱుఁగఁడు సందర్భ, శక్తియే చాలఁ
గల్గు । వాఁడౌట గర్విత, స్వాంతుఁడై శబ్దార్థ ధుర్యకార్యంబులు,
దూఱుచుండు । మద్భక్తుఁ డీతఁ డే, మార్గంబుచేత విజ్ఞానవంతుండ
గు, జగమునందు॥ (గీ) ద్రవిడసూత్రోపదేష్ట యా, రయఁగ లేఁడ।
యనుచు శంభుండు చింతాస, మన్వితుఁడయి । యుండ దాని నెఱిం
గి మ, నోన్మనియగు । పార్వతీదేవి పల్కెను, భర్తతోడ॥ ౪౫ ॥
(క) ఓనిఖిలేశ్వర సర్వ । జ్ఞా నిజభక్తపరతంత్ర, స్వామీకీరున్ జ్ఞానిఁ
గ నిప్పుడ చేయుట । కే నొకవెర వెఱుఁగుదును మ, హేశ్వర య
నుడున్ ॥ ౪౬ ॥ (క) దేవీవచనమ్ము మహా । దేవుఁడు విని యా
దరమ్ము తేటపడంగా । నావెరవుఁ జెపుమ చెపుమా । దేవీ యనఁ
బూర్వకథను, దెలిపె హరునికిన్॥ ౪౭ ॥ (వ) ఓశంకరా కైలాస
గిరిపై మున్ను నీవున్నయెడ నిజగణవాహనసహితులై ముప్పదిమూడు
కోట్లవేల్పులును సనకసనందనాదిమునీశ్వరులును గార్యంబు పొంటె న
చటి కరుదెంచిన నత్తఱి వనగిరిసాగరకలితయౌ వసుంధర యెల్ల నై
శనిమగ్నమై నైరృతిసమున్నత యయ్యె నంత నమరాదు లెల్ల భీతిల్లి
భూసమీకరణార్థంబు నిన్ను భక్తియుక్తులై ప్రణతి నంజలిబద్ధులై
యిట్లు ప్రార్థించిరి॥ (ధ్రువకోకిల) మలయపర్వతమందు నీదు స,
మానపూరుష గొబ్బున । న్నిలిపి యీమహి నుంచు చక్కఁగ, ని

మణాలాత్మయనంగ నా । పలుకుల స్వని వారి భీతియు, బాగుగాఁగ
ని కీడులం । దొలఁచు నీవిటు పల్కఁ తప్పదు, తొంగలించెడు ప్రేమ
తోన॥ ౪౮ ॥ (సీ) మద్వాక్యము వినుండ, మత్యులు మానులు స
కలలోకముల మ, త్సమపురుషుఁడు । గౌరీసమానయా, నార్రియు న
రయలేదైనఁ దపోమహి, మాధికతను । మత్సమానుఁ డగస్త్య,మా
ని యొక్కఁడు గలఁడ మలపతివ్రతా, త్వమున సతని । మగువమహా
శీల, యగజాతఁ బోలెడు నయ్యగస్త్యుఁడు శివోహ మ్మనియెడు॥ (గీ)
ధ్యానమందును నిరతంబు,తత్పరుఁ డయి । తనరుచుండెడువాఁడుత,
త్కామినియును । గార్యహమ్మను ధ్యానమ్ము,గలిగి సంత । తంబు
విలసించుచుండును,దలఁగనిమతి॥ ౪౯ ॥ (క) నామన మాతనిమాన
స । తామరసమునందుఁబోలెఁ,దవిలిమెలఁగదా । నామేరు కాశిమం
దర।జీమూతాద్యంబులైన, క్షేత్రములందుః ॥ ౫౦ ॥ (శా) అంబా
యుక్తుని నన్నుఁ బోలెడు నగ, స్త్యాఖ్యుండు కాఁబట్టి నే । గిం బా
పన్మలయాద్రినాతపసియున్కిం జేతుఁ గాకంచుఁ బ్రే।మం బారంగను
నీవు వల్కుడును స,మ్యగ్ఘషణముప్పొంగఁ బ్రో। క్తంబయ్యెం గడుమే
లుమేలనుచు సు,త్రామాదిబృందంబుచేః ॥ ౫౧ ॥ (వ) వాచంయ
మిబృందమధ్యస్థితుండగు కుంభసంభవుండు భవత్కటాక్షక్షేపమాత్ర
ప్రేషితుండై యతం డిట్లనియె నోస్వామీ శ్రీకంఠా శ్రీమత్కైలాసనా
యకా భవదాజ్ఞ మెయిని మహామలయాచలంబుఁజేరెద నచ్చోటి ద్రా
విడజనంబులు ద్రావిడశబ్దంబుల నెఱుంగ నభిలషింతురు వారి యుప
దేశంబు పొందెను దత్సూత్రంబుల నాకిప్పుడుపదేశింపుమా యని య
గస్త్యుండు ప్రార్థింప నీవప్పు డతనికి సూత్రంబు లుపదేశించిన గ్ర
హించి పిదపఁ గుంభసంభవుం డానందబాష్పయుక్తుం డగుచు మఱి
యు నిట్లని విన్నవించె॥ (క) మీదశానంబు క్రమ్మఱ ? నేదినమ్మున

నాకుఁగల్గు,నీశ్వర యనుడున్ । మోదరసం బతనికి మదిఁ। బాదుకొన వచించితీవు, పరమేశ శివా॥ ౫౨ ॥ (వ) దక్షిణదేశంబునఁ బ్రఖ్యాతంబై యమరాలయసమానంబైన కదంబారణ్యమందు రాజిల్లు కృతమాలానదీతటప్రదేశంబునం దతిపావనంబు ననాదిభూతంబు నకలుషంబు ననిమిషవందితంబు నగు శ్రీహాలాస్యంబను నొక్కమదీయక్షేత్రంబు గల దందు నేనాదిభవంబును సచ్చిదానందాత్మకంబునగు లింగంబు గల దందేను త్రికాలమ్ములం దెల్లరకు దర్శనం బిచ్చువాఁడఁ దల్లింగావిర్భూతుండనగు నన్నుఁ బ్రత్యక్షంబుగ నాలోకించినవదనుగ్రహంబున సర్వకామంబులును దుర్లభంబగు నిత్యత్వమ్మునుం బడసిమలయాచలంబునఁ దపంబు సేయును నిత్యానందకరవస్తువు దేహులకుఁ దపంబ దానఁ జతుర్వర్గంబుల నరుం డొందెడిని జగద్ధితంబుపొంటె నీవు గొబ్బున మలయాచలంబున కరుగుము॥ (మ) అని దేవేశ్వర నీవు వల్క విని నీ,యాజ్ఞప్తిచేతం దప । స్సను నిచ్చల్మలయాద్రి మధ్యగతుఁ డొ,చుం జేయుచున్నాఁడు త । స్మనిచే జ్ఞానము గల్గుఁ గీరునికి సం,పూర్ణంబుగా సత్యమిం । కను నీయిష్టము చొప్పునం జరుపు మీ,గౌరీపతీ నావుడున్॥ ౫౩ ॥ (క) సతి వాక్యము విని కరుణా । మతియై విశ్వప్రసిద్ధ, మధురానగరీ । పతిచంద్రునిఁ బోలినపా । ర్వతి వదనము గాంచి యిట్లు,వక్కాణించెన్॥ ౫౪ ॥ (క) గౌరీ నీవిప్పుడు న । త్కీరమహాకవికి లగ్గు,గీలుకొలుపఁగా। నారసి తొల్లింటి సమా।చార మెఱిఁగి తెలిపితివిడి, సత్యము సుమ్మీ॥ ౫౫ ॥ (క) ద్రావిడసూత్రజ్ఞుండును । హీనవలయుములో నగస్త్యుఁ,డేమినాశీ।కావున నుపదేశంబును। గావించుటయే తదీయ,కార్యంబరయన్ ॥ ౫౬॥ (గీ) అని గిరీశుండు నను మల,యస్థుఁదలఁచి । నంతనువిమానముక్కిభా,ర్యాయుతముగఁ । దత్సమీపగతుండఁ ద, త్క్షణమునైతి।

హరుని చింతాసమీరస,హాయమునను॥ ౫౭ ॥ (సీ) అపుడు కదం
బవ,నాంతరస్థేంద్రవిమానంబునందును,మీననేత్ర । తోఁగూడిశంభుఁ
డ,ద్భుతకాంతిమయము నత్యంతసుందరమును,నత్యనుపమంబు। నగుదే
హము ధరించి,యగపడుచుండఁగాఁ దనస మ్ముఖమ్మునఁ,దన్మరురంగ।
మంటపంబందున,మానితదేహులు నఖిలకారణభూతు, లై తనదుఁ॥
(గీ) పార్వతీసుందరేశదం,పతులఁ గాంచి। యెంతయును విస్మయం
పడి,యేమిసేయు । నదియు నెఱుఁగక భార్యతో,నపుడుకొంత।దడ
వు నిలుచుంటి నిశ్చల,త్వమును బోరసి॥ ౫౮ ॥ (వ) అంత వారిచ
రణసరోజంబుల కెరంగి బహువిధంబుల వినుతించి వధూవరులం గాం
చి యేము ముదంబుండ నత్తఱి నత్కరుండును స్నానంబుసేసి వెలివ
లువలం దాల్చి భూతి నలంది కొని నియమంబు మెయింబరమేశ్వరుని
దర్శింపం దోతెంచుడు వానికి నన్నుం గృపాకటాక్షంబున వీక్షించి
సూత్రంబు లుపదేశింపుమీ యని లోకంబులకును నాకును గురుండగు
హరుండాజ్ఞాపించె నేనుం దదాజ్ఞ శిరస్సున వహించి సూత్రంబులనో
లి నత్కరధీరున కుపదేశించితిఁ దదుపదేశక్రమం బాలకించి భగవం
తుండగు పార్వతీవల్లభుండు బహుశ్లాఘాక్తిపూర్వకంబుగాఁ బ్రబణ
తుని నన్నుమెచ్చుకొని యభీష్టంబు లొసంగె నంత॥ (క) మీనాక్షీదే
వి తనదా । మానసభవసంశయంబు,మాన్పకొనుటకై । తా నిట్ల
నె నీపద్రుమ।కాననమం దిరునితోడఁ,గరుణాన్వితయై॥ ౫౯ ॥(క) ఓ
నాథ యాత్మభక్తుం । డీనత్కరుండు గడఁగి యేహేతువునన్। వీనికి
నిప్పుడు సూత్రవి । తానం బెఱిఁగింప వైతో, దానిం జెపుమా॥౬౦॥
(క) అనవుడు దేవివచనము । విని సొంపగు లేఁత నగవు, వెలయు
మొగముతో । నను నిట్లు వేదవాక్కుల । కునగమ్యుండైన హరుఁ,డ
కుంఠితకరుణన్॥ ౬౧ ॥ (సీ) శుశ్రూషునకు మన,శ్శోభితాధ్రునకు

మాత్సర్యవిరహిత,మానసునికి । స్వాజ్ఞానుసారికి,నకళంకముగ విద్యఁ గలుపున గ్లొరునకుఁ, గాదు కలుప । నాకీరకవి మత్స, రాన్వితుఁ డౌటచే నేను పదేశింపఁ,బూననైతి । గురువు శిష్యునిఁ జాలఁ, బరికించివిద్యను దెలుపంగ వలె నని,పలుక నపుడు॥ (గీ) సర్వజనహర్ష కరమగు,శంభుతథ్య । వచన మాలించి సంప్రీతి,వడసి యూర।కుండెమీనాక్షి సుందరే,శుం॰డదృశ్యుఁ । డయ్యె నంతట నేను ద, దర్శనే సి॥ ౬౨ ॥ (వ) మలయాచలగతుండ నైతి నక్కీరుండు సూత్రజ్ఞానంబు వడసి ప్రీతచేతస్కుండై తొల్లింటి స్వోక్త కవిత్వంబు నీశ్వరోక్తకవిత్వంబుం బిలకించి స్వీయంబు మెచ్చక శైవంబుం గురించి హర్షించి నిర్దోషయు శబ్దార్థకోమలతరయునైన యీశ్వర రచితార్యను మగిడి మగిడి యాలోచించి నిజాజ్ఞానంబు దూఱి భక్తానుగ్రహతత్పరుఁడును లింగమూర్తిధరుండును బ్రసన్నుండు నగు శంకరునికిం బ్రణమిల్లి బద్ధాంజలిపుటుండై యిట్లు వినుతించె॥ (క) కరుణామూర్తి కదంబక । తరువనసదనా యుమేశ, చాటింపుము శం । కర నుత్కృతాపరాధో। ద్ధురజలనిధినుండి నన్ను,ధూర్జటి దేవా ॥ ౬౩॥ (క) నీవాక్యదూషకులకును । భావింపఁగఁ గలదు దోష, భారము పేర్మిన్ । బావనచరిత తదఘహా । శావృతుని న్నన్నుఁ బ్రోవు, మయ్యా కరుణన్॥ ౬౪ ॥ (క) జ్ఞానంబు లేమిఁ జేసిన । దానిమి గులనల్పమైన,తప్పుల నెపుడున్ । మానసమందును సద్గుణ।మానితు లుంచరది యెబ్రి,మా తలఁపంగన్॥ ౬౫ ॥ (క) జ్ఞానంబున నాచేసిన । దాని మిగులనె కుౕవైన,తప్పిదము గుణ । స్థానంబు కాని యట్టిద।వౌ నీవు క్షమించుటయుమ,హాద్భుతమవనిన్॥ ౬౬ ॥ (చ)అని వినుతించి శంభు నిటు,లాతఁడు సంఘుసుమంటపాంతర।మ్మునఁదనరారు పండితుల,మోసలకల్లనఁ జేరి కుంభసం । జనితుఁడు ప్రేమ

తోఁ దనకుఁ,జక్కఁగఁ దెల్పిన సూత్రరాజినె । ల్లను వివరించి తెల్పెఁ గపిలప్రముఖాఖిలసంఘకోటికిన్॥ ౧౭ ॥ (క) ఆనక్కీర కవీశ్వరు। చే నొక పరి చెప్పఁ బడ్డ, శ్రీసూత్రములన్ । ధీనిధికపిలాదులుతో । డ్తోను గ్రహించిరి తపస్వి,ధూర్జటులారా॥ ౧౮ ॥ (క) ఈక్కం టి మున్ను నాకు । న్వకార్ణించినను సూత్ర, వారము మహిలో। మిక్కిలిగ్రహించి రిటుజను । లెక్కవయిచ్చ మెయిఁ దక్క, వీంద్రుల వలనన్ ॥ ౧౯ ॥ (క) నేరంబు చేసినను న । త్కీరుని నాచేత జ్ఞాన, కీలితు నింగా । నారసి చేయించిన యా । ధూరిధర ధనుష్క నేను , బాగడి యెరఁగెదన్ ॥ ౨౦ ॥ (క) ఇది పురుషార్థచతుష్కముఁ । బొదలింపఁగ లావు గలుగు, ఘూతేశుని మేఁ । బది నాల్గవ లీల మహా । ముదమునఁ దెల్పితిని మీకు , మునివరులారా॥ ౨౧ ॥

—(*) ఏఁబదియైదవలీల. (*)—

(సీ) ఏలీలచే సుంద, రేశుండు సంఘుల కొండాపులకుఁగల్గు, నురుకలహము । మాన్చెనో దానిని , మౌనులార వినుండు వేర్వేఱ వ్యాఖ్యను , వెలయఁ జేయఁ । జాలెడుతత్సర్వసంఘులుసూత్రార్థ వేదు లౌచును, సూత్రవృత్తి సేసి । మద్గ్రంథ మెక్కువ, మద్గ్రంథ మెక్కువ యని వితర్కించి హా, లాస్యవిభుని॥ (గీ) వీతమత్సరుసర్వజ్ఞు, వేఁడి వీనిఁ । జూపనే గ్రంథము నతండు , సొంపుగలది ' యనెడినో దానిఁ గైకొనఁ, జనును మనకుఁ । గీడు మచ్చర మని సంత, గించి రపుడు॥ ౨౨ ॥ (వ) ఇట్లు నక్కీరాదిసర్వకవీశ్వరులు కృతనిశ్చయులై ప్రాతఃకాలంబున నిత్యోత్సవాంతమందు సకలేశ్వరుండైన సుందరేశ్వరుని సన్నిధి కరిగి సమస్తప్రబంధంబుల నెదుర నిడి కరుణాజలధీ కదంబవనావసథా కళ్యాణనిధికళానూర్ణ మావిన్నపం బవధరిం

తమా ద్రావిడసూత్రంబులకు వ్యాఖ్యలు వేర్వేఱ నేమొనర్చి మదీయవృ
త్తి రమ్యం బనియుఁ ద్వదీయంబు దోషసంయుతం బనియు నిట్లాగ్ర
హోరుల మందఱ మీసునం గలహించుచున్నార మేతత్ప్రబంధంబు
ల తారతమ్యంబు నిశ్చయింప స్వభావంబున సర్వజ్ఞుండ వగు నీవొ
క్కరుండవె నిపుణుండ వని ప్రార్థించిన సర్వలోకైక నాయకుం
డగు సుందరేశ్వరుండు సంఘస్థుల వచనంబు విని తద్దయుఁ బ్రసన్నుం
డై సర్వావయవరుద్రాక్షమాలికాంతహితశరీరంబును భస్మాంకితల
లాటభ్రాజితంబు నుష్ణీషవలయవిరాజితమౌళిమండల మండితంబును ని
ర్మలాంబరసంభూతకంచుకాంచితంబును నగు కవివేషంబుఁ దాల్చి స
ర్వావయవసుందరుండై సుందరేశ్వరుండు స్వాయంభువమహాలింగంబు
నుండి వెడలి చనుదెంచి సంఘస్థకవీశ్వరులతో గంభీరవాక్యంబున నిట్ల
ని వాక్రుచ్చె॥ (సీ) శ్లాఘనీయుండును, శంకరప్రియుఁడును ధనధా
న్యవంతుఁడు, తథ్యవాది । దానశీలుఁడు నతి, ధర్మిష్ఠుఁడును హ
రానిశభక్తిరతుఁడు న, జిగ్వరుఁడును । నగు వైశ్యుఁ డొక్కరుఁ,
డలరు నీపురిలోన నతనికిఁ దగు గుణ, వతియు నధిక । సౌందర్యసౌ
భాగ్య, సంపన్నయును గమలాక్షియుఁ దరుణవ, ఝోస్వ్రతయును ॥
(గీ) నయిన వెలఁదు కగల, దాదంపతులు పూని । తనయుకొఱకు
సంత, తంబుఁ దపము । సేయుచుండి రంతఁ జిరకాలమునకును। వా
రు సేయు తపము, గౌరవమున॥ ౭౩ ॥ (వ)కుమారాంశంబున సుకు
మారుండగు కుమారుండు శాపంబుకతంబున మూఁగవాఁడై జనించె॥(క)
ఆతని మీగ్రంథంబుల । నాతతగుణదోషవితతి, నడుగుఁడతండుం ।
జేతోగతి దేనిపయిం । బ్రీతి నిడునో దాని మీరు, పెద్దగఁ గనుఁడీ॥
౭౪ ॥ (గీ) అనుడు వారలు మూఁగవాఁ, డరయ నెట్లు । సెప్ప
నేర్చుఁ డండు నా విని, శివుఁడు సుంద । రేశ్వరుం డు। గజనకుండు .

ధృతకవీంద్ర । తనుఁడు తద్వాక్యము విని పల్కెఁ, దాను మరల॥ ౭౫॥
(శా) ఆవైశ్యాత్మజుఁ డీప్రబంధముల తె,న్నాలించి యేగ్రంథముం ।
దా విన్పుం బులకాంచితుండుఁ బ్రమదో, దస్ఫారనేత్రుండు గా । నై
వెల్గాందునో యాప్రబంధకమె ర, మ్యంబంచు మీరెంచి పొం। డీవా
క్యంబు నిజంబు మార్వలుకుచో, నీపై విరోధం బగుఁ॥ ౭౬ ॥ (క)
అని పలికి వారి ననుపుచుఁ । గను మొఱఁగె సహాశివుండు, కరుణా
మయుఁడం । తను సంఘస్థసకలస । జ్జనములు దేవుండె మనకొ ,
సంగను నెలవుగ॥ ౭౭ ॥ (సీ) అనుచు నట్లు దలంచి, యామూకు
రావించి మంటపమందుఁ గూ, ర్చుండఁ బెట్టి । వెలివేలువల నల, రు
లను గై చేసి పూజించి ప్రబంధము, ల్సేర్చి వినికి । సేయ నాతండు
తూష్ణీంభావమున నుండి భరణనత్కారక,విరచితమగు।నట్టి వానినివిను,
నపుడుహర్షాశ్రువుల్విడుచుచుఁ బులకిత , విగ్రహుండు॥ (గీ) నగు
చు సురతరుభంగి మో, దాబ్ధి మునిఁగె । సంఘికవు లంత విగతమ
త్సరత నాప్ర । బంధములఁ గొనివానినె, ప్రమద మొదవ । ద్రావి
డుల కెల్లఁ గఱపిరి, ప్రకటగతిగ॥ ౭౮ ॥ (గీ) కవివరాకృతి దాలి
చి, కవిపరస్ప । రోదితావలేపము నెవ్వఁ, డుడిపె వేగ । నట్టిసుం
దరదేవుఁ డిం, ద్వర్కవహ్ని । లోచనుఁడు మిమ్ము నెప్పుడుఁ, బ్రో
చుఁ గాత॥ ౭౯ ॥ (క) పంచత్వసాధ్వసము హరి । యించెడుపం
చాక్షరాత్ము, నేఁ డేనం । చెంచఁ బడు లీల నేవచి। యించితిమును
లార మీకు, నెంతయుఁ బేమిగ॥ ౮౦ ॥

—(*) ఏఁబది యాఱవలీల. (*)—

ఏలీలచే సుంద, రేశ్వరుం డుత్తరహాలాస్యగమనంబు, నఖిల
సంఘి । జనములతోడను , బొనరించెనో దానిఁ బలికెదఁ జంపక ,
షాండ్యుఁ డంత । శివుని సాయుజ్యంబు, నెందుఁడుఁ బాండ్యభూ

ధవుఁ డయ్యె నవుడు ప్ర, తాపసూర్యుఁ । డంతవంశధ్వజుఁ, డావల
రిపుమర్దనుఁడు చోళవంశాంత, కుఁడుఁ బిదపను॥ (గీ) జేరవంశాం
తకుఁడు నంతఁ, దెలఁగు పాండ్య । వంశనాథుండుఁ బిమ్మట,వంశశే
ఖర । మణియు నామీఁదఁ బాండ్యేశ , మహీపతియును । ధరణిఁ
బాలించి రోలి స, ద్ధర్మమతిని॥ ౮౧ ॥ (వ) తదనంతరంబు నలధ్వ
జుండును బిదప వంశభూషణుండు నావల సోమచూడామణియు నిట్లు
గ్రమంబుగ తేఁడు లవనిఁ బాలించి సోమ సుందరానుగ్రహంబుం బట్టి
యీశ్వర సాయుజ్యంబుం బొరసిరి॥ (గీ) భరణముఖకవు లొకనాఁ
డు, భక్తితోడ । మహితహేమాంబుజిని నఘ, మర్షణరతు। లయి
మునిఁగి వారు బ్రహ్మము, నందుఁగలసి । రవుడు తద్ధ్యానిరతులై,
యంత మీఁద॥ ౮౨ ॥ (క) తరఁగల నిల ముంచుచు సా । గరము
ను శాంతోర్మి యయ్యెఁ, గడచెను రాథం । తరమను కల్పము తద
నం । తర మొదవెను బాద్మ మోను, తాపసులారా॥ ౮౩ ॥ (వ)
అంత రుద్రసావర్ణిమనువు జనించుచుఁదతాౘ్కలమందుఁ బాండ్యవిష
యమందు నరవిందంబులుఁబోలె సరసకవీశ్వరు లుద్భవించియథాపూ
ర్వంబుగ సంఘఫలకంబుపైఁ జేర నప్పు డనవద్యవాణీఘంతుండు పాం
డ్యకులేశాభిధానుండు పాండ్యమండలంబున కొడయండైయుండె నత
నికి సంఘఫలకం బవకాశం బొసంగె॥ (సీ) లక్ష్యలక్షణవేత్త, లలిత
రసజ్ఞుఁడు సత్కవిపాండ్యదే, శప్రభుండు । రాజ్య మేలుచు నుండ,
రసభావగుణవిశేషజ్ఞుఁడు లక్ష్యల, క్షణవిదుండు । విరచితానేకబం,
ధురసుప్రబంధుండు సర్వజ్ఞుఁడును సుధీ, సత్తముండు । సర్వసమ్మతుఁ
డును, సత్యవాక్శుచియును సంతతశివభక్తి, సంయుతుండు॥ (గీ)
నైన మధ్యవనాధీశుఁ, డని యెదు కవి । యొకఁడు కవితాతిశయము
మైఁ, నుచితమిత్రుఁ । డయ్యెఁ గపిలునికంత నా, కప్పు డతఁడు।పాం

ద్యవిశ్వంభరేశ్వరు, పాలికరిగి॥ ౮౪ ॥ (క) పదముల నర్థంబు
ల సొం । పొదవిన గేయములఁ గొన్ని, యురువడిఁ బాడన్ । జదు
రున వానిని విని దన । మదియందు నసూయ పూని, మహీపతి యం
తన్॥ ౮౫ ॥ (ఉ) రోసముతోడ నాకవివ, రుం బరిభావ మొనర్ప
శిష్యుఁడా । దాసుమనస్కుఁ డేగి హరు, నంఘ్రియుగంబున కున్న
మస్కృతిం । జేసి యనేకవాక్యముల, చే వినుతించి మహేశ్వరుండు
దు । ధీసహితుండు తన్నవమ, తిం గను టంతయుఁ బూనెఁ జె
ప్పఁగన్॥ ౮౬ ॥ (శా) భక్తత్రాణపరాయణా త్రినయనా, భవ్య
స్వరూపా హరా । భక్తాపద్ధర బ్రహ్మనిష్ఠతనుసం, బంధాస్థిధారీ
గుణా । వ్యక్తా యవ్యయసుందరేశ్వర మృగాం, కార్ధోజ్జ్వలన్మౌళి
సం । యుక్తా యిప్పుడు నాదు విన్నపము వి, న్మో సర్వభూతేశ్వరా॥
౮౭ ॥ (మ) చనినేఁ బాండ్యనృపాలు సన్నిధి నుదం, చద్గేయముల్గొ
న్నిటిన్ । వినిపింపం గడు సొంపు గల్గినను మ, ద్విఖ్యాతగేయంబుల।
న్మనమం దెంచక ధిక్కరించి ననుఁ బో, వన్నా యంచు నిష్కారణం ।
బున వాక్రుచ్చె నరేశ్వరుం డిటులు శం, భూ భక్తదుఃఖాపహా॥ ౮౮ ॥
(శా) నీవథోత్కారముం ద్వదంగన పదా, నీకంబు నిక్కంబుగా ।
నీవే సర్వ మెఱుంగు దిట్యది మిను, న్నిందించె భూభర్త నీ । సే
వాసక్తులకైన యెల్లిదమునిం, జెందురె గదా శంకరా । యీవేళం
బూనరింప నెద్ది సనసో, యూవాపనిం జేయుమా॥ ౮౯॥ (వ) నాన్నడు
నాతియుతంబగు మధ్యవనేశ దీనవచనం బాకర్ణించి తాడితుండుం
బోలెం గనలి మీనాక్షితోడ యోజించి మధ్యారణ్యేశ్వరునికిం గపిలుని
కి నిజభక్తజనంబులకు నానందంబు వొడమం గులేశ్వరపాండ్యుపై న
మర్షంబు పూని మూలభూతంబును స్వాయంభువంబును నగు లింగ
సమష్టిలింగంబు నాత్మలింగంబు నంతర్హితంబు గావించి యత్యద్భు

తాత్త్వియశాయ మెయి స్వనిలయోత్తరంబున వెలయు వేగవతీదక్షిణ
తీరప్రదేశంబున సంకల్పమాత్రంబున నత్యంతకాంతప్రాసాదం బొకం
డు నిర్మించి యందు సదాశివుండు లింగమూర్తియై పొడసూపె ॥
(క) ఏకాకులమందు నేనియు । ముక్కంటిని బాయ నట్టి, ముఖ్యస్థ
లముం । గ్రక్కున సంఘులను విడిచి । మక్కువ నచ్చటకేఁ జని రు,
మాధవు నాజ్ఞ॥ ౯౦ ॥ (ఉ) వేకువ శంకరార్చకులు, వేగనుగో
వెలఁ జొచ్చి పీఠి న । స్తోకపులింగముం గనక , తొట్టిన భీతి నిదేమి
యంచు వా । రేకము గాను గూడి వసు, ఘేశునితోడను మూలలింగ
ను । శ్లోకునివార్త విన్నపము, సూటిగఁ జేసిన యంత మీఁదట॥
౯౧ ॥ (క) ఆయద్భుతంబు విని కుల । నాయకపాండ్యుండు భయ
స; నాథుఁడయి శో । కాయతమతిఁ దడవుండెను । వ్రాయఁబడిన
బొమ్మ వోలి, వరమనులారా ॥ ౯౨ ॥ (వ) అంతం గొంతవడికిఁ
దెలివొంది మనోగతంబున సుందరేశస్వామికి నాచే నెయ్యపరాధంబు
కృతం బయ్యెఁ గులశేఖరాది భూపాలుర కాలంబునం దేతాదృగ్దు
ష్కృతంబు లేదయ్యె నిరయంబుం బొరయుంచు నీనిష్ప్రీతి కారాపయ
శంబు నాచే నొనర్పం బడె శివద్రోహంబున కేని ప్రాయశ్చిత్తంబు
లేదయ్యెనే తద్దురితపరిహారార్థంబు మత్ప్రాణంబులం ద్యజింతునని
స్వాంతమందు నిశ్చయించుచుఁ గతిపయజనంబు లరుదెంచిని జాసుత్యా
గసమ్ముద్యుక్తుండగు కులశేఖరపాండ్యుని కిట్లనిరి॥ (సీ) మధురాపురీశ
యు, స్మద్వాక్కు విను వేగవతికి దక్షిణతీర, పరమునందు । నింతకు
మును. మా క, దృష్టమై యిప్పుడు స్వర్ణభూధరకూట, సన్నిభంబు।
ప్రాసాద మొకఁడు, గన్పడియె దర్శనమిచ్చుచుండెడి సుందరే, శుండు
నందు । సంఘస్థితులును న, చ్చటనె శివాశ్రితు లగుచు వసించుచు ,
పలుచువార॥ (గీ) లనుచు నద్భుతవాక్యంబు, విని యొడయఁడు । త

ద్దయాను జడసి జడిసి, యుద్ది ద్వేమి । యనుచు వగచి రయంబున, నంఘ్రిచారి । యగుచు నవ్వేగవతి దరి, కరిగి యుందు॥ ౯౩ ॥ (వ) నిజామాత్యులతోడ దేవాలయంబుఁ జొచ్చి కులదైవతంబగు సుందరేశ్వరమూలలింగంబు నవలోకించి యనన్యాదృశభక్తి మెయిం బ్రణమిల్లి కంచుకితగాత్రుండును సానందజలనేత్రుండునై కులశేఖర పాండ్యుం డిట్లని ప్రణుతించె॥— *

శిఖరిణీవృత్త శ్లోకములు.

మహానీపారణ్యాంతరకనకపద్మాకరతటీమహేంద్రానీతాష్టద్విపధృతవిమానాంతరగతం । మహాలీలాభూతప్రకటితవిశిష్టాత్మవిభవం మహాదేవంవందేమధురశఫరాక్షీసహచరం ॥ ౧ ॥ నమన్నాళీకాక్షాంబుజభవశునాసీరమకుటీవమన్మాణిక్యాంశుస్ఫురదరుణ పాదాబ్దయుగళం । అమందానందాబ్ధిం హరినయనపద్మార్చితపదం । (మహా) ॥ ౨ ॥ మహామాతంగాసృగ్వరవసన మద్రీంద్రతనయా మహాభాగ్యం మత్తాంధకకరటికంఠీరవవరం । మహాభోగీంద్రోద్యత్ఫణ మణిగణాలంకృతతనుం। (మహా) ॥౩॥ సమీరాహారేంద్రాంగదమఖిలలోకైకజననం । సమీరాహారాత్మప్రవణజనహృత్పద్మనిలయం। సమీనాక్షీవక్త్రాంబుజతరుణసూరం సుమనసం। (మహా) ॥ ౪ ॥ నతాఘౌఘారణ్యానల మనిలభుగ్భ్రాజవలయం । సుధాంశోరర్ధాంశం శిరసి దధతం జహ్నుతనయాం । వదాన్యానామాద్యం వరవిబుధవంద్యం వరగుణం। (మహా) ॥౫॥ మహాదుగ్ధాంభోధౌ మథనజవసంభూత మసితం । మహాకాళం కంఠే సకలభయభంగాయ దధతం మహాకారుణ్యాబ్ధిం మధుమథనదృగ్భూరచరణం। (మహా) ॥౬॥ దశాస్యాహంకారగ్రసనకులిశదంగుష్ఠనఖరం। నిశానాథశ్రీజిన్నిజవదనబింబం నిరవధిం । విశాలాక్షం విశ్వప్రభవభరణాపాయకరణం। (మహా) ॥౭॥

అనాకారం హారీకృతభుజగరాజం త్రిపురహరం । సనాథం శర్వాణ్యా
సరసీరుహపత్రాయతదృశం । దినారంభాదిత్యాయుతశతనిభానంద
వపుషం। (మహా) ॥౮॥ ఉమాపీనోత్తుంగస్తనతటలసత్కుంకుమరజ।
స్సమాహారాత్యంతారుణవిపులదోరంతరతలం । రమావాణీంద్రాణీ
రతివిరచితారాధనవిధిం॥ (మహా) ॥౯॥ ధరాపాథస్స్వాహాసహచ
రజగత్ప్రాణశశభృత్ । త్సురాధ్యాహర్నాథాధ్వరకర శరీరం భవము
హరం । సురాహారాస్వాదాధికమధురవాచం సుఖకరం । (మహా)
౧౦॥ ధరాపీఠం ధారాధరకలశ మాకాశవపుషం । ధరాభృద్ధోర్దం
డం తపనశశివైశ్వానరదృశం । విరాజన్నక్షత్రప్రసవ ముదరీభూత
జలధిం। (మహా) ॥౧౧॥ సుపర్ణాంకాంభోజాసనదృగతి దూరాం
ఘ్రిమకుటం । సుపర్ణాహారస్రక్సురవిటపిశాఖాయుతభుజం। అప
ర్ణాపాదాబ్జాహతిచలితచంద్రాశ్రితజటం । (మహా) ॥౧౨॥ మఖా
రాతిం మందస్మితమధురబింబాధరలస । న్ముఖాంభోజం ముగ్ధామృత
కిరణచూడామణిధరం । నఖాకృష్టేభత్వక్పరివృతశరీరం పశుపతిం।
(మహా) ॥౧౩॥ సహస్రాబ్జైకోనే నిజనయన ముద్ధృత్య యజతే। స
హస్రాఖ్యాపూర్త్యై సరసిజదృశే యేన కృపయా । సహస్రారం ద
త్తం తపననియుతాభం రథపదం। (మహా) ॥౧౪॥ రథావన్యామ్నా
యాశ్వ మజరథకారం రణపటుం । రథాంగాదిత్యేందుం రథపదధ
రాస్త్రం రథివరం । రథాధారే ష్వాసం రథధరగుణం రమ్యఫలదం।
(మహా) ॥౧౫॥ ధరాకర్షాగ్రాస్త్రప్రచరభుజకండూయనజలం । ధ
రాహారాద్వైధీకరణహృతలోకత్రయభయం । స్మరాకారాహారా
వృతవటులఫాలానలకణం । మహాదేవం వందే మధురశఫరాక్షీసహ
చరం॥ ౧౬ ॥ (వ) అని యిట్లు మీనాక్షీనాయకుని సుందరేశ్వరునిం

కులేశ్వరమహీపాలుండు స్తోత్రంబున సంతుష్టుం జేసె॥(క.) ఎవరీసుంద
రనాథ! స్తవమును భక్తిని బఠించెదరో వారలు తా। మవిరళసంపద్యు
తులయి। శివునిభజించెదరు తుదను, శ్రీకంఠుకృపన్॥ ౯౪॥ (క) తరువాత
న్రక్తసంస్తుతి । నిరతుం డీశానుఁ డెదుర, నిలిచిన భూమీ। శ్వరుతో న
శరీరవచో। గరిమను వచియించెఁ బ్రేమ, గడలుకొనంగన్॥ ౯౫॥(క)
జననాయక పాండ్యాహ్వయ । జనతేశ్వర లబ్ధవర్ణ, చక్కఁ జెలి
పెద । న్వీను మేతద్ధాలాస్య । మ్మనియెడి క్షేత్రంబు మహిమ, మ
వధానమునన్ ॥ ౯౬ ॥ (వ) కలుషతూలమహానలంబు మదీయహా
లాస్యక్షేత్రం బస్మల్లింగంబు చుట్టు యోజనత్రయమాత్రంబై యుం
డునది పవిత్రస్థానంబులలోఁ బవిత్రంబు పరాత్పరంబు జీవన్ముక్తిపురం
బనియుఁ ద్రిలోకంబులం బ్రఖ్యాతిం బొందెనిహ్వాయంభువమ్ములుమా
నవాకర్షకంబులు ననంతంబులు మహాలింగంబులు కలవు వానిలోఁ జ
తుష్షష్టిలింగంబు లతిశ్రేష్ఠంబులందష్టలింగంబులుత్తమంబులువానిలో మ
త్స్వయంభూతలింగం బుత్తమోత్తమంబు దిక్పాలస్థాపితం బయ్యె న
గ్నిదిశను బాదయోజన మాత్రదూరమందు దురితహరం బగ్నీశ్వరం
బు యామ్యంబునఁ జతుష్క్రోశ దూరమందు నిర్ఋతీశంబును క్రోశ
మాత్రమందు వరుణేశ్వరంబును వాయవ్యంబున ద్విక్రోశ దూరమం
దు వాయ్వీశ్వరంబును వేగవతీదక్షిణ తీరంబునఁ బాప సంహార
కంబు కుబేరేశ్వరంబు ప్రతిష్ఠితం బయ్యె నదియె మత్ప్రియంబు త
దుత్తరతటంబునఁ ద్రిక్రోశదూరమందు దర్శనమాత్ర నపవర్గం బొ
సంగెడు మహాలింగంబు మత్సఖుండగు కుబేరునిచే నత్యంతభక్తిం బ్ర
తిష్ఠితం బయ్యె మల్లింగప్రమాణంబున నదియు స్థాపితంబు చిరకాల
ప్రతిష్ఠితంబు గానఁ జిరంతనంబు దొల్లి మన్వంతరంబునం బ్రాసాదం
బుతోడ నదృశ్యంబయ్యె నిత్తఱిని సప్రాసాదంబుగా మల్లింగంబు నా

యిచ్చమెయి నావిర్భవించె నేతత్స్థలంబును మహాపుణ్యదాయకంబు
నఘౌఘనాశకంబు గావున నిందే నిప్పుడుదర్శనం బిచ్చు వాఁడనై యీ
మదీయసోమసుందరలింగోత్తరంబగు నేతదుత్తమస్థలం బవనిలో ను
త్తరహాలాస్యం బని ప్రసిద్ధం బయ్యె వేగవతీనదీజలంబుల మజ్జనం బా
డి తద్దక్షిణతటస్థితంబగు నుత్తరహాలాస్యనాథాహ్వయలింగంబు గ
నుఁగొని తన్మాత్రంబున భూతపాతకులై మర్త్యులు నమర్త్యు లౌ
దు రేతత్స్థానంబు నాకుఁ దద్దయు రమ్యంబ యవ్వఁగడఁబవనాంతస్థ
లంబున విశ్వకర్మనిర్మితంబును బురందరవిమానంబును ద్యజించి చ
నిన వాఁడఁ గాను జగదాదియందు స్వయంభూతంబయి పాతాళా
ధఃప్రవేశితంబగు మదీయలింగంబు విష్టపనాశమందును సేగిం బొంద
దు సత్యంబు సత్యంబు భూతభవిష్యద్వర్తమానంబులను కాలత్రయ
మందును బొలయని సర్వగతమదీయలింగంబు దేశకాలములకు మొద
లఁ బ్రాదుర్భవించె నిపు డది మన్మాయచే సదృశ్యం బయ్యెఁ గ్రమ్మఱ
నది కనంబడెడి నీవు నాకేయపరాధంబుఁ జేసిన వాఁడవు కావు శబ్దా
ర్థహృద్యంబైనమద్భక్తమధ్యారణ్యేశకావ్యంబును నిరాకరణంబుగఁ
గుపితుఁడవయి ధిక్కరించితివి తదవమానముం జేసి యింత కారియం
బు పొసంగె ॥ (చ) అనుడుఁ గులేశపాండ్యపతి, యాశివవాక్యము
నాలకించి నె । మ్మనమున భీతి దోఁపఁగను, మైపడఁక న్వివిధ స్త
వంబుల । న్వినుతి యొనర్చి మ్రొక్కిలిడి, విన్నపముం బొనరించె
సత్కృపా । ఘనజలరాశియైన కల, కంతుని తోడను నమ్రకాయుఁ
డై ॥ ౯౮ ॥ (శా) మీనాక్షీరమణా మహేశ గిరిశా, మృత్యుంజ
యా శంకరా । నేనజ్ఞానముచేనొనర్చితిప్పుడీ, నేరంబు సైరించి
నా । పై నిండారు దయారసంబు మదిలో, భాసిల్లఁగాఁ దొంటి
చం । దానం బూపుము నాకు క్రేళ్లడిని ని, త్యంబైన నీలింగముఁ ॥

౯౮॥ (వ) అని యివ్విధంబున ॥ (గీ) భక్తగణసిద్ధిఁ బెంపొందెను, బ్రజలహి
తము।పొంటెఁబ్రార్థింపఁబడి భక్తపోషకుండు।శివుఁడు నీశానుఁడను
పేళ్లఁ, జెలఁగు వాఁడు।పలికె నిబ్భంగి నశరీర, వాణి యగుచు॥ ౯౯॥
(క) సుముఖుండ నైతి నో భూ । రమణా యిఁక నరిగినీవు ; రమ్య
మహాలిం । గమును యథాపూర్వముగా । విమలమతిం గొల్చుచుం
డు, విడువక యెపుడున్॥ ౧౦౦ ॥ (వ) అని వక్కాణించి మున్నం
టి దేవర మున్ను నిజసుందరేశ్వరలింగం బంతర్హితం బయ్యెం బ్ర
త్యక్షంబయి యుండెడి కుబేరేశ్వరలింగంబుం బరిత్యజించి యాత్మలిం
గంబునం దొంటి వలె దర్శనం బిచ్చుచుండె॥ (సీ) అంత తేఁడును
మధ్య, కాంతారనాథుని సఖికవులతోడ, సరగఁజేతి । నిజగృ
హంబున నాత, ని న్వారి నర్చించి వస్త్రభూషణముల, వాహన
ముల । స్త్రీరత్నములను సు, క్షేత్రంబుల నశేష హేమంబుల నొసం
గి, యెల్ల కవుల । వేఁడె నిట్టులు నర, విభుఁడు మధ్యారణ్యనాథా
ఖ్యకవికి న, జ్ఞానము మెయి ॥ (గీ) నేనొనర్చిన నేరము, లెల్ల మీ
రు । సదయహృదయులు మన్నింపఁ, జను నను చిల । పయిని సా
ష్టాంగ మెఱఁగిత్త, ఖండితశుభ । వాక్యముల నందఁ గాఁ గోరి,
వారితోడ ॥ ౧౦౧ ॥ (గీ) చేరి హాలాస్యపతిని ద, ర్శించి పొగడి।
మున్ను వలె నాకపీంద్రుల, కెన్నఁ దగఁడు । నన్యవస్తువుల నొసంగి,
యుపుడు మ్రొక్కి । వార లందఱు పాండ్యభూ,పతికి ననిరి॥ ౧౦౨॥
(శా) మాకో పాగ్నిశమించెఁ ద్వద్రుచిరవా, క్పాలాసుధం బార్థి
వా।నీకుం గల్గుత నెల్ల సంపదలు స,న్నీ పాటవీశుండు తా।నీకామ్యంబుల
నెల్లఁ దీర్చుతఁ దుద, న్నిక్కంబు గాఁ గల్గెడిన్ ।శ్రీకంఠప్రభుసత్కృ
పారసముచేఁ, జెల్వొందు సాయుజ్యమున్॥౧౦౩॥(వ) అని యిట్టియభీష్ట
ప్రదంబులగు వారల యాశీర్వచనంబు లంది తదనుగ్రహంబుం జేసి

యరిమర్దననామకుమారుం బడసి మధ్యార్జునేశ్వరునితోడసంఘస్థితక
వులతోడం గూడి పెద్దకాలంబు,సుఖంబుండె ॥ (క) వేగవతీదక్షిణత
ట । భాగం బిది మొదలు పిలువఁ, బడియెడి నిల నీ। లాగు త్తరహా
లాస్యము । నా గురుతరమహిమబ్రాహ్మ, ణప్రఘులారా॥౧౦౪॥(మ)
హరుఁ డాత్మం గృపఁ బూని యేచెయిది మ , ధ్యార్జునాథార్థు
మై । సరగం జేసెనొ దాని విన్నతఁడుని , చ్ఛ న్వ్రిసియుం బల్కి
న । పురుషుండుం దనయాదియుక్తుఁడయి భూ,భోగంబులం జెంది
యీ । శ్వరసామీప్యముఁ జెందె దమేయి విసా , శంబందుకాలం
బునకు॥ ౧౦౫॥ (క) వదలక సమస్తసంపద । లొదవించుచు నం
గలార్పు , లూడ్చెడు సంత్తి । న్మృదు నుతికె క్కిన శివునేం। బది
యాఱవ లీల తెల్పఁ, బడియెను నాచేత॥ ౧౦౬

—(*) ఏఁబదియేడవలీల. (*)—

(సీ) ఏలీలచే సుంద, రేశుండు జాలరివారి కన్నియను వి,వాహ
మయ్యె । నెఱిఁగింతు దాని ను, మేశుని హాలాస్యవిభుఁ గొల్చి మీ
నాక్షి, వేడ్కతోడ । వేదశిరోజాత , విజ్ఞాన మెఱుఁగంగఁ గోరిన
దానిని , గూర్చితెల్పు । తఱిఁ బరాకొనరింప , దానీశ్వరింగని
వేదార్థవివరణ , వేళనీవు॥ (గీ) తనయలాలనలీలమై , విన వయి
తివి । గర్వసం భరితాత్మవు , గాన నల్పు । జాతిని జనింపుమను
చు ని, హేతుకముగ । నిచ్చె శాపంబు నాకతలఁ , పెదనిడికొ
ని ॥ ౧౦౭ (వ) ఇట్లు భక్తిశాలి యగు సుధర్ముండను నొక
జాలరిం బ్రోవ సమకట్టగట్టువిల్తుఁడు కొండొకవ్యాజంబున సతిని శ
పియించుడుఁ గ్రుద్ధుండై లంబోదరుండు సమస్తసచ్ఛాస్త్రపుస్తకంబు
ల హస్తంబున నెత్తి వడిం గడలిం బడవైవ మహాదేవుండ మషయీయు
క్తుం డగుడు మహాసేనుండు సమాగతుండై నిష్కారణంబుగాఁ దల్లి

శపించుటఁ జూచి తద్దయుం గోపంబు పూని వేదార్థం బాకర్ణం
చెడు నఖిలశరీరుల కనవధానత యించుక గల్గుట ధ్రువంబు జననిని
వృథా శపియించితి వని పలికి యీశ్వరహస్తగతపుస్తకంబు పెఱికి
పాఱవైవ నతని వీక్షించి మృత్యుంజయుండు రోషాకులితహృదయుం
డై మూఁగవు గమ్మని కుమారుని శపియించి తత్సమయంబున డగ్గఱిన
నందిం దిలకించి నిజలీలాపూరణార్థంబు కడలిలోన మీనంబవు కమ్ము
ని శపియించె నంత మధురాపురవాసియు రుద్రశర్మాహ్వయుండు
నగు నొక వైశ్యవరునికిఁ గుమారులడు కుమారుండై యుద్భవించె మ
హానందియు ఝషంబై సేతుప్రాంతమందు సింధువం దన్యత్క్షుద్రమ
త్స్యంబుల మెసవుచు మున్ను వినాయకవికీర్ణపుస్తకంబుల మ్రింగి శా
పమోచనంబు పొందె ముక్కంటిని ధ్యానించుచు నందుఁ గ్రుమ్మఱు
చుండె॥ (గీ) భవుని భక్తుఁడు భాగ్యసం, భరితుఁడు నిజ । ధర్మ
నిరతుఁడు సాగర , తటనివాసి । యైన యొక జాలరికినిమీ, నాక్షి
పుత్రి । గా జనించెను దాని జాం, గంబుతోడ॥ ౧౦౮ ॥ (చ) జ
లనిధిలోన మీలకయి, జాలరి జాలము వ్రేసి నంత నే । వలమురి మీల
తో నొకఁడు , వానికిఁ జిక్కిన దానిఁ గాంచి యా । లలితుఁడు
హస్తనీరజత , లంబునఁ గైకొని సంతసిల్లుడున్ । జెలువపు కన్య
యయ్యె నది, చిత్రము దోఁపఁగఁ దత్క్షణంబునన్॥ ౧౦౯ ॥ (సీ) ఆ
కన్నియం దెచ్చి , యాతఁడు తనపత్నికీయఁగాఁ గైకొని, యెడఁద
లోన।నంబ నాపైనఁగృ,పంబూని సుతహీనమైన నాకును గన్యఁ,దా
నొసంగె।ధన్యనైతి నఁటంచుఁ,దలఁచి ముదంబునఁ గౌఁగిలించుకొని యా,
కన్నెఁ బులకి।తాంగియై యామె ని,త్యమ్ముఁ గూఁతునకు గోక్షీరం
బు వోసి పెం, చి కొనుచుండెఁ॥ (గీ) దల్లి దండ్రులు లాలింప, ధా
మమందుఁ । గన్నె పది దివసములకుఁ, గలితరూప । యౌవనగ న

ర్వ్యోఁ బురజను, లంద ఱా మెఁ । గాంచి విస్మితులయి నుతి,యించి
రపుడు॥ ౧౧౦ ॥ (ఉత్సాహ) తరుణిఁ బాసి నిలువ లేమి, దాశవే
షధారియై । హరుఁడు వేగ వచ్చి తనదు, నాత్మజాతరూపసం। భ
రితయువతి నెవని కీర్తుఁ, బ్రచురగతి నఁటంచు లో । నరయు ధీవరు
ని గృహంబు, నందు నిల్చి యిట్లనెన్॥ ౧౧౧ ॥ (శా) ఓకైవర్తక
మనోజ్ఞరూపగుణసం , యుక్తం ద్వదీయాత్మజ । న్నాకిమ్మా కడు
వేడ్కఁ నీయదగు క, న్యం బెండ్లి యై యొప్పెదన్ । నాకోర్కెన్ ఘ
టియింపు న్నా నతఁ డుమా, నాథు న్ల సద్గాత్రుని న్ । రాకాచంద్ర
ని భాస్యునిం గని మహా, రాగంబుతో నిట్లనున్॥ ౧౧౨ ॥ (గీ) ఈ
వెవఁడ వేస్థలము నుండి, యేగుదెంచి । తేమి నీసత్తి యన సుంద, రే
శ్వరుండు । క్రమముగాఁ బ్రశ్నముల కుత్త, రంబుగాఁగఁ । బలికె
నెల నవ్వు వెన్నెల, కలియఁ జూప॥ ౧౧౩ ॥ జాలరిచౌర చియుతా
దురి । తాళిహారంబైన మధుర, యనియెడు ప్రోలన్। లీల న్వసించు
వాఁడను । వైళంబున నచటినుండి, వచ్చిన వాఁడన్॥ ౧౧౪ ॥ (క)
ఘనజలచరములఁ బట్టు । నొ్మానసి జగంబును సృజింప, ముగియింపం
గా । ననుపమ మైన మహాశక్తి నెసంగిన వాఁడ మత్స్య, దృశుఁ డై
వ్వఁడిలన్॥ ౧౧౫ ॥ (క) న్మృతిరహితుఁడను శివుఁడ నీ । సుత క
హాఁకృతి గలాఁడ, శుభములయిన నీ । సుతగుణరూపములనువిని ।
వెతకుచు వచ్చితిని నీదు, వేశ్మంబునకున్॥ ౧౧౬ ॥ (క) అని పలికె
డు భగవంతునిఁ । గని సౌందర్యనిధి యటంచుఁ, గన్య నతని కీ । మన
మ్మునఁ దలఁచి యతండి । ట్లనియెను శంకరునితో మ, హాద్విజులా
రా॥ ౧౧౭ ॥ (వ) భవదీయవాక్యం బవిశ్వసనీయంబు మాకుం ద
త్సామర్థ్యంబుఁ జూపుమా యనపుడు వల్లె యని మధురానిలయుండ
గు కుహనాధీవర నాయకుండు మహామాయామయంబును గుణత్రయవి

చిత్రంబును నిజగణస్కంధ ధృతంబును నగు జాలంబుం దాఁ జేకొని
యోకైవర్తా భవదీయులగు పితృపితామహులు గూడను మన్మహా
జాలంబుం జేపట్టం జాలరు దీనిని వేయుటకే నొకండ బలియుండ మ
హామత్స్యంబులు పెక్కు లెచ్చోట నుండెనేని జెప్పు మిప్పుడ జలధి మ
ధ్యస్థితంబుల నేనిం బలిమి మెయిందెత్తు నయ్యావి యేతన్మహా జాలం
బునకుం జాలవు నావుడు జలధిమధ్యంబున నుండి ఝషంబులలోఁ బ
ర్వతాకారాభీకరం బొకండు పుస్తకంబులం గబళించి శైలంబులదం
భోళిసన్నిభ దంష్ట్రాళిచేఁ జూర్ణంబు చేసి సాగరచర్మంబులగు నావ
లం బగల్చుచు వాయువేగసమన్వితంబై మదోద్ధృతిని సంచరించెడిని
దానిం బట్టితి వేని యస్మదీయకన్యకను నీకిత్తు సత్యంబ యని యతనితోఁ
గూడ నందఱు జాలికులు వచించుడు ॥ (క) మూఁపున వాగుర నిడు
కొని । రోపిక మెయి దాశవేషుఁ, డురుమహిముఁడు తాఁ । బ్రా
పించె నిమేషమున న । కూపారతటంబు జాల, కులములతోడన్ ॥
౧౧౮ ॥ (క) సేతుసమీపంబున భం । గాతతజలరాశి నడుమ, న
తివేగగతిం । బోతరమునఁ దిరిగెడి నా । నీతోయచరంబ యనుచు,
నెల్లరు చూపన్॥ ౧౧౯ ॥ (సీ) జాలికేశుఁడు వల, జలధిలోపల
వైవ దానిలోఁ జిక్కెన, మీనవరము । దెచ్చి గట్టున వేసి, తిలకించుఁ
డితని శాపహేతువున మ,త్స్యముగ నయ్యె । నని కేలఁ దడవిక్రు, పా
విష్టదృష్టిని శంభుండు చూచిన, ఝషతనువును । వదలి నందీశుఁడు,
స్వరుచిరరూపంబు ధరియించి హరుని ప, దంబులకును॥ (గీ) మ్రొ
క్కి యంజలి ఘటియించి, పెక్కుగతులఁ । బొగడె నత్తఱిఁ దద్ధ్వస్త,
వుం గుశలతఁ । గాంచి యాధీవరుఁడు నిజ, కన్య నితని । కీయఁద
గు నని తా నిశ్చ, యించి పిదప॥ ౧౨౦ ॥ (వ) అలంకృతంబగు త
న గేహంబునకుం దోడ్కొని చని భార్యాసంయుక్తుండై కైవర్తుఁడు

డు శుభమంటపంబున విద్యుక్తభంగిని కల్యాణరూపిణిం గన్య నొసం
గ శంకరుండు దక్షకన్యం బెండ్లియై స్వగణంబులచే విమానంబుం దె
చ్చించి ధీవరుని సుందరీయుతంబుగ నారోహింపం జేసి సర్వాలం
కారమండితసారూప్య మొసంగి ప్రాప్తకైలాసుం జేసి యంత నెల్లరు
విలోకించుచుండ స్వగణంబులు సేవించుచుండఁ దద్గౌరీసమేతుండై వృ
షభారూఢంబగు విమానంబు నధిష్ఠించి పంచమహావాద్యంబులతోడ ను
త్తరహాలాస్యస్థానంబునకుం జనుదెంచె॥ (క) పుస్తకముల నందీశుఁ
డు । హస్తమ్ముగళ్ళఁ బట్టి వేడ్క, నప్పుడు లోక । ప్రస్తుతచరితుం
డైన స । మస్తగుణాధారు వెంట, నాతఁడు వచ్చెన్॥ ౧౨౧॥ (క)
ఇది మాయయొ స్వప్నంబో । మది కబ్బుర మయ్యెఁ జూడ, మనక
నియచ్చో । నుపితాద్భుతులయి పొగడుచుఁ । గదలిరి నిజగృహము
లకును, గలజనులెల్లన్॥ ౧౨౨.॥ (క) ఆవల వేదార్థము వినఁ ।
గా వాంఛ జనింప దేవి, కటకటఁ సుహా । దేవుని దివ్యవపుర్ధర ।
నై వేఁడిన నచటఁ దెలిపె, నామె కఖిలమున్॥ ౧౨౩ ॥ (సీ) భ
క్తులు యోగులు, భవు నొద్దఁజేరి జ్ఞానోపదేశంబు మా,కో బుధవర।
సేయుమా యనవుడు, శివకును వారి కామ్యార్థములనుస, మ
స్తకళలు । నెఱిఁగించి వారికి, నిచ్చెను సాయుజ్యరూపమోక్షమ్ము
ను, రూఢిగాను । సతికై తవమునను, శంభుఁ డిట్లొనరించి కతిపయ
దినములు, గడపి యచట॥ (గీ) గౌరితోడఁ గూడి,కడువేడ్కతో సుం
ద । రేశ్వరుండు మఱుడ, నేగుదెంచె । నాత్మనిలయమైన, హాలాస్య
మునకును । జూపఱు దిలకించి, చోద్యమంద॥ ౧౨౪ ॥ (క) భవజని
తదుఃఖ నివహాము । నవియించుచుఁ గోర్కులిచ్చు,నట్టిదయుస్రశీ। శి
వశేవుని యేఁబది యే। డవలీల వచించితిని జటాఘరులారా॥ (వ) అని

కలశజుండు వలికిన వసిష్ఠాదిమునులు తదనంతరమహేశ్వరలీల నెఱిం
గింపు మనుటయు॥ (శా) వేధోజన్మనిధాననాభికమలా, విశ్వేశ్వరా కల్ప
ధోధిధ్వంసితసర్వలోకచయసం, యుక్తోదరా ప్రోల్లస । ద్బోధా
నందమయా వినాశరహితా, ఘూర్ణప్రపంచైకసా । శ్రీ శౌర్యాదిస
మగ్రషడ్గుణయుతా, క్షీరాబ్ధిశయ్యాగృహా॥ ౧౨౬ ॥ (క) చరణా
బ్జజాతగంగా । సరిదపహృతసకలలోక, జనకృతదురితా । నిరుప
మనీతిస్ఫురితా । పరమమునిప్రకరవినుత, పావనచరితా॥ ౧౨౭ ॥
(పాదపవృత్తము) వేదశిరోపరి, వీధివిహారీ । యాదిమమోహస,
మావృతిహారీ । మోదితసాధుము, ముక్షుసమూహా । సూదితదా
నవ, సూకరదేహా॥ ౧౨౮ ॥

(గద్యము)

ఇది శ్రీ రాధాకృష్ణకృపాకటాక్షప్రాప్తకవితాప్రమేయ
శ్రీ రాజగోపాలకృష్ణయాచేంద్ర మహారాజాజ్ఞావిధేయ తి
రుమలసెట్టి సుబ్బన్నదాసపౌత్ర శ్రీరాదన్న దాసపుత్ర సు
గుణావాస జగన్నాథదాస ప్రణీతంబైన శ్రీహాలాస్యమా
హాత్మ్యంబను మహాప్రబంధంబునందు సుందరేశ్వరుండు వం
శచూడామణి తాత్పర్యానుగుణ శ్లోకంబు లిఖించి యొక
బ్రాహ్మణునికి నొసంగి యతనికి ధనంబిప్పించుటయు స
త్కీరునికి సూత్రోపదేశంబు సేయించుటయు సంఘకవుల

లో న్నాంఛాతులకుఁ బొడమిన క్షహంబు మాన్పుటయు
సుందరేశ్వరుం డుత్తరహాలాస్యంబున కరుగు
టయు జాలరి కన్నియం బరిణయం
బగుటయు ననుకథలంగల
షష్ఠాశ్వాసము
సంపూర్ణము.

శ్రీకృష్ణార్పణమస్తు.

శ్రీరస్తు

హాలాస్య మాహాత్మ్యము

సప్తమాశ్వాసము.

(క) శ్రీజయలక్ష్మీసతత । భ్రాజితసమరప్రదేశ, పరిపూర్ణ
యశా । రాజకులజాతభూషణ । రాజీవదళాయతాక్ష, రాధా
కృష్ణా॥ (వ) అవధరింపుము వసిష్ఠాదిమునీశ్వరులకుఁ గుంభసంభవుం
డిట్లనియె నట్లు॥ (సీ) ఏలీలచే సుంద, రేశుండు కారుణ్యహృదయుం
డు వాతపు, రేశ్వరునికి । జ్ఞానదీక్ష నొసంగ, దానిఁ సేవి నిపింతువా
తపురంబున, వఱలు నొక్క । భూదేవవరునికిఁ, బుత్రుఁడు వాతపురే
శ్వరుం డను నతఁ, డెసఁగుచుండె । నామ్నాయముల నేర్చి, యర్థం
బుల నెఱింగి సకలశాస్త్రపురాణ, సార మెఱిఁగి॥ (గీ) యంగముల
నాఱిటిని మఱి, యఱువదియును । నాల్గు విద్యల నేర్చె నా, నావిష
యజ । భాషలను లిపుల నెఱింగి, ప్రజ్ఞమీఱ । నతినిపుణుఁ డయ్యె
నన్నింటి, యందు నతఁడు॥ ౨ ॥ (క) షోడశవర్షవయస్కత।తో
డ నడరి సర్వకార్య, ధుర్యుఁడునయి యా । బాడబసుతు నరిమర్దన।
రా డుత్తముఁ డాత్మమంత్రి, రహిఁ జేసికొనెన్ ॥ ౩ ॥ (గీ) మంత్ర
నిపుణత నాతఁడు, మంత్రివర్యుఁ । డయి నృపాలునిచే గజ, హ
యభటాది । కారిగ నియుక్తుఁడయి ఘన, కార్యధూర్వ । హత్వ
మున మించె నెల్లవా, రలరుచుండ। ౪ ॥ (క) ద్వీపాంతరాగత
ముల ని । రూపించుచు వస్తువులను, రూఢిగఁ బ్రీతిన్ । భూపాలు
నికిం గూర్చుచు । నాపండితుఁ డుండె నిట్టు, లశ్రాంతంబున్॥ ౫ ॥
(మ) ధనము క్షేత్రములు స్వరాంబరసుర, త్నప్రోతభూషాచయం।
బును నిప్పించి నిరంతరం బతనికి, నామోదంబు గావించి యా । మను

జేతుం డరిమర్దనాహ్వయుడుత, న్మంత్రీంద్రసంయుక్తుండై । ఘన
సౌఖ్యంబులఁ బొందుచుండెను నిజా, గారంబున న్నిచ్చలున్॥ ౬ ॥
(క) శ్రీమద్వాతపురేశ్వర । నామకుఁడు సమర్థుండై యు, నారత
మును భూ । ర్యామలమార్గచరణము। నేమఱకయుఁ బాపభీతి, నె
నయుచు నడిచెన్॥ ౭ ॥ (ఉ) వాతపురీశ్వరుండు తన, వారిని బా
ఱుల నొండ్ల నెల్లరన్ । భూతగణేశభక్తి గల, పుణ్యజనంబులఁ
బూర్ణకాములన్ । బ్రీతులఁ జేసి భోజనము, పెట్టుచుఁ బ్రత్యహ
ము న్లసజ్జగ । త్త్రాతకు సుందరేశునికిఁ, దప్పక యిచ్చుచు నుండెఁ
గాన్కలన్॥ ౮ ॥ (క) కతిపయవర్షము లేత । ద్గతి గడచిన పి
దప నతని, దత్త్వమునన్ । మితిమీఱఁ గూడె ధరణీ । పతికి ధన
కదంబకములు, బ్రాహ్మణులారా॥ ౯ ॥ (క) కొన్ని దినము లీతె
న్ననఁ । జన్న పిదపఁ గొంద ఱశ్వ, సాదులు త్క్ష్మాభృ । త్సన్నిధి
కిఁ బోయి యిట్లని।విన్నప మొనరించి రపుడు,వినయముతోడన్॥ ౧౦॥
(గీ) కొన్ని వ్యాధులు హయముల, నన్నిఁగొనియెఁ । గొన్ని జ్వర
తప్తములు మఱి, కొన్ని డీల్పు । పడినవై యున్న వవనీశ, పుడమి
నరసి । క్రొత్తమావుల వేగఁబ, కొనఁగ వలయు॥ ౧౧ ॥ (క) ప
రరాష్ట్రము గొనుటకు భూ । వరులకుఁ దగు సాధనములు, వాజు
లె కానన్ । బరికించి వాని ద్వీపాం।తరమున నుండి యిఁకఁ దేరఁ,
దగు జతనమునన్ ॥ ౧౨ ॥ (వ) అనవుడుఁ దద్వాక్యం బాకర్ణిం
చి భూనాయకుండు తన మంత్రియగు వాతపురేశ్వరుని రావించి యి
ట్లనియె॥ (సీ) వాతపురీశ్వరా, హ్వాయ మంత్రి నీవు నా నేత్రము గా
వున, నిక్కముగను । నీచేత నిరతంబు, నేరాజకృత్యంబు లెల్ల వీ
క్షించుచు, నేలువాఁడ.। హయములు సమసిన, వని సాదులు వచిం
చుచున్న వారలు నీవు, మిన్న కరిగి । యస్మద్ధనాగార, మందుఁ గా

వలసిన ధనము చేకొని హయ తతులు విలువ॥ (గీ) దేశమున కేగి శాస్త్రచో, దితసులక్ష । ణాంచితహయంబులను గొను, మయ్య నాకు । నీవె పనులందు విశ్వస, నీయుఁడ వటు । గాన నొనరింపుము మదీయ, కార్య మిపుడు॥ ౧౩ ॥ (గీ) అనుడు నృపవాక్యయాలించి, యాయమాత్యుఁ । డపుడు కోశాధికారిస, మన్వితుఁడయి । బండరువు చొచ్చి యచ్చట, నుండు ధనము । సర్వమును లెక్క వ్రాయించి, సంగ్రహించి॥ ౧౪ ॥ (వ) తదనంతరంబ బహుధనసంచయంబులం గాంచి శివధర్మార్థసంగ్రహంబున కీయది యెసమయంబని వగచి మది ముద మందుచు నాయర్థంబులం బెట్టియల నించి ముద్రించి నిజాలయం బందుంచి రక్షకులను నుండ నియోగించి హేమపద్మినిఁ గృతస్నానుండై నిత్యకర్మంబులు నిర్వర్తించి భస్మరుద్రాక్షమాలికాధరుండై తత్తటస్థిత గజాననషడాననుల గంధాదికంబులం బూజించి నారికేళాదినైవేద్యంబుల సంతుష్టులం జేసి వాంఛితార్థంబులఁ బ్రార్థించి పిదప భక్తానుగ్రహతత్పరయగు మీనాక్షికిం బ్రణమిల్లి ప్రణుతించి తన మనంబున నున్నది విన్నవించి యీయర్థంబులచే ధర్మంబ యొనరింతు వ్యర్థవ్యయం బెంతయు నొనర్పఁ గావున దేవీ నన్ను నేకీమీనిం బ్రోచి మత్కార్యసిద్ధి నొనర్పుమా యని ప్రార్థించి మ్రొక్కి యనుజ్ఞ వడసి యావల సుందరేశ్వరాహ్వయలింగరూపశివసమీపంబున కరిగి ప్రదక్షిణప్రణామంబుల గంధపుష్పాద్యంబులఁ దద్దయుం బూజించి యిట్లని విన్నవించె॥ (సీ) సకలలోకేశ్వర, జగదుద్భవస్థితిలయకారణా కృపా, లయ మహేశ । సర్వజ్ఞ నాకోర్కె, సఫలంబు నీదయ నగుఁ గాక నాచేత, నంది యున్న । నృపధనం బంతయు, నీభక్తకోటికి నిత్తునీయాజ్ఞప్తి, నెనసి యేను । ప్రభుని కార్యంబును, బంధవిముక్తిని జేసి నన్ను

ను నీవెను, నన్నాథ కావు॥ (గీ) మని ప్రయాణంబుఁ జేయఁగా, న
ప్పు డొక్క । విప్రుఁ డెదురుగ నరుదెంచి, వెలయఁ బూది । గొ
మ్మనుచు రక్ష యొసఁగుడుఁ, గూర్మి మీఱ । సంగ్రహించెను దా
నిఁ ద,త్సచివవరుఁడు॥ ౧౫ ॥ (ఉ) కారణహీనశోభనముఁ, గాం
చుచు నీశని మంత్రసిద్ధిచే । గౌరవ మొందు నంచు మదిఁ,గట్టిగ నెం
చుచు నర్థవాహినీ । వారసమేతుఁడై వెడలి , ప్రాగ్దిశ నున్న స
ముద్రతీరముం । జేరఁగఁ బోవుచు న్నడుమఁ, జెచ్చెర నొక్కచో
వసించుచున్ ॥ ౧౬ ॥ (వ) శ్రీమహాతీర్థంబని యెడు నుత్తమశివ
క్షేత్రంబుం జోరుడు నగ్గిరికిం బ్రక్కనున్న లక్కవో లెవాతపురేశ్వరు
ని మనంబు కఱంగ నపుడు భవత్కృప మెయి నిట్లని చింతించె ॥ (చ)
ఇల నభవస్థలంబుల న, నేకములం గనుఁగొంటి నైన నీ । స్థలమును
జూడ నామనము, తద్దగరంగెఁ జింపె యుందు మం । గళమున కే
నుఁ లాతులను , గాంచఁగఁ బోనని మానసంబులోఁ । దలఁచి దృఢం
బుగా శివప , దద్వయసక్తుఁ డతండు పిమ్మటన్ ॥ ౧౭ (క) ధనవా
హకులసహాయులఁ । దన యాప్త సైనికులను , దక్కిన వారిం ।
గని వాతపురీశ్వరుఁ డి, ట్లనియెను మదిలోని తలఁపు , లన్ని మఱుఁ
గుగన్॥ ౧౮ (సీ) ఇటకేఁ తురంగము , లేతేరఁ గల యని యాషా
ఢమాసము, నందు వాని । విలిషి శ్రావణమైన, వెడలి వచ్చెదువాఁ
డ నిస్సంశయమ్ముగ , నేమఘురకు । శివుఁ డేమి సేయునో, చెప్ప
నేలుంగను బాంధ్యేశుతోడ ని, ప్పగిది మీరలరిగి విజ్ఞాపింపుఁ, డనుడు
వార్యందఱు నట్లు సేసెద మని , యపుడు మధుర॥ (గీ). కరుగు డెం
చిరి పిమ్మట,నతఁడు సరసి । మజ్జనం బాడి భూతిని,మైనలంది । భ
క్తిమెయి జనవత్సాన్విషి, పరఁగుచున్న । గుడికి సేవింపఁబోయిన,
ద్యెడను నచట॥ ౧౯ ॥ (క) జనవన్నాథాకృతితోఁ।గనుపడి యె న

మాత్యమాళి,కనులకుఁ గరుణ । ఘనహృదయాంభోజాతుం। డనఁ
దగు శ్రీసుందరేశ్వ,రాఖ్యుఁడు దోత్తోఁ॥ ౨౦ ॥ (వ) గురుమూ
ర్తిధరు ననేకశిష్యమధ్యస్థితు ననంతానందదాయకు సువ్యక్తంబుగను
స్వరంబుగ నధ్యాపించు వాని మహాదేవునిం గాంచి విస్మితుండై తద్ద
త్తదివ్యజ్ఞానంబున వాతపురీశ్వరుండుసుందరేశ్వరుం డని భావించుచు నె
దురం బ్రణమిల్లుడు భక్తానుగ్రహసమర్థుండగు శంకరుండు చాక్షు
షి యగు దీక్ష నొసంగి రమ్మన నతండు గేలు మోడ్చి వినయ వినమి
తాంగుండై మెల్లన గురు నొద్ద కరుగుడు వాని యాచారంబును భ
క్తియునుం గాంచి శంకరుండు సంతుష్టుండై సూక్ష్మంబును స్థూలం
బునగు పంచాక్షరమహామంత్రం బుపదేశించె నంత॥ (క) నుడువునఁ
గవితాధోరణి । యొడఁ దను సజ్ఞానమునుప, యించె నతనికిన్మడి
సెను సంసృతివాసనకడువడిఁ బంచాక్షరాఖ్య, ఘనమంత్రమునన్॥
౨౧॥ (గీ) శంకరాధ్యాపితశ్రుతి,సంచయములఁ । బలుకుచుండెడు
విప్రాత్మ,భవులఁ గాంచి । హర్షమున వారి చెంగట, నాతఁడుం
డ । మగుడ శివగురుఁ డిట్లనె సుంత్రి కవుడు॥ ౨౨ ॥ (క) నాకిం
చుక కార్యము గల । దీకడ నీవుండు వత్స, యేతచ్ఛిష్యా।నీకముతో న
ని దృశ్యుఁడు । గాకరిగె స్వకీయశిష్య,గణములతోడన్॥ ౨౩॥ (సీ)
ఆగురుని గాన,కతఁడు సుందరనాథుఁ దలఁచు చనేకసం, స్తవములఁ
గడు । శంభునే గురునిఁగ, సంస్తుతి సేయుచుఁ గతిపయఘటికల,
కెడనె కడపి । ఖిన్నుఁడై తాను భు,క్తియు నిద్రయును మాని కల
య వీటిఁడి భంగిఁ, గాఁ దిరుగుచు । శ్రీవాచికంబులు, సెప్పుచుండఁగ
విని శివభక్తియుక్తులు, సేరి తన్నుఁ॥ (గీ) జుట్టుకొని యుండ వార
లఁజూచి పెక్కు । ధనములను వారలకుఁ బ్రతి,దాన మిచ్చె। వాత
పురనాయకుం డుమా,వల్లభుని న । హృదయ మందును భక్తిస్థ,

రించు చవుడు॥ ౨౪ ॥ (మ) జనవన్నాథు ననేకకార్యముల సు,త్సా
హంబుమై వారిచే । తను జేయించి, పాసంగుహాని మదిలోఁ, దానెం
తయేనిం దలం । పనివాఁడై యతిభక్తితో ధనములం, బంచె స్నిజా
ప్తాళిచే. । ఘనకార్యార్థము సుందరేశ్వరునికిం, గామ్యార్థసంధా
యికిన్॥ ౨౫ ॥ (క) కతిపయదినంబులకు నరపతిధన మంతయును
గొంటఁత, పడియెను బిదపన్ । మతి సంశయంబుఁ బూనక । యతఁడు
తిరుగుచుండె నచట, సభవుఁ బొగడుచున్॥ ౨౬ ॥ (క) అప్పుడు
పాండ్యావనీశుని, కన్య మంత్రుల । లెఱుకఁ జేయఁగ వాతపు, రీశువార్త।
విని నృపాలుఁడు క్రుద్ధుఁడై, వేగ నొక్క । పత్రికను లిఖియించె ని,
వృగిదిఁ దాను॥ ౨౭ ॥ (ఉ) బొక్కసమందు నున్న ధన, మున్నక
లంబుహయక్రయార్థమై । జక్కఁగ సంగ్రహించితివి, సైంధవ ము
క్కుఁడు రాకపోయెఁ గా । గ్రక్కున విల్చి యుత్తమతు, రంగము
లం గొని రమ్ము మంత్రి నీ । విక్కడ కంచు వ్రాసి యవ, నీశుఁడు
పంపెను దాని దూతచేన్॥ ౨౮ ॥ (గీ) అచటి కరిగి దూత, యత
నికిఁ బత్రికఁ । జూప దానిఁ జదివి, సుందరేశ । భక్తమంత్రి యపు
డు, ప్రస్తుతకార్యంబు । నొక్కటైన నెఱుఁగ, కుండె మదిని॥ ౨౯ ॥ (గీ)
సుందరేశుని మీనాక్షి, డెందమందుఁ । దలఁచి తాజనవత్స్వామి, ద
ర్శనమున । కరిగి ప్రణమిల్లి ప్రణుతించి, యదరి యదరి । వేఁడిచే
మోడ్చి యశ్రులు, వెలి వఱుదుచు॥ ౩౦ ॥ (సీ) ఓజనవన్నాథ, యో
యీశ సర్వజ్ఞ వినుము నామనవి భూ,విభుఁడు వేగ । హయములఁదె
మ్మన్నియుంటెఁ బత్రిక నేఁడు తద్ధయక్రీతసైం,ధవములిచట. । లేవ వ్యో
నఖిలధ,నావళి నీకును సుందరేశునికిని, మందిరార్థ । మై నీదు భక్తు
ల,కే నొసంగితి నింక నేది కర్తవ్యంబొ, యెఱుఁగ స్వామి॥ (గీ) నీ
వు కరుణావిశేషంబునఁ, బ్రోవు నన్ను । నాకు భస్మంబు మున్నిచ్చి,

నాఁడ వీవు । నిన్నె శరణంబుఁ జొచ్చితి, నన్ను దివము । నుండి త
ద్దుఃఖహరవాక్యము ద్భవిల్లె॥ ౩౧ ॥ (ఉ) ఇత్తఱిసోపచారముగ ,
నీవు లిఖించి యచంచలాత్మతో । నుత్తర మంపు భూపతికి, నుల్లము
లోభయ మూన కేను నీ । ప్రస్తుత నున్న వాఁడ నన, భూసురుఁడా
నుడి యాలకించి తాఁ । కొత్తెడు సంతసంబు మెయి,నొక్క సుపత్రి
క వ్రాసె నిట్లుగాక॥ ౩౨ ॥ (సీ) హయముల నఱువది, వైదునా
ళ్లకుఁ గొని యరుదెంతు నేను మం,దురల వేగఁ । గట్టించి కొలఁకు
లఁ,గల్పించి మధురలో రాజవీధులఁ గడు, రమ్యముగను । గై సేయు
నది మహీ,కాంత కొండీఁడుల నుడుల నిప్పుడు చెవి; నిడక నన్నుఁ ।
దొంటి కైవడి నచ్చి,తోరవుఁ బ్రీతిమై నుంచుము కోరిక,లొదవు నీకు॥
(గీ) ననుచుఁ బత్రిక లిఖియించి,యనిపి తాను । దోఁచ కల మంత్రి
వర్యుఁడు,తోషుతోన । జ్ఞానభక్తియుతుండయ్యుఁ,జంచలత్వ। మెనసి
చింతాకులతను శ,యించి యుండె॥ ౩౩ ॥ (సీ) శంభుఁడు కృపఁ
బూని,స్వప్నంబులోఁ దోఁచి వత్స వాతపురేశ,వసు ధనిన్నుఁ। బోలు
మద్భక్తుఁడు,పొడచూపఁ డన్యుఁడు పూర్ణకాముఁడవు గాఁ, బోవె
దీవు । హర్షణంబుతోడఁ బాం,డ్యాధీశ్వరుని చెంత కరుగుము త్వర
గాను,దొరకొసంగ । జవనాశ్వముల నిత్తు, స్వాతంత్ర్యమును నీకుఁ
గలిగింతు నని యిట్లు,పలికినట్లు॥ (గీ) కరము ప్రత్యక్షగతిఁగలం, గ
ని యతండు । శయ్యపై నుండి లేచి భ , స్మంబు మేన । నలఁది
తా జనవత్స్వామి,కెలమి నెఱఁగి । యేగుదెంచెను మధురకు , వే
గమునను॥ ౩౪ ॥ (వ) ఆస్థానంబున నమాత్యులతోడం,గొలువుదీఱి
యున్న పాండ్య సన్నిధి కరుగుడు నతండు వాతపురేశ్వరు నుల్లాసవ
దనంబు వీక్షించి తానున్మోదమానసుండై యెల్ల సచివుల నవ్వలం బొ
మ్మని దీర్ఘదర్శి యగు మంత్రితో నిట్లనియె॥ (మ) ద్రవిణం బెంతయు

సంగి వేన్నిటిని గం,ధర్వంబులం గొంటివ । య్యవి యేదేశ భవం
బు లందు శుభచి,హ్నంబు ల్బ్రకాశిల్లుచు । న్నవి కొన్నేనియుఁ గల్గు
నే మఱియు నె,న్న న్నాని లో నీవ మా । త్యవరా యుత్తమమధ్యమా
శ్వముల సం,ఖ్యం దెల్పుమీ నాకుడు॥ ౩౫ ॥ (వ) వాతపురీశ్వరుం
డీశ్వరుం దలంచుచు నిట్లను నో పాండ్యమహీపతీ నానా దేశసముద్భవం
బులు సల్లక్షణవంతంబులు వయోజవాన్వితంబులు నగుననంతహయం
బు లసంఖ్యాతార్థంబుచేఁ గ్రీతంబు లయ్యె వానిలోనం ద్వధితంబు
లు గలవు॥ ౩౬ ॥ (చ) హయవిభవంబు చెప్పుటకు,నక్షమఁ డన్న
రనాథచంద్రమా । నయనగతంబులైనఁ దద,నంతర వెల్లను దెల్లమ
య్యెడిఁ । హయపతి నాగ లోకమున,నాహ్వయ మొందెద నీవు
శంభు న । ద్దయమెయి నాకు నెక్కొనిన, దక్షత నింతని చాలఁ దె
ల్పఁగ॥ ౩౭ ॥ (గీ) అనుడు ముదితాత్ముఁ డగుచు న, నఘనవ
రత్న । భూషణంబుల సంతోష,భాషణముల । నతని సంభావితుఁ
జేసి,యానతిచ్చె । నింటి కేగుమంటంచుఁ బాం,డ్యేశ్వరుండు॥ ౩౮॥(సీ)
వాతపురీశుఁడు,వసుధేశు వేశ్మంబు వెడలి హేమాబ్జినిఁ, గడకు నరిగి।
స్నానము చేసివ,త్రయుగభ,స్మంబుల రుద్రాక్షమాలల,రూఢిఁ దా
ల్చి । తత్తటసంస్థిత,ద్వైమాతురుఁ గుమారుఁ బ్రణమిల్లి ప్రణుతిం
చి,భక్తిమెయిని । సుందరేశ్వరు దేవి,సురుచిర మీనాక్షిఁ గెలఁగి ప్రా
ర్థించి మం,త్రీశ్వరుండు॥ (గీ) సకలము నెఱింగి సిచ్చలో,సంగుసో
మ । సుందరేశ్వరునికి భక్తిఁ,జుట్టితిరిగి । మగిడి మగిడి కరంబులు ,
మొగిడిచి మది । మించు కోరికఁ గూర్పఁ బ్రా,ర్థించె నంత ॥ ౩౯॥
(ఉ) ఉమ్మలికెంతయుం బొరయ,కుండుము నీవని సుందరేశవా । క్య
మ్మదివమ్ము నుండి శ్రవ,ణాంతరముం జొర మంత్రివర్యుఁడు।సమ్మ
దమాత్మలోఁ బొడమఁ,జాఁగిలి మ్రొక్కి ప్రదక్షిణమ్ముగా।నిమ్ముసకేగ

సుందరమ, హేశ్వరుని న్మదిలోఁ దలంచుచున్॥ ౪౦ ॥ (ఉ) సైంధవ
సంచయంబు క్షితి,జాని కవశ్య మొసంగెడిం గృపా । సింధుఁడుమా
త్రి యొుంచు ననుఁ,శీఘ్రము ప్రోచెదు నంచు నెంచి తా। నంధకవైరిభక్తి
నిర,తాత్మల కన్యలకు న్ద్విజాళికిన్ । బంధులకుం బసాదమిడి,పాం
డ్యనృపాలుని మంత్రి యాపయిన్॥ ౪౧ ॥ (క) తానుండ్ర ప్తిగసా
పడి । మానసమున శంకమాని , మంజుళమంచా । సీనుం డవుచు
సుసౌఖ్యము । గా నుండెను మిగుల నట్టి , కాలమునందున్॥ ౪౨॥
(క) ఆతని చుట్టము లచ్చటి । కేతెంచి యుపహ్వారమున, నిట్టు
లనిరియా । వాతపురీశ్వరు లోడను । భీతిల్లుచుఁ జేలు సాఁచి, స్వే
రోక్తిని మఱియున్ ॥ ౪౩ ॥ (సీ) ఘన్నాగన్ మెడలఁగా , క్ష్మా
పతిం గొలిచెదు రాజమంత్రి వగుచు , రాణ మీఱి । తదపకృతి
యొనర్చిన్,తది సుందరేశాజ్ఞచే నేలిన వానికి, నెఱుఁగఁబడదు । నీనేరమె
ఱిఁగిన, నిన్నును నీవాండ్రపుగు మమ్ము నొంచున, య్యవనివిభుఁడు।దీ
నిఁ దప్పింపఁగాఁ, డెదు వొండు లేదని యిట్టు చుట్టలు వగ, దొట్టఁ
బలుక॥ (గీ) శాంతుఁడై ధీరగుణుఁడు ని, స్సంగుఁడనియె । జ్ఞేయ
మెఱిఁగిన నాతోడఁ,గృత్య మెద్ది।యున్నదియ్యెడ మీకనీ, యుర్వి నా
కు । మీర లెవ్వరు నేనును, మీకునెవఁడ॥ ౪౪ ॥ (మ) జనవన్నా
థుని సేవచే వదలెనం, సారేచ్ఛ ద్రోహంబు తా । నొనరింపం ద
గ దాత్మభూపతికి నం , చూహించి యేతెంచి నాఁ । డ సుపా
యంబు మెఱుఁగ్ ఋణంబు వడ కి, ష్టస్థానముం గూర్చి యేఁ । జనె
ద న్నా విని వార తేగిరి మనో , జాతాధిలౌల్యంబుతోన్ ॥ ౪౫ ॥
(క) చుట్టలకును వానికి న । ప్పట్టున నొండొరులకైన , బంధము
వీడెన్ । దొట్టిన యట్టి జలంబుల । బొట్టులకును బద్మపత్ర , ము
లకుం బోలెన్ ॥ ౪౬ ॥ (క) అపరదినంబున మంత్రిని।నృపతి పిలువ

నంపి వేడ్క , నేలకొను మదితో । నవు డడి గను మన తత్తడు । లెపు డవి చను డేరఁ గలఁడు , విచ్చటి కనుచున్॥ ౪౭ ॥ (గీ) అప్పు డాతఁడు శంకరు నాత్మఁ దలఁచి । వసుమతీనాథ హయము ల, వశ్య మిచ్చు । డేన్ని రేపేని యెల్లుండి , యేని వచ్చుఁ । బ్రోలఁగా సేయుఁ బంపునా, భూవరుండు॥ ౪౮ (చ) ధ్వజముల ఛత్రచామర వి, తానవితానములి న్లసన్మహా । రజతవికారపూర్ణఘట , రత్న సుదీపకపుష్పమాలికా। వ్రజములఁదోరణంబులను, వాసితజీవనసేచనం బుల । న్నిజనగరం బలంకృతము, సేట్టనఁ జేయఁగఁ జేసెన త్తఱిన్ ॥ ౪౯ ॥ (క) ఆపీటి జనము వన్నెల । మావులఁ గను కౌతుకంబు, మదిలోఁ బొడమం । గావేకువను సముత్థిత । మై వైళము పనులఁ దీర్చి, యచ్చట మెలఁగెన్॥ ౫౦ ॥ (క) చదివిన వినిన జనములకు। వదలిచి కలుషముల హరుని, భక్తియు సిరియుం । బొదలుచు మోక్ష మొసఁగు నేఁ । బదియెనిమిదవశివు లీలఁ,బలికితిఁ దెలియన్ ॥ ౫౧॥

—(*)ఏఁబదితొమ్మిదవలీల.(*)—

(సీ) ఏలీలచే సుంద, రేశుండు విల్చెనో మాయాశ్వముల నరి, మర్దనునికి । వినుఁడు దానిని మాని,విభులు పాండ్యేశ్వరుం డశ్వము లేతెంచు,నంచు నచ్చి । సజ్జలపూరిత,సరసులఁ ద్రవ్వించి ప్రమదంబు మైదిన,త్రయము గడపె । నాలవనాఁడును,నగరి కశ్వంబులు రాకు న్నశంభుని,వాకు నచ్చి॥ (గీ) దిటము వీడక సచివుండు,దేవు నాత్మ। భక్తిఁ దలఁచుచు నప్పుడా , పాండ్యరాజు । సన్నిధికిఁ జనె నంతకు,మున్నె సూచ । కానిలయు తావసీశకో, పాగ్ని మండ॥౫౨॥ (ఉ) వాతపురీశుఁ గాంచి నృప,వర్యుఁడు తద్దయుఁ గోపయుక్తుఁడై। యాతనిఁ దోడుతో మడుపు, నట్లు సముద్యతుఁ డౌచుఁగింకర । వ్రాతము దండయుక్తముగ,గ్రక్కునఁ జీరి యమాత్యు వీని దు । శ్చేతసు నెల్ల

మార్గములఁ, జేయుఁడు బాధింపు నంచుఁ బంపుడున్॥ ౫౩ ॥ (ఉ)
ఎల్లధనంబు గైకొనియు, నీవు హయంబులఁ దేక పోతి వం । చల్లము
మండ వారలు స, ముద్ధతి నాతని నీడ్చి తెచ్చిభూ । వల్లభు నాజ్ఞఁ
దత్సుగుణ, వంతుని పృష్ఠమునందుఁ బెట్టి రో । కల్లరి మోయుమంచు
నొక, గ్రావము భారతమంబు గ్రక్కునన్ ॥ ౫౪ ॥ (క) తనవె ల్ల
బలిమిచేఁ దా । నిని మోయుచు బుధవరుండు, నిశ్చలమతి నీ । శు
ని వగచు చుంట భారమ్ము నెఱుంగక యుండె నతఁడు, మునివరులా
రా॥ ౫౫ ॥ (గీ) బలయుతుం డొట వీఁడురు, ప్రస్తరంబు । మో
యుచున్నాఁడనుచు వారు, మొనసి సచివు । కాలు సేతులపై దుడ్డు,
గల్లఁ గడు । మోద నతఁడు శివా యని, మొఱయుచుండె॥ ౫౬॥ (క)
భారం బెక్కుడు గల శిల । వారు ప్రయత్నమున నెత్తి, వదలకవడి
గా । నారోపించిరి సత్పథ । చారియగునమాత్యమౌళి, చరమాం
గమునన్॥ ౫౭ ॥ (క) ఇటు పౌనఃపున్యంబున । భటులు కలసిచే
యునట్టి, బహుబాధలచేఁ । గటకటపడి యతఁడు మహా । నటునిఁ
దలంచుచును దద్ది, నంబును గడపెన్॥ ౫౮ ॥ (గీ) అవనిపతి యా
జ్ఞఁ జెఱసాల, యందుఁ బెట్టఁ । బడియుఁ గారాగృహాధ్యక్షు, భటు
లు మిగులఁ । జేయు భర్త్సనమును వినఁ, జెవులు రాక । పలికె ని
ట్టు లమాత్యుండు, భవునిఁ గూర్చి॥ ౫౯ ॥ (క) తురగములు వేగ
రావని । పరిపరివిధములను నన్ను, భర్త్సింతురు భూ । వరభటు
లే నోర్వను శం । కర యసువుల విడుతు నిపుడ, కావుము త్రాతా॥
౬౦॥ (సీ) ఈ పద్యము నతండ, నేకవారంబులు నుడువుచు నారేయి,
గడపి యంత । సూర్యుండు పొడముడుఁ, గారాలయము నుండి వెడలి
మీనేత్రుణా, విభువిమాన । గతకాంచనవికార, కలశ మీక్షించి పోవు
మ యంచు శ్రీవాచ, కముల శివుని । నుతియింప విని జగ, త్పతి సద

యుండయి నంది ప్రముఖగణ, నాయకులను॥ (గీ) జేరి భైరవగణము వా, జిప్రతతిఁగ । వైశి మొనరింపుఁ డనవుడు, వార లెల్ల । శంక రాజ్ఞను ధూమిష్ఠ, సర్వజంబు । కముల హయములఁ జేసి త, త్తద్గణ మయ్యంతే॥ ౬౧ ॥ (వ) సమస్తగణంబులు మాయామానుష విగ్రహులై సాదివేషంబులు దాల్చి యుత్తమోత్తమ ఘోటకంబుల నారోహించి కాహళంబులను వివిధవాద్యంబులను మ్రోయించుచు భూకాంతు నంతికమ్మున కరుదెంచుచుండ సాదివర్యాధిష్ఠితతురంగంబులే తేరం గలవు ఖురసముత్థితరజం బక్కజంబుగ దిక్కుల నెక్కొని యెడి నని కరుణాకలితు లై జనులు తన్మంత్రి కెఱింగించిన దానిం దెలియక వాతపురీశ్వరుండు డెందంబునం గుంది వాపోవుచు నీచందంబున సుందరేశ్వరుం గూర్చి వక్కాణించె ॥ (క) జనవన్నాథా నీదగు । ఘన వాక్యము నమ్మి దృఢము, గాను న్నాఁడఁ । నను సత్యవాదిఁ జేయుచుఁ । గనుపడుమీ వేగ ఘోట, కంబులతోడఁ ॥ ౬౨ ॥ (వ) అని ప్రార్థించుచున్న సమయంబున॥ (గీ) అపుడు కొందఱు చనుదెంచి, యనిరి ప్రీతి । మంత్రివర్య మహాభాగ, మావు లిటకు । వచ్చుచున్నవి దుఃఖంబు, వదలి నీవు । వేగ నరపాలునికి విన్న, వింపుమనుడు॥ ౬౩॥ (సీ) వారి వాక్యము విని, వాతపురీశుఁడు ముదముతోడను భట, ముక్తుఁ డగుచుఁ । దదనురూపంబు గ్ర, ద్దనఁ జేయ నొడయుఁడు సచివు వాక్కాలించి, సంతసించి । వరభూషణంబుల, ధరియించి కెలఁకుల వఱువుల్లు సేవిరు, ల్వట్టుచుండ । సచివసంయుక్తుఁడై, చనుదెంచి బాహ్యాళిమంటపంబున నుండి, మన మెలపఁగ॥ (గీ) గాంచుము వినోదములఁ జిర, కాల మచట । నుండె నత్తఱిఁ దురగంబు, లురువడి శివ। లీల రాకుంటఁ బాండ్యభూ, పాలకుండు । కనలి మంత్రిని జూపి కిం, కర్తుల కనియె॥ ౬౪ ॥ (క) మాయి యితఁడు హయములు రా। వా

మె నిపుడు విప్రలాప, మానెను వీనిం । బాయక తోడ్కొని చని
మై । వాయం బ్రహరింపుఁ డనుడు, వా రామీఁదన్ ॥ ౬౫ ॥ (సీ)
చింత మెల్లెలు చాలఁ, జేపట్టి గఱగఱి వానిని మర్దింప, వచ్చు చుండ।
పరపుళ్ళఁ గనుఁగొని, వాతపురీశుఁడు ద్రావిడకవుల చి, త్తములు గరఁ
గ । శ్రీవాచకములచే, శివుని సన్నుతి సేసి వెంటియు నిట్లని, వేడఁగొ
డఁగె । వాగర్థములకు న, వ్వలివాఁడవైన చోహాయములతోడనీ, వ
వతరింపు॥ (గీ) మట్లు రావేసి భటులు సన్, గట్లు కట్టి । చెప్పు చె
ప్పుము యనుచుఁ ద, జీంచుచున్న । వార లిపుడు నృపాలుండు, వా
పురములఁ । జూడ నున్నాఁడు పెడసూపు, తోడుతోన॥ ౬౬ ॥ (క)
జనపన్నాథా సీదగు । ఘనవాక్యమునమ్మి దృఢము, గా నున్నాఁడ ।
న్నను సత్యవాదిఁ జేయుచుఁ । గనుపడు మీవేగ ఘోటక, కంబులతో
డన్॥ ౬౭ ॥ (చ) అని యిటు మంత్రి వేఁడుసమ, యంబున నుద్భవ
మయ్యెఁ గాహళ । ధ్వని సభ మావరించె హయ, వారఖురోత్థితధూ
ళి యంత న । జనపతి భ్రాంతపూరుషునిఁ, జాడ్పన నుండెడు మం
త్రిఁ జీరి రో । దనమును మానుమీ యనుచుఁ, దాఁగడు నూఱడఁ బ
ల్కె ప్రీతితోన్॥ ౬౮ ॥ (వ) నిజపురోభాగంబునఁ దురంగా గమ
నం బవలోకించుచుండ వివిధోష్ణీషకూర్పాసభూషణాంబరమండితులు
ను బాలభానుశటిత్తప్తకాంచనాభకశేబసులును నానాయుధల సత్కా
రులునై శంకుకర్ణాదిప్రమథు లూరుస్సైగలచే ఘోటకంబుల మెలఁపు
చుఁ గానంబడిరి॥ (శా) ఆలోలన్మణికుండలద్వయలస, ద్గారాంగదా
లంకృతుం । డై లోకైకసుసాది శంకరవిభుం, డాలోకితుండయ్యెఁ
బ్రో । ల్లీల స్వేదహయంబు చిత్రగతిఁగ, ల్గెం బూని లీలాగతి। న్నా
లుం గేల ధరించి దీప్తులు దిశ, ల్వ్యాపింపఁ గాఁ ద్రిప్పుచున్॥ ౬౯ ॥
(క) పరువంబున రూపమునఁ బ్ర । హరణాభరణాదికముల, నంద

లు సముల్లై । తురగారోహకు లెంటక । ధరణీశుఁడువారినప్పు,
తంబుగఁ జూచెన్॥ ౨౦ ॥ (క) సమ్మట నరిమర్దనుఁడు ముదమ్మొ
నయుచు వీరిలోఁ బ్రధానం బెవఁడం । చమ్మంత్రినడుగఁగా వినయ
మ్మున నిట్లనియె నాతఁ,డాత్మనృపతికిన్ ॥ ౨౧ ॥ (శా) ఆసాదీశ్వ
రు నొక్కమాటు గని స,ర్వార్థంబు సేనిచ్చితి । స్నేసల్పం బడినట్టి
బాధవలన, న్నిక్కంబుగాఁ బాథివా । గాసిం జెందెడి నామనం
బిపు డనే,కప్రాజ్యసేనాన్వితుం । డౌస్వామి న్వచియింప నోపసనఁ
బాం, డ్యాధీశ్వరుం డిట్లనున్॥ ౨౨ ॥ (వ) చిత్తవికలత వికలంబు
గాఁ జేసి యీపు నాసంతసంబు పొంటెవానిం జూపుమా చెప్పుమచె
పుమా యని వాతపురీశ్వరు నరిమర్దనపాండ్యేశ్వరుం డడుగు సంత
నొక్క జక్కి నెక్కి దానిం బాలం జేయుచుఁ బాశభిత్కరతలంబు
నఁబాశంబు గ్రహించి యచలవరణాబ్జంబును బదింబదిగఁ జలింపం
జేయుచుఁ బశుపతి యశ్వాధిపతియై పురోభాగమందుఁ దానావిర్భ
వించి పాండ్యేశ్వర మహాభాగా ననుం గనుం గొను మని యావేదిం
చి నిజతురంగంబును సవిచిత్రంబుగ నడిపె నితరసర్వ ప్రమథగణంబు
లును స్వస్వ హయంబులఁ బ్రేరేపి నడుపు నపుడు తదశ్వంబుల
యాస్కందితాది గమనంబుల నాలోకించి భూకాంతుండు విస్మి
తుండై యోహయసాదులారా మీలోన నెవం డొడయం డని మగిడి
మగిడి యడుగుడు వార లంగుళీసంజ్ఞ చే రాయనిం జూపిన యంత నే
నామత్స్యగతుని లీలాతత్పరుని సోమసుందరేశ్వరునిఁ బాండ్యనరేంద్రుఁ
డు విలోకించె॥ (క) దూరమున నుండి మనసిజ । వైరి మహీశ్వరు
నిఁ దద్ద,వలపించుచుఁ దా । మారుతవేగసమానసు । చారుతురం
గంబుతోడఁ,జను దెంచె నహీన్॥ ౨౩ ॥ (వ) వెలుఁగుల పిండుచే
నెదుట, వెల్గెడు శంకరుఁ గాంచి పాండ్యమాం । డలపతిభీతుఁ డౌచు

మది,డాసిన భ్రాంతిని వేగ లేచి యం । జలి ఘటియించి చేయఁ ద
గు,చైద మెఱుంగక యుండె లాలితి ఛా । రలఁ జెయి మోడ్చి యం
డఱు శి,రంబులువంచిరి సాదమాలికిఁ॥ ౭౪ ॥ (గీ) మాకు నిలుచు
ట తగ దని,మది నెఱిఁగియు । నవుల నరిమర్దనుండున్న,త్రాసనము
నసుండ లజ్జించి తా,సలు,చుండి యుండ । శివుఁడు వచియించె నా
థుర,స్థితనృపతికి॥ ౭౫ ॥ (సీ) విను పాండ్యభూపాల, విధువంశ
రత్నంబ యీమంత్రి చే నీకు,హితము గలుగు । నీకోశ గృహమునఁ,
గై కొన్నధన మెల్ల నాయనుచరులకు, నాకు ముట్టె । సుందరేశ్వర
భక్తి,సెందితి వాటను భక్తునిపైఁ గృపఁ,బఱపి చూడుం । నీకిన్నఁ గలి
మిచే,నేలకొన్న వాఁడనుదత్త్యము గా నీదు,ధనమునాస॥ (గీ) గొన్న
వాఁడను గానైనఁ,గుపితుఁడవయి । మంత్రివర్యుని నొంచితి, మాన
వేంద్ర । వాని దుఃఖంబువలనఁ దో,ప్తోన నాకు । నింఁచెదుఃఖంబు
నన్నును,నొంచి తీవు॥ ౭౬ ॥ (సీ) ఇతని చేతను ధనం, బించు కేని
యు లేదు సద్దేశ్యములు సు, లక్షణహయములు । పఱతెంచె తేప
ను,పదము లేమిని గుఱ్ఱములకు నశ్వత్వంబు, వెలసెఁబుడమి । నశ్వం
బులను గొను,నానసికుండినఁ దత్తలీనములను,ద్వరగ నంటు । మావ
ల నేను శు,భాశుభంబు లెఱుంగ ధనము గ్రమ్మఱ నీవు,కొనిరమ్మ జేసి॥
(గీ) నిత్తు నిబ్బడి సందియ,మేది యిపుడ । యనుడుఁ దవ్వాక్యమా
లించి,యలరినృపతి । పల్కె నిబ్బంగినోపుమా, భాగ్యపాది । వర్య
సర్వజ్ఞుఁడవు భగ, వంతుఁడవను॥ ౭౭ ॥ (క) తురగంబుఖలీనము
మా । కరగత మైనంత దాని,కలిగిన గుణదు । ర్భరదోషంబులుమా
వియ । పరమార్థము నీకుఁ దదను,బంధము గలదే॥ ౭౮ ॥(గీ)
ధనము వలవదు నాకుస,త్యంబ యిపుడ । యతిజవంబుల శుభలక్ష,
ణాన్వితముల । నీహయముల నొసంగుము, నెయ్యమునను । బరసి

వానిచేఁ బగతురఁ, బఱవు వాఁడు॥ ౭౯ ॥ (వ) మత్కార్యకారుల
గు మదీయమంత్రులలో నీతఁడె శాశ్వతకీర్తివరుం డత్యంతప్రవీణుం డని
వానిం బూజించు నిట్లన్యమంత్రులలో మత్కార్యం బొనరుప వాఁడె
పొండు నీవన్నఁ గన్న మాత్రంబన నాకెట్లు సంతసంబు పెంపు చున్న
దో యట్లు తురంగాలోకనంబున లోకుల కచ్చెరువు పెచ్చు పెరిగెడిని
మనోహరహయంబుల నాకుఁ దయచేయు మనివచించి విస్మయంబునన్న
పాలుండు నిశ్చలుండయి యథాపూర్వంబుగ నుండె॥ (గీ) సుందరే
శుఁడు హయసాది,ముందు దురగ । లక్షణంబుల నెఱిఁగించియాక్షి
తిపతి । కవులఁ వాని నొసంగుట, యహర్మమంచు । వగచి చెప్పం
గఁ దొడఁగె నీ,వడువుగాను॥ ౮౦ ॥ (క) శ్రీమత్పాండ్యాధీశ్వర ।
భూమిశలమహేంద్రలగ్న,పొదలఁగఁ దురగ । స్తోమము లక్షణముల
విని । యామోదముతోడ దాని, నావలఁ గొనుమా॥ ౮౧ ॥ (క)
ఎవని కఖిలలక్షణసం । స్తవనీయాశ్వములు గలవొ,తగ రాజ్యంబున్ ।
బవరమున జయము నసమును । నవిరళసంపదయుఁ గల్గు,నాపురుష
నికిన్॥ ౮౨ ॥ (క) ఆయుధరవభీకరమగు । నాయోధనమందుఁ గీర్తి,
యను మాలికతో । నాయకునిఁ దా వరించు శు। భాయత శుభలక్ష్మి
భూక్షి,దవతంసమణీ॥ ౮౩ ॥ (వ) మృగేంద్రంబులయు వ్యాఘ్రంబు
లయు వానరంబులయుఁ గుంజరంబులయు శరంబులయు శరభంబుల
యు శశంబులయు మారుతమానసంబులయు శాఖా మృగంబులయు
మృగంబులయు వేగంబు గలవియు నాయామోత్సేధపరిణాహ మనో
హరంబులు నేకవర్ణ పంచవర్ణ భిన్నవర్ణ మంజులంబులు శంఖచక్ర
స్వస్తికపుండరీకత్రిపుండ్రకంబులును శంఖసింహశరభమేఘగంభీర హే
షితంబులును మదసంయుతంబులును జరణదోషవిరహితంబులును శిక్షా
విధిసుశిక్షితంబులును దేవమణిప్రముఖశుభావర్తసంయుతంబులు నుబం

చకల్యాణాష్టమంగళశోభితంబులును గుంకుమాగురుకర్పూరకస్తూరీగం
ధగంధితంబులును నుల్మూకచక్రసమానసర్వప్రదేశధావననిపుణంబులు
నారూఢమాత్రపురుషోమవశవర్తులును సుధాఖండసదృక్ఫేనమాలా
మండితంబులును నదీతరణ కాసన్నిభంబులును దుర్గమ ప్రాకారబం
ధజలాసీలపరిలంఘనక్షమంబులును జాతాష్టవర్ష దేశ్యంబులును న
త్యంతదుర్లభంబులు నగుపురస్థిత వదీయవాహంబుల నాహా! వి
లోకింపుము నృపాలురకు యుగ్యంబులు యోగ్యంబు లని ప్రాజ్ఞులు ని
ర్వచించెదరు మదాసీతసర్వార్వంబులు ద్వదర్హంబు లని పాండ్యమం
డలేశ్వరుతో వక్కాణించి మహేశ్వరుండు నంద్యాదిగణనాయకుల
పైఁ గటాక్షవీక్షణం బిందుక పఱపుడు వారందఱు శరమారుతమాన
సజవసంయుతంబులఁ దమతమహయంబుల నాస్కందితాది పంచధా
రలఁ బరివర్తింపించిరి॥ (క) తురగంబుల యద్భుతమం । బార
యించెడు రూపములను, బాడగని ధరణీ । వరుఁడు నిజామాత్యుల
తోఁ । గర మచ్చెరువంది హర్ష, కలితుం డయ్యెన్॥ ౮౪ ॥ (క)
పిమ్మట హరుఁడును వేదా । శ్వమ్మును సవ్యాపసవ్య , సరణి నడు
పుచున్ । గ్రమ్మెడు మినుకుల నాసమ । యమ్మున నపరార్కభా
తి, నాతఁడె వెలిఁగెన్॥ ౮౫ ॥ కుడియెడమల వలఁకులఁ గడు।వడిఁ
దిరుగు చొకండ హరుని, వాజి జనుల్ క । న్యెడఁ జెక్క జక్క
లుగఁ గను । పడె నద్భుతరసము పొంగి, పాఱుచు నుండన్॥ ౮౬॥
(క) హరహాసము ప్రకాశించెన్ । జిరకాలం బెంత యేని, చెంద
దల యికం । ద్వరితగతి వీధిఁ గలయం । జరియించు నలాతచక్ర,
సంకాశముగన్॥ ౮౭ ॥ (క) పొడవులగు వీటవీధుల । వడిఁజక్కఁ
గఁబాఱ శివుని, వాపురము కనం। బడుచుండె వీధి లోనం । బొడ
వున నున్నట్లు మాని , భూషణులారా॥ ౮౮ ॥ (క) ఈరీతి వివిధ

హయసం । చారంబుల భూవరాది, జనముల చిత్తాం । భోరుహముల నాశ్చర్యవు । వారిం బూరించి దేవ, వల్లభుఁ డంతన్॥ ౮౯॥ (క) బడయని యెదురను మేశుఁడు । బాడవగు తన హయము నిల్పి పోఁడిమి మీఱన్ । దడయక హయములఁ జూపుచు । నుడువఁ దొడఁగె మనుజపతికి, నుతగుణతతికిన్॥ ౯౦ ॥ (వ) ఓ పాండ్యమండలాధీశ్వరా యీయశ్వంబులు కాంభోజదేశసంభూతంబు లివి వాహంబులు బాహ్లీకదేశజాతంబు లీయవి వనాయుజంబు లయ్యవి గాంధారదేశజంబు లీఘోటకంబు లారట్టజనితంబు లివి సౌరాష్ట్రజంబు లియ్యవి కాశ్మీరసంభవంబు లీయవి ద్వీపాంతరోద్భవంబు లివి కేకయజాతంబు లీయవి సైంధవంబు లియ్యవి వాసంతకంబు లివి సౌవీరంబు లీయవి మాళవంబు లియ్యవి తుళువంబు లియ్యవి కురుక్షేత్రజంబు లీయవి కాళింగంబు లియ్యవి హైమవంతంబు లివి మాగధంబు లివి పాంచాలంబు లియ్యవి సాళ్వేయంబు లివి మాందరంబులు శ్వేతంబులును లోహితంబులును నీలంబులుఁ గపిలంబులును మిశ్రంబులు ననివర్ణభేదంబున హయంబులు పంచభేదంబు లయ్యె నందు శ్వేతహయంబులు రజతముక్తాహారక్షీరశంఖశశాంకప్రాలేయవర్ణంబులు లోహితంబులు లాక్షాదాడిమీకుసుమనిభంబులు నీలంబులు నంజనాంబుదకోకిలభృంగాంగనాగోవధూహేమసంకాశంబులు కపిలంబులు హరితభృంగగోరోచనాభంబులు మిశ్రంబులు భిన్నవర్ణకలితంబులుగా నుండెడిని॥ (క) ఈ నా తెచ్చిన హయములు । నానాదేశోద్భవములు, నానాశుభచి । హ్నానంబులు మఱియును । నానావర్ణాంచితములు, నరనాథమణీ ॥ ౯౧ ॥ (క) శిరమును రంబును బుచ్ఛముఁ । జరణంబులు మోము శుచితఁ, జాలిన యేత । ద్ధరులఁ గను మష్టమంగళ । సురుచిరములు భూమిపతికి, శుభము నొసంగున్॥ ౯౨ ॥ (క) మోమును బదనములు వెల్లన । గా మించెడు

హారులుపంచ కల్యాణము లౌ । నామాపులఁ గనుఁగొనుమా । శ్రీ
మంతునిఁ జేయఁ గలవు, క్షితిపాలకునిన్॥ ౯౩ ॥ (క) గ్రీవంబుక్రిం
ద నుండెడు । యావర్తము దేవమణిస, మాహ్వయ మది యే। వా
పురముల కొప్పునన వి। తావలముగఁ జేయు నఖిల,ధనములకున్విభున్॥
౯౪ ॥ (ఉ) నాసికయందు మస్తకము, న న్వదనంబున వక్షమందు
రెం । డేసియు సంఘురిలం దోకఁడు, నేకము నె న్నొసటం జెలంగె
డు । న్వాసిగ నీదశధురివులు, వాజుల కెల్లను బొల్పు వీనిచే । భా
సిలు నట్టి యవ్విమె శు, భంబు లొసంగెడి నేరికేనియున్॥ ౯౫ ॥
(గీ) కుడిని వలగొన్న యట్లుగ, నడుమువయిని । నాలుగిట నొప్పి
యెడఁదపైఁ, గ్రాలు సుడియు । పుడమి శ్రీవృక్షకంబనఁ, బడును దా
నిఁ । గలుగు హయ మేలికకు నెల్ల, కలుము లొసఁగు॥ ౯౬॥ (క)
నొసటన్ రెండు సుడులచేఁ । బొసఁగు హయము గల యుతండు,
పోరను రిపులం । గసి మసఁగి ధనాదులచేఁ । బస మించుచుసత్సు
తులను, బడయు నృపాలా॥ ౯౭ ॥ (క) అలికమున మూడుసుడు
ల । న్వెలసిన నిశ్శ్రేణిచేత, విభునికి యశముం । గెలుపును ధనధా
న్యమ్ములు । గలిగించెడి నోనృపాల, కంఠీరవమా॥ ౯౮ ॥ (క)నె
న్నొసట సవ్యములుగా । నున్న సుడులు నాలుగిఁట, నొప్పెడి హ
యముల్ । గ్రన్ననఁ జేయుం గొమరులఁ । గన్నతనింగా స్వకీయ,
కాంతు మహీశా॥ ౯౯ ॥ (క) చెవుల మొదల జనియించిన । య
వి రెండునువృషభము లని, యనఁబడు నిల నా । ధురివులుగలయశ్వ
మేలిన । యవనిపతికి సంభవించు, నాభరణంబుల్ ॥ ౧౦౦ ॥ (వ)
ఈమొదలగు శుభావర్తసంయుక్త ఘోటకంబు లనేకంబు లేతెంచి
యున్నవి వీనిం గనుంగొనుమా యని యావేదించుచు శంకరుండు వెం
డియు నిట్లనియె ॥ (సీ) నడిమెడ రెండు సు,ళ్లొడయని దాఁకలి దుః

ఖమృత్యువులను, దోట్టఁ జేయుఁ । బిక్కల నున్న రెం, డక్కజంబు
గ భీతిదుఃఖబంధనములఁ, దొడరఁ జేయు । నుత్తరోష్ఠంబున, నుద్భ
వించిన యది సామి మాతను బంపు, శమనపురికి । నశ్వకక్షంబున ,
నడరెడు సుడియది సమరంబునందును, సామి నడఁచు॥ (గీ) నాసను
న్నది మూర్ఛయు, నాశనమును । గూర్చు హనువున నున్నది, గురు
భయంబు । నాపయంబును బుట్టించు, నమరజాను । వంద లిది స
మూలకంబుగ, ద్రుంచఁ జేయు॥ ౧౦౧ (క) ఇవి యాదిగఁ గల య
శుభ । ధుర్యుల వెలయుచున్న యధమ, తురగంబులు దా । మవి
శాలం జొరఁ దగవ । ట్టివి దేఁబడ వమ్మెనిచ్చ , టికి నరపాలా ॥
౧౦౨ ॥ (వ) హయంబులకు ముప్పది రెండేఁడు లాయు వందొలిని
దశావస్థలు చెప్పంబడియె నొక్కొక్కటి మూడేఁడులు రెండు మా
సంబులం బండ్రెండు దినంబులం జెల్లు నిట్లు జీవితకాలంబు దశమ భా
గంబవస్థ యగు వాని మధ్యంబున నున్న యాఱవస్థలే ప్రశస్తంబులు ॥
(క) తెలుపును గలసిన పెఱవ । న్నెలు మేలన్నియును మెయిని, నె
లకొను వెఱవ । న్నెలఁ గలసిన తెల్లఁదనం । బిరమావుల కదిప్రసి
ద్ధి, వెంతయుఁ గాదా ॥ ౧౦౩ ॥ (గీ) నలుపు తెలుపుల నొక వ
న్నె గలుగు తేజి । కుక్షినేవతు మండేని , కొమరు మిగులు । నరుణి
మయుఁ గల్గు వైజము , కాఖ్యహాయము । రణజయంబును భాగ్యం
బుఁ, బ్రభున కిచ్చు॥ ౧౦౪ ॥ (చ) కడుపున బొమ్మునన్మజియుఁ,
గంఠమున న్మొగమందు వెన్నున । న్గుడి నెడమం దురంగమున, కుం
ధవళత్వము పొల్చెనేని యా । యొడయుని కవ్వి యీయఁ గల, వొ
లిఁ గుమారునుదంబు గల్గియుం । దడయక గెల్పుభోగమును, దార
లునుం గడు ధాన్యరాశియుఁ॥ ౧౦౫ ॥ (క) వెన్నును దొడయుం
జెల్లని । యన్నె న్నెలయుంగఁ గలుగు, వాజి జయంబు । త్పన్నంబు

జేయు ననికి మొ । నన్ని లుపఁగ వలె జయేచ్ఛ, నరపతిదానిఁ ॥
౧౦౬ ॥ (క) తెల్లని మెయిరోరుసు మఱియుం । డెల్లని శిరమున్న
యట్టి, తేజి నరేంద్రా । యెల్ల సిరులొసఁగు సామికిఁ । గల్లపలు
కు గాను సూర్య,కాంతాహ్వయమై॥ ౧౦౭ ॥ (క) నాభి మొదలు
పూర్వార్ధము । శోభ గలిగి బాల సూర్య, సొంపున నపరం। బౌ
భాగము తెల్లనిదై । యొంభూప తదశ్వము జయ, మొసఁగుం బగ
లఁ॥ ౧౦౮ ॥ (క) తొలి సగము హయము నాభికిఁ । గలువలదొ
ర కాంతిఁ బోలి, కడమ సగము నై । న్నలరఁగ బాలార్కుని వలె।
వెలుఁగం దగు హయము రాత్రి, విజయ మొసంగుఁ॥ ౧౦౯ ॥ (గీ)
ఇటను రేఁబవలును జయ, మిచ్చు హయము । లేను దెచ్చితిఁ బెల్లుగ,
నెల్ల సిరులు । నీకుఁ గలుగుటపొంటె నో, నృప కనుఁగొను । మా
హయములు దవ్వుల నుండి, యరుగు డెంచె॥ ౧౧౦ ॥ (మ) చర
ణాత్యానన వేగహేషితములం, జర్చింపఁగాఁ గంతుకాం । బురుహ
ద్వంద్వకులాంగనాముఖనభో, ధూమేఘసంకాశమై । గిరి నానిల్చు
చు నాడుచున్నటుని మా, డ్కిఁ సింహాసంస్ఫాలనం । బిరవందంగ
నుపట్టు ఘోటకమె భూ,భృద్వాహనాహారం బగుఁ॥ ౧౧౧ ॥ (సీ)
జఘనంబు ఫాలరిబుఁ, జారువక్షంబును నీమూడు విరివిగ, నెసఁగు
టయును । వెన్నును నుదరంబు, వీనులు నాసయుఁ గుఱుచగా నీనా
ల్గు, మెఱయుటయును । వాలంబు దనురుహ, వ్రాతంబు సటలును
మృదువుగా నీమూడు, బొదలుటయును।గన్నులు దలయు మొ, గంబు
ను నీమూడు గొప్పగా, హయములకు, నొప్పుటయును॥ (గీ) రసనయును
సెలవులు నధ,రములు మూడుఁ । దనువుగా నుండుటయునువ క్త్రిం
బు గళము । జంఘులును మూడు పొడవైన, చందము గను । వెల
యుటయు శుభ మిచ్చు భూ, విభుల కెపుడు॥ ౧౧౨ ॥ (వ) మై